43974

# శ్రుతి సౌరభం

## ద్వితీయ భాగము



43974

# శ్రుతి సౌరభం

## ద్వితీయ భాగం


శ్రీ శృంగేరీ జగద్గురు మహాసంస్థాన పురాణ విద్వాంసులు

'విద్యాలంకార', 'భాషాప్రవీణ'

**డాక్టర్ చిఱ్ఱావూరి శివరామకృష్ణశర్మ**

M A (Tel), M A (Sanskrit), Ph D

రీడర్

ఆంధ్రజాతీయ కళాశాల, మచిలీపట్నం



**పద్మనాభ గ్రంథమాల**

**మచిలీపట్నం**

ప్రథమ ముద్రణ : విక్రమ 2000

ప్రతులు : 1000

© గ్రంథకర్తవి

This book is published with Financial Assistance of Tirumala Tirupati Devasthanams under their scheme ' Aid to Publish Religious Books '

ముఖచిత్రం : సింధు హయగ్రీవ చిత్రం

ప్రతులకు :

**Ch. కృష్ణవేణి**

C/o. Dr. Ch. శివరామకృష్ణశర్మ

4/301, గొడుగుపేట

మచిలీపట్నం - 521 001 ✆ 30959

**తేజశ్రీ షిరిడి ప్రింటర్స్**

25/357, బుట్టాయిపేట

మచిలీపట్నం - 521 001 ✆ 22777

ముద్రణ :

**తేజశ్రీ షిరిడి ప్రింటర్స్**

మచిలీపట్నం-521 001

SRI VENKATESWARA CENTRAL LIBRARY & RESEARCH CENTRE

Acc. No. 43974

Date

TIRUPATI

ఈ వేద పరిశోధనకు ప్రేరణ, శక్తి, మార్గము ప్రసాదించినవారు

**సద్గురు సాయినాథులు**

ఈ గ్రంథము వెలుగుచూచే భాగ్యాన్ని అనుగ్రహించినవారు

**శ్రీ వేంకటేశ్వరస్వామివారు**

వారి కృపాఫలాన్ని మరెవరికో సమర్పణ చేయడానికి నేనెవడను?

త్వదీయ మేవ గోవింద
తుభ్య మేవ సమర్పయే

- రచయిత

# ఎందరో మహానుభావులు...

ఈ శ్రుతి సౌరభం నలుదిక్కులా వ్యాపించడానికి ఆర్థిక సహకారం ప్రసాదించిన తిరుమల తిరుపతి దేవస్థానం వారికి.

నా రచనలు వెలుగులోకి రావడానికి అనుక్షణం ప్రోత్సహిస్తున్న మిత్రులు నైష్ఠికులు బ్రహ్మశ్రీ అరిపిరాల సీతారామయ్యగారికి.

ఈ గ్రంథాన్ని చూచి తమ అమూల్యమైన అభిప్రాయాన్ని ఇచ్చిన మహామహోపాధ్యాయ రాష్ట్రపతి పురస్కారగ్రహీత, సాఙ్గస్వాధ్యాయ భాస్కర, వేదభాష్యరత్నాకర, మీమాంసావిద్యాప్రవీణ, శాస్త్రనిధి, స్మార్తాచార్య బ్రహ్మశ్రీ సన్నిధానం లక్ష్మీనారాయణ మూర్త్యవధానులుగారికి.

ఈ వ్యాసాలను చదివి, అవి ఆంగ్లభాషలోనికి పరివర్తితం కావాలని రెండువేల రూపాయల విరాళంతో మఙ్గళాశాసనం చేసిన ద్వాదశ భాషాపండితులు, సుకవి, త్రిపురసుందరీ ప్రతిష్ఠాన వ్యవస్థాపకులు, అమెరికాలోని హిందూ సంఘ సాంస్కృతిక కేంద్ర పరిపాలనాధికారి ఆచార్య కోట సుందరరామశర్మగారికి, భారతీయ సంస్కృతీ ప్రీతితో అస్పష్టంగా ఉన్న మహాదేవ ముద్రికను, హయగ్రీవ ముద్రికను చిత్రాలుగా గీయించి, శ్రుతి సౌరభం 3వ భాగం ముద్రణకు ఆర్థిక సహకారం చేసిన గోపి గోల్డ్ ప్లేటింగ్ వర్క్స్ అధినేత వదాన్యులు శ్రీ మహంకాళి సత్యనారాయణగారికి.

నా పరిశోధన వ్యాసంగాన్ని ప్రోత్సహిస్తూ నా కృషిని అభినందిస్తున్న ఆంధ్ర జాతీయ కళాశాల పాలకవర్గం ఆంధ్రజాతీయ విద్యాపరిషత్తు, మచిలీపట్టణం వారికి, నాల్గు సంవత్సరాలుగా మా కుటుంబారోగ్యాన్ని కాపాడుతూ, వేదభాష్యశ్రవణం చేయడం ద్వారా నా పరిశోధన వ్యాసంగానికి పరోక్షంగా తోడ్పడిన డాక్టర్ జ్యోస్యుల కాళిదాసుగారికి, దీనిలోని చారిత్రక

వ్యాసాలను అంగ్లంలోకి పరివర్తనం చేసి తమ విశిష్టాభిప్రాయాన్నిచ్చి ప్రోత్సహించిన ప్రముఖ చరిత్ర విద్వాంసులు, శ్రీ పద్మావతీ మహిళా హిందూకళాశాల ప్రాచార్యులుగా పనిచేసి విశ్రాంతినందిన శ్రీ సర్వా రామమోహనప్రసాద్, M.A., Phil. గారికి,

భారతీయ సంస్కృతిపై అభిమానంతో, హరప్పా సంస్కృతిలో వేదసంస్కృతి అనే వ్యాసాన్ని విడిగా ప్రచురించి పలువురు ప్రముఖులకు పంచిపెట్టిన దేవీపూజాధురంధరులు, వదాన్యులు బ్రహ్మశ్రీ కోట సీతారామశాస్త్రిగారికి,

ఈ వ్యాసాన్ని తమ పత్రికలలో ప్రచురించిన శ్రీవాణి పత్రికా సంపాదకులు శ్రీ కొమరగిరి కృష్ణమోహనరావుగారికి, ఆంధ్రప్రభ సాంస్కృతిక విలేఖరి శ్రీ ముదిగొండ శాస్త్రిగారికి,

ఈ గ్రంథం భారతదేశ ప్రముఖులకు చేరడానికి ఆర్థిక సహకారమిచ్చిన చిట్టిగూడూరు నారసింహ సంస్కృత కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ భారతం శ్రీమన్నారాయణగారికి (రిటైర్డ్) హృదయపూర్వక ధన్యవాదాలు.

భారతీయ సంస్కృతిమీది అభిమానంతో ఈ గ్రంథం వెలుగులోకి రావడానికి మార్గాలు వెదకి, దీనిని సుందరంగా తీర్చిదిద్దుతున్న శ్రీ తేజశ్రీ షిరిడీ ప్రింటర్స్ అధినేత శ్రీ సిహెచ్. సాయిబాబా గారికి, పశుపతి దేవుని ముద్రికకు, హయగ్రీవ ముద్రికకు అందమైన ఊహాచిత్రాల నందించిన కళాకారుడు శ్రీ టి. భాస్కర్‌గారికి నా కృతజ్ఞతలు.

అల్లిబిల్లిగా ఉండే నా రాతకు సహనంతో స్పష్టంగా, సుందరంగా సాపు ప్రతిని సమకూర్చి సహకరిస్తున్న నా అర్ధాంగి చి. సౌ. కృష్ణవేణికి శుభాశీస్సులు.

- రచయిత

# విషయ సూచిక


| | | | పుట |
|---|---|---|---|
| 1. | అభిప్రాయాలు | ... | i |
| 2. | ప్రవృత్తి నిమిత్తము | ... | xvi |
| 3. | వేదవిజ్ఞానం | ... | 1 |
| 4. | వేదంలో సేద్యం | ... | 28 |
| 5. | యజుర్వేదంలో ఎక్కాలు | ... | 34 |
| 6. | వేదాలలో స్త్రీలు | ... | 40 |
| 7. | అథర్వణ వేదంలో కొన్ని ఓషధుల వినియోగాలు | | 63 |
| 8. | వేదంలో జ్యోతిషం | ... | 66 |
| 9. | పరమ తపస్సు | ... | 79 |
| 10. | దేవేంద్రునకు పాపమంటునా ? | ... | 81 |
| 11. | స్వాధ్యాయ ప్రవచనాల వల్ల తపోయోగ ఫలాలు | | 84 |
| 12. | వేదోపబృంహణం | ... | 93 |
| 13. | ధారణాకళా | ... | 115 |
| 14. | తైత్తిరీయ పాణినీయ స్వరిత లక్షణ సమన్వయః | | 126 |
| 15. | సర్వసార తత్త్వోపనిషది విజ్ఞాన శాస్త్రమ్ | ... | 137 |

# అభిప్రాయములు

శ్రీ శ్రీ శ్రీ జగద్గురు

శ్రీ మత్పరమహంస పరివ్రాజకాచార్యవర్యేత్యాది సమస్త బిరుదావళీ విరాజమాన

శ్రీ పుష్పగిరి పీఠాధీశ్వరులు

శ్రీ మదభినవోద్దండ శ్రీ విద్యానృసింహ భారతీస్వామివారు అస్మదత్యంత

ప్రియ శిష్యులు

**శ్రీ డాక్టర్ చిల్లావూరి శివరామకృష్ణశాస్త్రివారికి**

ఆశీఃపరంపరాపూర్వకముగా వ్రాయించిపంపు నారాయణ స్మరణ పత్రిక

అనన్తరమ్

చిరంజీవి చిల్లావూరి శివరామకృష్ణశాస్త్రిగారు మా పీఠమునకు సుపరిచితులు. వీరింతకుముందు ఆంధ్ర సంస్కృత భాషలందు రచించిన గ్రంథములను మేము విని ఆనందించితిమి.

వీరు మా వేదశాస్త్ర రక్షణ పరిషత్తుకు సేవకులు. వీరు ప్రశ్నోత్తర రత్నమాలికయను పేరుతో పరిషత్తు తరపున ఒక గ్రంథమును ప్రకటించినారు.

వీరు పరిషత్ప్రారంభమునుండి పరిషత్కార్యములందు పాల్గొనుటయే గాక ప్రతి సంవత్సరము విద్యారణ్య సంస్మరణ సభలయందు పాల్గొని అనేక విషయములపై ఉపన్యసించియున్నారు. కావుననే లోగడ 'విద్యాలంకార' బిరుద మొసగి ఆశీర్వదించితిమి.

వీరు లోగడ సాయణాచార్యులవారి వేదభాష్యభూమికపై ఉపన్యసించుట మా స్మృతిపథముననున్నది. వీరి బృహదారణ్యక పరిచయము మా 'పుష్పగిరి భారతి' సంచికలో ప్రచురించితిమి. పై విషయములతోపాటు వేద విషయక వ్యాసములను 'శ్రుతి సౌరభము' పేర ప్రచురించుట ముదావహము.

వేదములో కర్మకాండ, ఉపాసనాకాండ, జ్ఞానకాండ మాత్రమేకాక గణితవిద్య, వైద్యశాస్త్రము, జ్యోతిశ్శాస్త్రము, దూరదర్శన, దూర శ్రవణములు, యోగముద్వారా రోగనివారణము, యోగసిద్ధ్యుపాయము, యౌవనదాయక యోగము, ధారణమార్గములు, మొదలగునవి కలవని వెల్లడించుట ఆనందదాయకము.

ఇవి వేదమహాత్మ్య జ్ఞాపకములైన విషయములు. బహుళ ప్రయోజన సాధకమైన వేదమాతతో సఖ్యముచేసిన ఆ తల్లి అనుగ్రహముచే ఎన్నియో విజ్ఞాన రహస్యములభివ్యక్తములగును.

'అత్రాసఖాయ స్సఖ్యాని జానతే' అని శ్రుతియే తనతో చెలిమిచేసి తరించుడని బోధించినది. చిరంజీవి శివరామకృష్ణశాస్త్రిగారు భక్తి శ్రద్ధలతో, వేదమాతతో చెలిమిచేసి, ఆ విజ్ఞానామృతమును అందరికి పంచగలరని ఆశించుచున్నాము.

శ్రీ శారదా చంద్రమౌళీశ్వరుల అనుగ్రహముచే వీరి కృషి యితోధికముగా అభివృద్ధి పొందునుగాక. ఈ పుస్తక ముద్రణమునకు ద్రవ్యమొసగిన వారి కుటుంబములను శ్రీ శారదాచంద్రమౌళీశ్వరులు అనుగ్రహించుదురుగాక.

ఇతి

నారాయణ స్మృతయః

శ్రీ విద్యానృసింహభారతీస్వామిః

"మహామహోపాధ్యాయ", "రాష్ట్రపతి అవార్డు గ్రహీత"

"వేద మీమాంసా సార్వభౌమ", "వేదార్థ సమ్రాట్", "శాస్త్ర రత్నాకర"

## రేమెళ్ళ సూర్య ప్రకాశ శాస్త్రి

'శ్రుతి సౌరభ' మను ఈ గ్రంథమును రచించిన చిఱ్ఱావూరి శివరామకృష్ణశర్మగారు పరిపూర్ణ వేదాధ్యయనమేగాక సంస్కృతాంధ్రములలో ఎక్కువ పరిశ్రమ చేయడంతోబాటు విమర్శనాశక్తి కూడా గలవారు. వీరి ముత్తాతగారు శ్రీ కృష్ణశాస్త్రిగారు మన్త్ర శాస్త్రములో చాలా ప్రవీణులు. కేవలం శాస్త్రసంబంధ వైదుష్యమే గాదు అనుష్ఠానవిశేషము చేతగూడను మన్త్రసిద్ధి గలవారని, అన్నవరం, రమాసహిత సత్యనారాయణస్వామివారియొక్క యన్త్ర ప్రతిష్ఠను వారే జరిపించినారని ప్రాచీనులు చెప్పుట గలదు. ఆ దేవాలయము యొక్క వైభవము శ్రీ స్వామివారిని దర్శించి అర్చించినవార్కి పరోక్షముగా జాలదు. దానివలన శాస్త్రిగారి యొక్క మన్త్రసిద్ధి ప్రస్ఫుట మగుచున్నది. వీరితండ్రిగారు శ్రీ అనన్త పద్మనాభశాస్త్రిగారు వ్యాకరణశాస్త్రములో దిట్టలగుటయే గాక, భారత భాగవతాద్యనేక పురాణములను అనేక పర్యాయములు ప్రవచించిన మహామనీషులు. అట్టివారియొక్క ప్రపౌత్రులు పుత్రులగుటచే ఆభిజాత్యముచే ఉత్తమ వంశీయులగుటయే. గాక పెద్దలయొక్క ఛాయలు వీరియందు సంక్రమించుటచే చక్కని వైదుష్యము గలవారయి శ్రుతిసౌరభ మను పేరుతో షోడశప్రకరణాత్మక గ్రంథమును రచించిరి. ఇందలి 16 ప్రకరణములను ఆమూలాగ్రముగా చదివితిని.

భారతీయ సంస్కృతి అంతయూ వేదమూలకమయినదని, వేదములు చాలా అనాదిసిద్ధములు, అపౌరుషేయములు, స్వతఃప్రామాణ్యము గలవి

యని మీమాంసాది శాస్త్రములచే నిర్ణయింపబడినవయి కేవలం ఆధ్యాత్మికమయిన, పారమ్పర్యముగాను, సాక్షాత్తుగాను మోక్షసాధనములయిన ధర్మజ్ఞాన ప్రతిపాదకము లగుటయేగాక అనుషంగికముగా భౌతికవిజ్ఞానవిశేషములను కూడా ప్రతిపాదించుచున్నవని, ఇతరుల యొక్క శంకలకు సమాధానముగా సప్రమాణముగా ఈ గ్రంథమును రచించుటయందు తాత్పర్యమని తెలియుచున్నది. ఈ గ్రంథనామమునకు ఇందలి మొదటి రెండు ప్రకరణములు చారిత్రకములగుటచే పరస్పర సమన్వయముగాదని నేను అభిప్రాయపడుచున్నాను.

మిగిలిన ప్రకరణములలో శ్రుత్యర్థ ప్రతిపాదన పురస్సరముగా, ఇతిహాస పురాణములకు ఆయుర్వేద, మన్త్రశాస్త్ర, యోగశాస్త్రము మున్నగువాటికి వేదము మూలమెట్లు అగుచున్నదో, వాటియొక్క సహాయముతో వేదార్థమెట్లు వివరించవలెనో ఆ పద్ధతిని సప్రమాణముగా నిరూపించిరి. ఇంతియేగాదు. వేదము పరమపురుషార్థసాధనమగు జ్ఞానమును ప్రతిపాదించుటలో తాత్పర్యము గలదయిననూ, మన జీవనవిధానమునకుపయోగించు వ్యవసాయ విషయము, ఇప్పటివారనుకున్నట్లు స్త్రీలకు వేదాధ్యయన అధికారము లేదనుట వారిని అగౌరవపరచుట అనువాదమునకు వేదమెంతవారిని గౌరవించినదో ఆయా విషయములను నిరూపించుచూ, గార్గి, మైత్రేయి మున్నగువారిని ఉదాహరించు వారలకు స్త్రీలు బ్రహ్మవాదినులు, సద్యోవధ్వలు అని రెండు విధములని గార్గి మొదలగు వారు మొదటికోవకు చెందినవారని నిరూపించిరి. మరియు పరమాత్మ ఒక్కడే అని నిర్ణయించినది వేద సిద్ధాంతము. శ్రుతి స్మృతి పురాణాదుల యందు అనేక దేవతామూర్తులు ప్రతిపాదింపబడినవి. వారిని ఆరాధించు మార్గములు కూడా చూపబడినవి. ఇది పరస్పర విరుద్ధాంశమని

ఆక్షేపించువారికి 'ఉపాసకానాం ఉపాసనా కార్యార్థం బ్రహ్మణోరూపకల్పనా' ఇత్యాది ప్రమాణములతో సమాధానము నొసగిరి.

ఇట్లనేక నూతన విషయములను వేదార్థోపబృంహకములతో సమన్వయ పరముగా నిరూపించుటకు గ్రంథకర్త అత్యన్త శ్రమకోర్చి అనేక సంప్రదాయములకు సంబంధించిన వివిధ గ్రంథములను పరిశీలించినట్లు ఈ గ్రంథపఠనము చేయువారలకు స్పష్టముకాగలదు.

ఇట్టి అపూర్వమయిన శ్రుతి సౌరభమును బహుజనులు చదివి గ్రంథకర్త యొక్క శ్రమను సార్థకం చేయవలెనని. గ్రంథకర్త సప్రమాణముగా బహుజనులకుపయోగించు అనేక గ్రంథములను రచించవలెననియు, వీరికి పరిపూర్ణమయిన దీర్ఘాయుస్సును యిచ్చి పరమేశ్వరుడనుగ్రహించుగాక యని నా ఆశీస్సులు.

ఇట్లు

**రేమెళ్ళ సూర్య ప్రకాశ శాస్త్రి**

విశ్వనాథ గోపాలకృష్ణ శాస్త్రి
ప్రిన్సిపాల్
శ్రీ గౌతమీ విద్యాపీఠం
రాజమండ్రి - 5

విద్యాలంకార డాక్టర్ చిఱ్ఱావూరి శివరామకృష్ణశర్మగారు వ్రాసిన 16 అమూల్య వ్యాసములను అమూలచూడము చదివితిని. శ్రీ శర్మగారు వేదాధ్యయన పరులు. సంస్కృతాంధ్ర భాషావేత్తలు. మంచి పరిశోధకులు. వారు వ్రాసిన వ్యాసములలో వారి వైదుష్యము, పరిశోధనా సామర్థ్యము, విషయ వివేచన పద్ధతి శ్రోతలను ఆకర్షించగలవు. సాధారణముగ వేదపండితులు విమర్శల జోలికి, చరిత్ర వైపు కూడ మొగ్గుచూపరు. శ్రీ శాస్త్రిగారు హరప్పాలో దొరకిన పశుపతి దేవుని ముద్రికను ఆధారముగ చేసికొని గావించిన విచారణలో వారి చారిత్రక దృష్టి మనకు విశదమగును.

వారి వ్యాసములలో మూల గ్రంథముల నుదాహరించి అవసరమగు చోట విద్యారణ్యాదుల వ్యాఖ్యను గూడ ఉల్లేఖించి విచారణ గావించుట ప్రామాణికతను సంతరించి పెట్టుచున్నది. ఈ 16 వ్యాసములలో వారి బహుముఖ పాండిత్యము స్పష్టమగుచున్నది.

"వేదంలో వేద్యం" "కొన్ని ఓషధులు - వినియోగాలు" అను వ్యాసాలు ఈనాటి పరిశోధకులకు చాల ఉపయోగకరములు కాగలవు. భారతీయ సంస్కృతిలో స్త్రీల విశిష్టత 'వేదాలలో స్త్రీలు' అను వ్యాసములో వివరించబడినది.

వేదములలో సూక్ష్మరూపముగ చెప్పబడిన విషయములు పురాణములలో విస్తృతముగ వివరీకరింపబడినవను విషయము 'వేదోపబృంహణం' అను వ్యాసములో సోదాహరణముగ్గ చూపినారు.

విజ్ఞాన శాస్త్ర విషయములను గురించిన విచారణ 'వేదవిజ్ఞానము' 'సర్వసార సంగ్రహోపనిషది విజ్ఞాన శాస్త్రమ్' అను వ్యాసములలో కావింప బడినది. కాచిన నీరు ఎన్ని విధములో, వాటి వలన వచ్చు ఫలితములను చూపుచూ వివరించుట, 'నేల, నింగి, నీటిల్లో నడిచే వాహనాలు' అను శీర్షికతో , శస్త్ర చికిత్సలకు సంబంధించిన సంక్షిప్త సమాచారము పాఠకులను ఆకర్షించగలవు.

పయి పదునారు వ్యాసములు 'శ్రుతి సౌరభము' పేరిట గ్రంథ రూపమును పొందగలవని విని చాల యానందించుచున్నాను. ఇకపై వేదముల

అసామాన్యమునకు

కృషి సాగింపవలసినదిగ శ్రీ శర్మగారిని కోరుచూ వారికి అర్థ శక్తియుక్తులను ప్రసాదింపవలసినదిగ సర్వేశ్వరుని ప్రార్థించు చున్నాను.

ఆంధ్ర పాఠకులీ అమూల్య గ్రంథమును చదివి వైదిక విజ్ఞాన వైశిష్ట్యమును గుర్తించెదరని నమ్ముచున్నాను. శ్రీ శర్మగారి పాండితీ వైభవమునకు ఆనందించుచు, వారు చేయుచున్న కృషిని మనఃపూర్వకముగ అభినందించు చున్నాను.

స్వస్తి.

ఇట్లు

విశ్వనాథ గోపాలకృష్ణశాస్త్రి

28-2-2000

'ధర్మశాస్త్ర రత్నాకర', 'వేదభాష్యాచార్య'

## విష్ణుభట్ల శ్రీరామమూర్తి శాస్త్రి

చిత్రం అగ్రహారం

అపౌరుషేయమైన వేదము సర్వోత్తమ మైన విద్య. దీనికి శంకర భగవత్పాదాచార్యులవారు సూత్రభాష్యమందలి శాస్త్ర యోన్యధికరణ మందు మూడు బిరుదముల నిచ్చి యున్నారు. 'ప్రదీపవత్ సర్వావస్థావద్యోతినః సర్వజ్ఞానాకరస్య సర్వజ్ఞ కల్పస్య అస్య ఋగ్వేదాది లక్షణస్య శాస్త్రస్య యోనిః కారణం యథా పాణిన్యాదిః వ్యాకరణస్య 'సర్వవిద్యాస్థానోప బృంహితస్య' అని వారు వ్రాసిరి.

లోకములో వేదావిరుద్ధమయిన సర్వజ్ఞానమునకు వేదమే మూలము. 'సర్వం వేదాత్ప్రసిద్ధ్యతి' అని మనువు చెప్పిరి. కాన సర్వవిద్యలు వేదమందున్న విషయములను స్పష్టముగా తెలియచేయుటకే బయలుదేరినవి.

వీటి నన్నిటిని బరిశీలించి ప్రజానీకమున ఆస్తికత్వమును వృద్ధి చేయుట పండితుల కర్తవ్యము. పండితులు నిస్స్వార్థబుద్ధితో, కేవల పరమార్థ దృష్టితో ప్రజల కీజ్ఞానము నందించుటయు, దానిని ప్రజలు మాత్సర్యము లేనివారై శ్రద్ధాళువులయి, బాగుగా బరిశీలించి, ధర్మతత్పరులయి పరమాత్మ సాయుజ్యమును బొందుటకు ప్రయత్నించ వలెను.

డాక్టర్ చిఱ్ఱావూరి శివరామకృష్ణశాస్త్రిగారు గురువుల యొద్ద వేదశాస్త్రముల నభ్యసించి మేధాబలముతో సమగ్రముగా నన్నియు బరిశీలించి శాస్త్రా విరోధముగా, నిస్స్వార్థబుద్ధితో ప్రజలకు వేదజ్ఞానము నందించుచున్నారు.

కావున భక్తులు, పండితులు, అందరు నిర్మత్సరులయి వారి గ్రంథములను పరిశీలించి గ్రహించి పరమాత్ముని సేవకు, అనుగ్రహమునకు పాత్రులు కావలసినదిగా ప్రార్థించుచున్నాను.

వీరు ఋగ్వేద యజుర్వేదాథర్వణ వేదమంత్రములలో ప్రస్తుత లోకోప యోగులయిన నౌ, వైద్య విమానాది విషయములను నిరూపించినారు. మేధావులయిన వైజ్ఞానికులు అనేక యంత్రసామగ్రిని తయారుచేసియున్నారు. వారిని గౌరవించుచు, వారిని వేద విజ్ఞాన మహత్త్వమును గూడ గుర్తింప గోరుచున్నాను. శాస్త్రిగారి రచన లందరికి జ్ఞానవృద్ధికి సోపానములే. వీటిలో యోగ మార్గమును తెల్పు మంత్రవ్యాఖ్యానములు, పతంజలి యోగ సూత్రములు, వ్యాఖ్యానము కలవు.

ప్రస్తుతము ప్రాణాయామమును గూడ తెలిసికొనలేని కాలమున యోగ మార్గమత్యావశ్యకము.

కావున వీరి కీశ్వరుడు ఆయురారోగ్యైశ్వర్యాభివృద్ధి కలుగజేయుగాక. వీరి రచనలు పురోభివృద్ధిని పొందుగాక. వీటి వలన ప్రజలు సుఖింతురు గాక.

ఇట్లు

విష్ణుభట్ల శ్రీరామమూర్తి శాస్త్రి

'విద్వన్మణి', 'విద్యాలంకార', 'సాహిత్యవిద్యాభాషాప్రవీణ'
**శ్రీ కూచిభట్ల చంద్రశేఖరశర్మ** M.A. (Skt. & Tel.)
"ఆస్థాన విద్వాన్" అవధూత దత్తపీఠం, మైసూరు
"ఆస్థాన పండితుడు" శ్రీ సిద్ధేశ్వరీ పీఠం, కుర్తాళం.

"బిళ్ళావారి" అనే యింటిపేరు చెవిని బడగానే ఒక మహామనీషి మనసులో మెదలటం జరుగుతుంది. ఆ మహనీయుని పూర్వుల మహిమా విశేషాలయితే నాకు తెలియదు కాని ఆ తపస్వి విగ్రహం మాత్రం కనులముందిప్పటికీ స్పష్టంగా నడయాడుతున్నట్లు చిన్ముద్రతో కూర్చొని ఉపదేశిస్తున్నట్లు గోచరిస్తుంది.

ఇంతకూ ఆ సుగృహీత నామధేయులయిన అన్వర్థ పండితులెవరో కాదు. బ్రహ్మశ్రీ బిళ్ళావారి అనంతపద్మనాభశాస్త్రిగారు.

శ్రీ శాస్త్రిగారు పుంభావసరస్వతులు. త్యాగంతో ఒప్పే గొప్ప జ్ఞానులు. పురాణ ప్రవచనంలో వ్యాసులు. భాష్యాదిప్రవచనంలో బ్రహ్మణ్యులు. ఒక్కమాటలో చెప్పాలంటే గర్వగంధమెరుగని వ్యక్తి. అధీతి బోధాచరణప్రచారణ ప్రవణులు.

ఆ పుణ్యపురుషుని కుమారరత్నమే డాక్టర్ బ్రహ్మశ్రీ బిళ్ళావారి శివరామకృష్ణశర్మగారు. వేదశాస్త్రాలు తపస్సుగా భావించి కృతకృత్యులయిన విపశ్చిద్వరులు. అలాంటి కూలంకషప్రజ్ఞామూర్తి నాకు ఆత్మీయులు, సహృదయ సుహృద్వరులు కావటం నా భాగధేయంగా భావిస్తున్నాను.

ప్రస్తుతం వీరు చేసిన యీ వ్యాస సంపుటి రచన వారి భావనాపటిమకు నిర్దుష్టమైన అవగాహన శక్తికి అంతకు మించి వేదప్రమాణబుద్ధికి అద్దం పడుతున్నది. ఆయనగారి హృదయ జలధిలోపల అట్టడుగున పుట్టిన అంతర్మథనం ఆవేదనతో సాగింది. భారతీయ సమాజానికి యాథార్థ్యాన్ని

చెప్పాలనే తపన పెల్లుబికింది. అసలు వేదసంస్కృతి మరుగయిపోతోందే అనే వ్యథ పట్టి పీడించింది. ఈ మనస్సాగరమథనంలో ఆవిర్భవించిన అమృతభాండమే యీ వ్యాస సంపుటి.

ఇది శర్మగారు చేసిన సప్రమాణ పరిశోధన. ఒక డాక్టరేటుకు తగిన సామగ్రి యిందులో వుంది.

ఈ సంపుటిలో పదిహేడు విషయాలు ఊచముట్టుగా పరిశీలించి ప్రమాణపూర్వకంగా నిరూపించటం జరిగింది.

పాశ్చాత్యులు నూరిపోసిన అస్తవ్యస్తవిషయాల అంధకారంలో "తతాంధాః కూపంప్రవిశంతి" అన్నట్లు గతానుగతికంగా గమ్యం తెలియకుండా నడచిపోతూన్నవారికి మణిదీపంగా వస్తుదర్శనం చేయిస్తున్నదీ రచన.

భగవత్తత్వం ఎంత అనాదినిధనమో వేదరాశికూడా అంత అద్యంత రహితం. అది శ్రుతిమాత్రమే అపౌరుషేయం. అనంత విషయాలను అందిస్తున్న స్వయం సంపూర్ణం.

ప్రాశ్చాశ్చాత్య పండిత పరిశోధకులు తమ ప్రజ్ఞనంతా వినియోగించి జీవితాలు వెచ్చించినా ఆ వేదవాఙ్మయ సనాతనత్వాన్ని అర్థం చేసుకోలేకపోయారు. ఏకవాక్యత లేని అభిప్రాయాలను మాత్రమే ప్రకటించారు.

సర్వమతాలకు అతీతంగాను, సర్వమతాలకు జీవగఱ్ఱగాను నిలచిన వేదవాఙ్మయాన్ని ఒక మహాధర్మప్రబోధకంగాను, ధర్మానికి మూలంగాను అవగాహన చేసుకొని ఆరాధించిన మతాలేవీ లేవు ఒక్క హిందూ మతం తప్ప. వేదధర్మమే ఊపిరిగా పెట్టుకొన్న హిందూమతం ఒక్కటే సమగ్రమైంది. అజరామరమయిందిన్ని.

వేదప్రతిపాదిత ధర్మాల్లో ఏకదేశాన్ని మాత్రమే తీసుకొని కొన్నిమతాలు పుట్టాయి. కొన్ని వేదదూరంగా మసలుతూ నాస్తికమతముద్ర వేసుకున్నాయి.

"ధర్మోవిశ్వస్యజగతః ప్రతిష్ఠా" సర్వసృష్టికీ ఆధారభూతంగా వున్నదే ధర్మమనే నిర్వచనం హైందవేతర మతాలకు తెలియదు.

నాగరకతయే ధర్మమనుకొనే భ్రాంతిలో వున్నవాళ్ళు కోతిలోంచి మనిషి పుట్టాదంటే నమ్ముత ఏంచేస్తారు? వాళ్ళకు హరప్పా మొదలయిన చోట్ల వేదసంస్కృతి వుందనేది యెలా తెలుస్తుంది?

ఆధునిక విజ్ఞానము వేదంలో వున్నదనే విషయం ఎంతమందికి తెలుసు? కొయ్యతో కూడా విమాననిర్మాణం చేయటముందనేది భరద్వాజుణ్ణి ఎరగనివాళ్ళకు ఎలా అవగాహన అవుతుంది?

సకల విద్యలు, కళలు, శాస్త్రాలు, ఓషధులు, వైద్యం మొదలయిన అనేక విషయాలను సృష్టిక్రమాన్ని పూర్తిగా చెప్పింది వేదమే అనేది నిర్వివాదం.

అసలు జీవుడికి పరమాత్మకు భేదం లేదు. అజ్ఞానం వల్ల భేదం ఏర్పడింది. జ్ఞానం కలిగి అజ్ఞానం అదృశ్యమైపోతుంటే సర్వమూ ఒకటే రెండోదనేది లేదనే పరమసత్యాన్ని చెప్పిన వేదాంతాలయిన ఉపనిషత్తులే సనాతన భారతీయతకు పునాది. ఈ ఆధ్యాత్మిక జ్ఞానం సమాజానికి ప్రసాదించింది వేదాలే.

దీన్ని అలంబనం చేసుకొని శివరామకృష్ణశర్మగారు ఈ పదిహేదు విషయాలను పరిశోధన దృష్టితో సప్రమాణంగా విరూపించి కృతకృత్యులయ్యారు. ఈ గ్రంథం ప్రతి భారతీయుడు చదివి మననుకు పట్టించుకొంటే అజ్ఞాన ప్రలాపాలేవీ కలుషితం చేయలేవు. ఇలాంటి ఉత్తమగ్రంథాలను వెలువరించే శక్తిని, ఆయురారోగ్యాలను శర్మగారికి భగవంతుడనుగ్రహించాలని ప్రార్థిస్తూ అయన్ని మనసారా అభినందిస్తున్నా.

– శ్రీ కూచిభట్ల చంద్రశేఖరశర్మ

సర్వా రామమోహనప్రసాద్
M.A. M.Phil. (History)
ప్రిన్సిపాల్ (రిటైర్డ్)
ఎస్.వి.ఎమ్. హెచ్. కళాశాల
మచిలీపట్నం.

డా॥ చిఱ్ఱావూరి శివరామకృష్ణ మహోదయులు జగమెరిగిన బ్రాహ్మణులు. సంస్కృతాంధ్ర భాషలలో వారి పాండిత్యము నిరుపమానము. శ్రీ శర్మగారు తమ రచనల ద్వారా, ఉపన్యాసముల ద్వారా భారతీయ సంస్కృతి యొక్క విశిష్టతను తెలియజరచుచున్నారు. "శ్రుతిసౌరభము" అని పేరిడిన వారి ఈ రచన వైదిక విజ్ఞానములోని అనేక విశేషములను తెలియజేయు వ్యాసముల సముదాయము.

తెలుగువారి సాహిత్యసంపదలో ప్రత్యేకముగా పేర్కొనదగినది 'కన్యాశుల్కము' అను నాటకము. ఇందు అగ్నిహోత్రావధానులు అను పాత్రచే "అవన్నీ మన వేదాలలో వున్నాయిష" అని పలికించారు అప్పారావు పంతులుగారు. ఆ మాటలు అక్షరసత్యాలని శ్రీ శర్మగారు తమ వ్యాసాలలో నిరూపించారు.

మొహంజోదారో-హరప్పా నాగరకతలను వివరించు పరిశీలనాత్మక వ్యాసములలో శివారాధనను, హయగ్రీవారాధనను, యజ్ఞయాగాల నిర్వహణను తిరుగులేని సాక్ష్యాధారాలతో నిరూపించడం జరిగింది. ఈ సంస్కృతి వేద సంస్కృతియే అని నిరూపించడంతో, ఆ నాగరకతల పుట్టుపూర్వోత్తరాల గురించి దాదాపు 8 దశాబ్దాలుగా జరుగుతున్న వివాదానికి శర్మగారు

పరిష్కారం సూచించారని చెప్పవచ్చును. అంతేగాక హరప్పా శిథిలాలలో లభించిన చిత్రలిపిని అవగాహన చేసుకొనుటకు మార్గము సూచించబడినది. మనదేశంలోని లిపులన్నీ ప్రణవం నుండి ఆవిర్భవించిన విధానాన్ని ఒక చక్కని పరిశోధనా వ్యాసంలో వర్ణించారు.

భారతీయులకు మిక్కిలి పవిత్రమైనది గంగానది. "గంగా" అను శబ్దము ఆస్ట్రిక్ భాషా కుటుంబమునకు చెందిన "కియాంగ్" అను పదము నుండి రూపాంతరములు చెంది సంస్కృత భాషలో "గంగా" అను శబ్దముగా మారినదని ప్రసిద్ధ భాషావేత్త శ్రీ సునీల్‌కుమార్ ఛటర్జీ ప్రతిపాదించిరి. శ్రీ శర్మగారు ఈ వాదమును త్రోసిపుచ్చుచు, "గంగ" శబ్దము సంస్కృతము నుండి యుద్భవించినదనుటకు ప్రమాణములు ఉదాహరించారు. "ఏ దేశమున నేవస్తువులుండునో ఆదేశమున తద్వాచకపదములుండుట అవశ్యకము. గంగ భారతదేశమయిన హిమాలయమున బుట్టినది. ఈ దేశమునందు ప్రవహించినది. కావున దానికిచటి భాషలలో పేరుండుట యుక్తిసమ్మతము." ఈ వాక్యములు వ్యాసకర్త ప్రతిభను విశదపరచుచున్నవి.

"వేదవిజ్ఞానము" అనే వ్యాసం నిజంగానే విజ్ఞానదాయకంగా నున్నది. కృష్ణయజుర్వేదము నుండి అథర్వణ వేదమునుండి మూలమంత్రాలను ఉదాహరిస్తూ, ఈనాటి వాటర్ థెరపీ "కృత్రిమ అవయవాల అమరిక" మొదలైన వైద్యప్రక్రియలు, విమానము, ఓడ మొదలగువానినిర్మాణ విధానాలూ చర్చించారు.

"వేదాలలో స్త్రీలు" అనే వ్యాసంలో అనాదినుండి భారతీయ సంస్కృతిలో స్త్రీలకు సమున్నతమైన స్థానం గలదని తెలియచెప్పడం జరిగింది. ఈనాటి ఫెమినిస్ట్‌లు, 'విమన్స్ లిబ్' వాదులు ఈ వ్యాసం ప్రత్యేకంగా పఠించాలి. ఇదే

వ్యాసంలో సతీసహగమనాన్ని గురించి మరింతగా వివరిస్తే బాగుండేదనేది నా వ్యక్తిగత అభిప్రాయము. ఐతే అప్పటికే వ్యాసం సుదీర్ఘమగుటచేత, శ్రీ శర్మగారు సంగ్రహంగా వ్రాసియుండవచ్చు.

ఇదేవిధంగా ఈ సంకలనంలోని ఇతర వ్యాసాలు కూడ సాక్ష్యాధార పూర్వకంగా, యుక్తియుక్తంగా రచింపబడ్డాయి. 'శ్రుతిసౌరభం' పేరుకు తగినట్లుగా మన శ్రుతి, స్మృతుల సుగంధ పరిమళాలను వెదజల్లుతూ పాఠకులందరకూ విజ్ఞానదాయకంగా ఉన్నాయి. మనం భారతీయులమని గర్వపడేట్లు చేస్తున్నాయి. శ్రీ శర్మగారి రచనాపటిమను, అర్థ విజ్ఞానాన్ని నిరూపిస్తున్నాయి.

ఇట్లు

సర్వా రామమోహనప్రసాద్

# ప్రవృత్తి నిమిత్తం ...

భారతదేశ చరిత్ర తొలి పుటలలో 'కొంతకాలం హిందువులు అయిదు కాలం విదేశీయుల చేతిలో పరాజితులయి వారిచేత పాలింపబడినారనేది ప్రపంచంలోనే ఒక వింత' అనే వాక్యం కనబడుతుంది. నిజమే. అనైకమత్యం, ఉపేక్షాభావం వంటి అవలక్షణాలున్నచోట ఎన్ని వింతలయినా సంభవించవచ్చు.

భారతదేశంలో, ఆంధ్రప్రదేశంలో ఊరూరా వేదసభలు జరుగుతూంటాయి. వేదపండిత సమ్మానాలు చేయడం సామాన్యుని స్థాయి నుండి రాష్ట్రపతి స్థాయి వరకు ఉంది.

కాని వైదిక సాహిత్య చరిత్ర, భారతదేశ చరిత్రలకు చెందిన గ్రంథాలలో వేదాన్ని గురించి చాలా హీనభావాలు కనబడతాయి. పాఠశాల స్థాయి నుండి విశ్వవిద్యాలయాల్లో పరిశోధన స్థాయి వరకు ఆ భావాలనే హిందూ విద్యార్థుల చేత అధ్యయనం చేయిస్తున్నారు. ప్రపంచంలో ఏ దేశంలో ఏ మతానికీ ఇటువంటి దుస్థితి పట్టి ఉండదు.

ఒక విషయం సత్యమయినపుడు మనకు ఇష్టమయినా కష్టమయినా అంగీకరించక తప్పదు. కాని ఒక సత్యం కాని విషయాన్ని సత్యంగా భావించి, దానిని విద్యార్థులచే అధ్యయనం చేయిస్తూ వారిలో న్యూనతా భావాన్ని పెంపొందింప చేయడం మన చరిత్ర గ్రంథాలు చేస్తున్న ఘన కార్యం.

ఇంతకీ చరిత్ర గ్రంథాలలో వేదాలను గురించి కనబడే హీనభావాలేవి? అని ప్రశ్న.

ఆర్యులు ప్రకృతి శక్తులను చూచి భయపడి చేసిన ప్రార్థనలే వేదాలని ఒక భావం. పురోహితులు వాళ్ళ వృత్తికోసం పెంచిన నిరుపయోగ కర్మకాండతో

వేదాలు నిండి ఉన్నాయని మరొక భావం. క్రీ. పూ. 1500 ప్రాంతాల్లో భారతదేశాన్ని ఆక్రమించిన ఆర్యజాతివారు ఆ తరవాత రచించినవి వేదాలనేది ఒక వాదం.

ఈ భావాల వల్ల వేదాలు పల్లెల్లో పాడుకునే పాటల వంటివనే భావం ఏర్పడుతోంది. వేదం తర్వాత బయలుదేరిన శ్రీమద్రామాయణ మహాభారతాదులు సత్యదూరాలయి కల్పనలుగా భావించబడుతున్నాయి. ఎందుకంటే క్రీ.పూ. 1500 నుండి వెయ్యి సంవత్సరాల కాలం చరిత్రకారుల అభిప్రాయం ప్రకారం అంధ యుగం. శ్రీమద్రామాయణ భారతాదులు క్రీ.పూ. 500 తరవాత ఏర్పడినవని వీరు భావిస్తారు. ఆ కాలం నుండి మనకు చరిత్ర తెలుస్తోంది. ఆ కాలంలో శ్రీరామకథ, శ్రీకృష్ణకథ జరిగినట్లు ఆధారాలు లేవు. లోగడ ప్రామాణికంగా భావించబడిన హిందూ వాఙ్మయం ఒట్టి కల్పిత వాఙ్మయంగా చరిత్రకారులు సాధిస్తున్నారు.

హిందువులకు లిపి లేదు. గ్రీకు లిపి నుండో, అరమీన్ లిపి నుండో వారు లిపిని ఎరవు తెచ్చుకొన్నారని ఒక వాదం.

గంగ అనే పదం సంస్కృత పదం కాదు. ఆస్ట్రిక్ భాషా పదం. దానిని ఆర్యులు సంస్కృతీకరించుకొని సంస్కృతంలో చేర్చుకొన్నారని ఒకరి వాదం. దీని వల్ల శ్రీమద్రామాయణం, మహాభారతం, పురాణాలు, వేదాలు మొదలైన చోట్ల ఉన్న గంగ ప్రస్తావనలన్నీ నిరాధార కల్పనలని చెప్పినట్లే గదా!

స్త్రీలకు వేదాలలో సరియయిన స్థానం లేదు. భర్త మరణిస్తే ఆ స్త్రీలను బలవంతంగా నిప్పులోకి తోసి చంపేసేది వేద సంస్కృతి అనేది మరొక విమర్శ.

ఈస్టిండియా కంపెనీ వారు భారతదేశంపై పెత్తనం సాగించే కాలంలో భారతదేశంలో ఉద్యోగం చేయదలచిన ఇంగ్లీషు వారికి లండన్‌లో శిక్షణ ఏర్పాటు చేసేవారు. ఆ శిక్షణలో భారతీయులు అనాగరకులు - అడవి మనుష్యుల వంటివారు, వారికి మతం, సంస్కృతి వంటి వుండవు, వారితో చాలా జాగ్రత్తగా మెలగాలని హెచ్చరించేవారు.

చరిత్ర గ్రంథాలలో పై విమర్శలు చదివినపుడు ఈస్టిండియా కంపెనీ వారు చేసిన హెచ్చరికలు నిజమే అనే భావం కలుగుతుంది.

వేదాభిమానులకు, సత్యాన్ని గ్రహించాలనే జిజ్ఞాసువులకు వేదాలకు సంబంధించిన యథార్థ విషయాలను చెప్పాలని యీ ప్రయత్నం. సద్గురు సాయినాథుని దయవలన నా అన్వేషణకు లభించిన సమాధానాలే ఈ గ్రంథం. శ్రీ వేంకటేశ్వర స్వామి అనుగ్రహం వల్ల ఈ గ్రంథం వెలుగు చూడడానికి నోచుకుంటోంది.

మొదట శ్రుతి సౌరభం ప్రథమ, ద్వితీయ భాగాలు ఒకే గ్రంథంగా ముద్రిద్దా మనుకున్నాము. కాని ఒక ప్రముఖ పండితులు 'ప్రథమ భాగం చరిత్రకు సంబంధించింది' అని, దానికి వేదంతో సంబంధం లేదని సూచించారు. నిజానికీ గ్రంథంలో చాలా భాగం చరిత్రలో వేదంపై ఉన్న విమర్శలకు సమాధాన రూపమే. అయినా వారి సూచనకు విలువనిచ్చి దీనిని రెండు భాగాలుగా విభజించడం జరిగింది.

వేదాలపైన విమర్శలు ఇంకా చాలా ఉన్నాయి. వేదాలలో విశేషాలు వెల్లడించవలసినవి మరికొన్ని ఉన్నాయి. అందులో కొన్ని వ్యాసరూపాలను పొందాయి. స్వామి అనుగ్రహించి పాఠకులాదరిస్తే శ్రుతి సౌరభం మూడవ భాగంగా అది గూడా త్వరలో ముద్రణ భాగ్యం పొందవచ్చు.

భ్రమ ప్రమాదాలవల్ల ఏవైన దోషాలు దొరలితే సహృదయులు చెప్పితే కృతజ్ఞతాభివందనములతో సవరించుకొంటానని మనవి.

– రచయిత

# వేద విజ్ఞానం

వేదాలలో చాలా విజ్ఞాన విషయాలు గోచరిస్తాయి. కాని పూర్వకాలం నుండి వచ్చే సంప్రదాయం విచ్ఛిత్తి పొందడం వల్ల చాలా విషయాలలో వినియోగ విధానాలు స్పష్టపడటం లేదు. స్మృతి, ఇతిహాస, పురాణాలలో ప్రాచీన వైద్యాది శాస్త్ర గ్రంథ విషయాలతో వీటిని పోల్చి పరిశీలిస్తే ఈ రహస్యాలు వ్యక్తం కావచ్చు. వేదం తెలిపిన కొన్ని విజ్ఞాన విషయాల నీ వ్యాసంలో గమనిద్దాం.

నీరు పోస్తే నిప్పు ఆరిపోతుంది. కాని నీటిలో నిప్పు ఉందనే విషయం వేదం తెలిపింది. నీరు ఔషధం కూడా. అగ్నికి 'అపాంనపాత్' అని పేరు. 'న పాత యత్యుదక మధ్యే గూఢతయా స్థితోపి తదుదకం నవినాశయ తీతి నపాత్. అపాం నపాత్ ఇతి వహ్ని విశేషస్య సంజ్ఞా' (నీటిలో గూఢంగా ఉన్నా ఆ నీటిని నశింపచేయనిది అనే అర్థంలో నీటిలో ఉండే అగ్నికి అపాంనపాత్ అని పేరేర్పడింది. 'దేవీ రాపో అపాంనపాత్' అని వేద ప్రయోగము. (శ్రీకృష్ణ యజుర్వేద సాయణ భాష్యం - 461 పుట).

"అప్సు మే సోమో అబ్రవీ దన్త ర్విశ్వాని భేషజా అగ్నిఞ్చ విశ్వ శంభువమ్" (అథర్వ - 1 కాం. 1 అను. 6 సూ. 2 మం.)

(నీటిలోపల అన్ని రోగాలను తొలగించే ఔషధులున్నాయని, విశ్వానికి సుఖం కలిగించే అగ్ని ఉన్నదని సోముడు నాకు ఉపదేశించాడు.)

మేఘాలలో విద్యుత్తును మనం చూస్తాం. ఇప్పుడు వాటర్ థెరపీ అనే వైద్య విధానం వాడుకలోకి వస్తోంది.

పానీయం శీతలం రూక్షం హన్తి పిత్త విషభ్రమమ్
దాహో జీర్ణ శ్రమచ్ఛర్ది మోహో మూర్ఛా మదాత్యయాన్
మూర్ఛా పిత్తోష్ణ దాహేషు విషేరక్తే మదాత్యయే
భ్రమ క్లమాతి సారేషు మార్గోత్థ వమథౌ తథా
ఊర్ధ్వగే రక్త పిత్తేచ శీతమంభః ప్రశస్యతే

- బృహన్నిఘంటు రత్నాకరం - 3 భాగం-438,439 పుటలు

(చన్నీరు రూక్షమైనది. అది పిత్తం, విషభ్రమం, దాహం, అజీర్ణం, శ్రమ, ఛర్ది, మోహం, మూర్ఛ, మద్యం వల్ల కలిగిన వికారం తొలగిస్తుంది. పిత్తం వల్ల వేడి, దాహం, రక్తం విషమవడం, భ్రమ, క్లమం, అతిసారం, ప్రయాణం వల్ల కలిగిన కక్కులు, పై భాగంలో వచ్చే రక్త పిత్తం అనే రోగాలలో చల్లని నీరు రోగి కివ్వడం మంచిది.)

శ్లో॥ యత్క్వాథ్యమానం నిర్వేగం నిష్ఫేనం నిర్మలం భవేత్
అర్ధావశిష్టం భవతి తదుష్ణోదక ముచ్యతే
కఫ మేదోనిలా మఘ్నం దీపనం బస్తి శోధనమ్
కాస శ్వాస జ్వర హరం పథ్యముష్ణోదకం సదా
త్ర్యంశం పాదః పాదభాగేవ హీనం పథ్యం ప్రోక్తం వాత జాతా
మయఘ్నమ్
తప్తాయః పిండ సంపిత్తం లోష్ట నిర్వాపితం జలమ్
సర్వదోష హరం పథ్యం సదా నైరుజ్యకారకమ్

- బృహన్నిఘంటు రత్నాకరం, జ్వరప్రకరణం - 1291 పుట

(కాచిన నీరు వేగం, నురుగు లేనిదే నిర్మలమవుతుంది. సగానికి మరగ కాచిన నీరు ఉష్ణోదకం. అది కఫం, మేదస్సు (మేధ కాదు), వాయువు, ఆమం

తొలగిస్తుంది. ఉదరాగ్నిని దీపింపచేస్తుంది. పెద్ద ప్రేగును శుద్ధం చేస్తుంది. కాస, శ్వాస దోషాలను జ్వరాన్ని తొలగిస్తుంది. ఇది ఎప్పుడూ పథ్యం. కాచగా నాల్గవ వంతు తగ్గిన నీరు వాత దోషాలను పోగొడుతుంది. సగం తగ్గేదాకా కాచిన నీరు వాత పిత్త దోషాలను తొలగిస్తుంది. 4వ వంతు మిగిలిన నీరు వాత పిత్త శ్లేష్మ దోషాలను తొలగిస్తుంది. కాచిన ఇనుప గుండుపై వేసిన నీరు మట్టికుండతో కాచిన నీరు ఎప్పుడూ అన్ని దోషాలను హరిస్తుంది. అనారోగ్యాలను తొలగిస్తుంది.)

ఇలా ఆయుర్వేద విషయాలను అథర్వణ వేదంలో సమన్వయించుకోవలసి ఉన్నందు వలననే, ఆయుర్వేదాన్ని అథర్వణ వేదానికి ఉపవేదంగా పేర్కొంటారు.

## హృదయనేత్రం

హృదయ నేత్రం వేదంలో కనబడుతోంది.

శ్లో॥ ఘోరా ఋషయో నమో అస్త్వేభ్య
శ్చక్షు ర్యదేషాం మనసశ్చ సత్యమ్
బృహస్పతయే మహిష ద్యుమన్నమో
విశ్వకర్మన్ నమస్తే పాహ్యస్మాన్

- అథర్వ. 2 కాం. 6 అ. 35 సూ. 4 మం.

(తీవ్రస్వభావాలయిన ప్రాణాలకు నమస్కారం. ఈ ప్రాణ మనోమధ్యంలో ఉన్న సత్యదర్శులైన చక్షువుకు నమస్కారం. ప్రకాశవంతుడైన బృహస్పతికి నమస్కారం. ఓ విశ్వకర్మా! నీకు నమస్కారం. మమ్ము పాలించు.)

'హృది ప్రాణో గుదేపానః' అని అమరసింహుడు హృదయం ప్రాణానికి స్థానమని చెప్పారు. (అమరం - 1 కాం. 68 శ్లో.) ఇక్కడ ప్రాణ మనస్సుల మధ్య 'కన్ను' ప్రసంగం ఉంది.

ఈ విషయాన్ని సర్వసార సంగ్రహోపనిషత్తు మరింత స్పష్టం చేసింది. 'బిందౌ మనోలయం కృత్వా దూరదర్శన మాప్నుయాత్' (బిందువు నందు మనోలయం చేసి దూరదర్శనం పొందాలి.)

దక్షిణాచార సంప్రదాయంలో హృదయ మందు శ్రీచక్రాన్ని భావిస్తారు. శ్రీ చక్రంలో మధ్య ఉండే స్థానమే బిందువు. సమయాచార పద్ధతిలో అంతర్యాగంలో హృదయ మందు అనాహత చక్రంలో చతుర్దశారాన్ని భావిస్తారు. ఇది చతుర్దశ భువనాత్మకం. మహామాయా స్వరూపం. (శ్రీవిద్యాసముచ్చయం - 117 పుట). కనుక ఇక్కడ మనస్సును లయం చేస్తే ప్రపంచంలో తనకు కావలసిన విషయం గోచరించడం సహజమే.

ఈ విషయాన్ని నిరూపించడమెలా? సాధన ద్వారా నిరూపించుకోవడం మొదటి పద్ధతి. దీనివల్ల తనకు సత్యం తెలిసినా ఇతరులు సత్యంగా గుర్తించడం కష్టం. నమ్మకం ఉన్నవారికేమీ అవసరం లేదు. ఇది వ్యక్తిగతం. సాధకుల జీవితోదంతాల ఉదాహరణంగా గ్రహించడం మరొక పద్ధతి. ఇది ఎక్కువ మంది ఆస్తికులకు విశ్వాస యోగ్యంగా ఉంటుంది. షిర్డీ సాయిబాబా దాసుగణు అనే భక్తునితో నామ సప్తాహం చేయమన్నారు. అతడు చేయడానికి అంగీకరించి విఠలుడు ప్రత్యక్షం కావాలని కోరాడు. ఆయన 'భక్తి ఉంటే ప్రకటమవుతా' డని చెప్పారు. సప్తాహ సమాప్తి తరువాత దాసుగణుకు, ధ్యానం చేస్తున్న మరొక భక్తునికి విఠలుని దర్శనం కలిగింది. చిత్రమేమంటే దీక్షితుకు ధ్యానంలో కనబడిన విఠల రూపం గల చిత్ర పటాలు ఆ దినం షిరిడీకి అమ్మకానికి వచ్చాయి. దీక్షిత తాను ధ్యానంలో దర్శించిన మూర్తి చిత్రపటంగా ఉండడం వలన అత్యంత ప్రీతితో ఒక పటం తీసుకుని పూజలో ఉంచుకున్నాడు. (శ్రీసాయి సచ్చరిత - 4వ అధ్యాయం).

మరొకసారి దీక్షితు సాయి నామ స్మరణ చేస్తుంటే అతనికి లింగ దర్శన మయ్యింది. ఇంతలో మేఘ అనే భక్తుడు అక్కడికి వచ్చి "బాబా! బాబా లింగాన్నిచ్చారు చూడు" అని చూపించాడు. దీక్షితు విస్మితుడయ్యాడు. ఇంతకు ముందు తనకు ధ్యానంలో కనబడిన లింగమే అది.' (శ్రీసాయి సచ్చరిత 28 వ అధ్యాయం).

శ్రీ షిర్డీ సాయిబాబావారి కాలంలో వారిని సేవిస్తూ వారి జీవిత చరిత్ర వ్రాసిన హేమాడ్ పంతు తెలిపిన విషయాలివి. కనుక వేదమాత తెల్పిన హృదయ నేత్రానికి వృత్తాంతాలు నిదర్శనాలు.

ఈ విషయాన్ని యోగశాస్త్రం గూడా చెబుతోంది.

'భువన జ్ఞానం సూర్యే సంయమాత్' (సూర్యుని విషయంలో సంయమనం వల్ల సకల లోక విషయక జ్ఞానం కలుగుతుంది).

- పాతంజల యోగదర్శనం, 3 వ పా. 26 సూ.

శ్లో. అనన్తా రశ్మయ స్తస్య దీపవద్య స్థితో హృది,
ఊర్ధ్వ మేక స్థిత స్తేషాం యోభిత్వా సూర్యమణ్డలమ్
బ్రహ్మలోక మతిక్రమ్య తేన యాతి పరాంగతిమ్

(హృదయంలో దీపం వలె ఉన్న సూర్యస్థానానికి అనంతమైన రశ్ములున్నాయి. అందులో ఊర్ధ్వంగా ఉండే నాడి ద్వారా వెళ్ళిన వారు సూర్యమండలాన్ని భేదించుకొని బ్రహ్మలోకాన్ని దాటి పరమగతిని పొందుతారు). అనే స్మృతివాక్యం ఆ స్థానం హృదయమందున్నదని స్పష్టం చేస్తోంది.

కనుక వేద మంత్రాల తత్త్వం తెలుసుకోవాలంటే వేదాల్లో, ఉపవేదాల్లో, పురాణేతిహాసాల్లో, మంత్రయోగ శాస్త్రాల్లో ఆ మంత్రానికి దేనితో సంబంధం ఉందో గమనించాలి.

## మూలాధార గ్రంథాలయం

వాసిష్ఠ గణపతి ముని హైదరాబాదులోని శ్రీకృష్ణదేవరాయ గ్రంథాలయానికి ప్రారంభం చేస్తూ మూలాధార గ్రంథాలయాన్ని తెరవాలి. అప్పుడే బాగా విజ్ఞానం కలుగుతుందని సూచించారని వారి జీవిత చరిత్ర తెలుపుతుంది. *(నాయన)*

మంత్రశాస్త్ర సంప్రదాయంలో ఉపాకాలంలో రశ్మిమాలా జపంలో మూలాధార స్థానంలో చక్షుష్మతీ విద్యను ఉపాసిస్తారు. అది దూరదృష్టిని ప్రసాదిస్తుందని అక్కడ ఉంది. ఆ విద్య 16 మంత్రాల సమిష్టి రూపం. అందులో తాంత్రిక మంత్రాలతో పాటు ఈ వేద మంత్రం కూడా ఉంది.

వయస్సుపర్ణా ఉపసేదు రింద్రమ్ప్రియ మేధా ఋషయో నాధమానాః
అపధ్వాన్త మూర్ణుహి పూర్ధి చక్షుర్ముముగ్ధ్య స్మాన్ నిధయేవ బద్ధాన్

- ఋగ్వేదం - 10 మం. 73 సూ. 11 మం.

(గమనశీలం, సుఖదాయకం అయిన సూర్యకిరణాలు ఇంద్రుని చేరాయి. యజ్ఞప్రియులు ద్రష్టలు అయిన ఋషులతో సమానంగా ప్రార్థన చేశాయి. దేవా! మా అంధకారాన్ని దూరం చెయ్యి. కంటికి ప్రకాశాన్ని నింపు. త్రాళ్ళతో కట్టబడిన మమ్మల్ని బంధన విముక్తుల్ని చెయ్యి.)

ఈ మంత్రంలో ధ్వాంతాన్ని దూరం చెయ్యి, కంటికి ప్రకాశాన్ని నింపు మొదలయిన వాక్యాలను బట్టి దూరదృష్టి సాధనలో దీనిని వినియోగించే వారన్న మాట. కాని మూలాధారం తమోలోకమనీ, అక్కడ ధారణ చేయడం వల్ల అజ్ఞానమంటుకుంటుందని మంత్ర శాస్త్రంలో హెచ్చరికలున్నాయి. కనుక ఈ సాధన క్లిష్టతరమని చెప్పాలి. (సౌందర్యలహరీ లక్ష్మీధర వ్యాఖ్య - 41 శ్లో. 352 పుట)

పైన పేర్కొన్న హృదయ నేత్ర సాధన నిరపాయమైనది.

# శరీరంలో ప్రాణాయామ వృత్తుల స్థితి

శరీరంలో ప్రాణాపాన వృత్తులెలా ఉన్నాయో వేదం తెలిపింది.

విషూచీ ప్రహరతి. తస్మాద్విష్వఞ్చౌ ప్రాణాపానౌ

- కృష్ణ యజుర్వేదసంహిత - 6 కాం. 3 ప్ర. 9 అ.

(వపాశ్రవణులను వ్యత్యస్తాగ్రాలుగా వడవేయాలి. శరీరంలో ప్రాణాపానాలు వ్యత్యస్తాగ్రాలుగా ఉంటాయి.)

హోమం చేయడం కోసం పశువు నుండి వపను తీసి వపాశ్రవణుల పైన వేసి కాచిన తర్వాత ప్రతిప్రస్థాత ఆ వపాశ్రవణులను ఆహవనీయంలో వేయాలి. వాటిని వ్యత్యస్తాగ్రాలుగా వేయాలని చెబుతూ ప్రాణాపానాలు శరీరంలో వ్యత్యస్తాగ్రాలని వేదమాత తెలిపింది.

'ప్రాణః ఊర్ధ్వవృత్తిః అపానోధో వృత్తిరితి' వ్యాఖ్యాను (ప్రాణం పైకి ప్రవర్తించేది, అపానం క్రిందికి ప్రవర్తించేది) అని సాయణాచార్యుల వారు దీనిని వివరించారు. - కృష్ణయజుర్వేద సంహితాభాష్యం - 420 పుట

అపాన మూర్ధ్వ ముత్కృష్య ప్రాణం కణ్ఠాదధోనయన్

యోగీ జరా వినిర్ముక్తః షోడశో వయసా భవేత్

(ఊర్ధ్వ వృత్తి అయిన ప్రాణాన్ని కంఠానికి క్రిందకి, అధో వృత్తి అయిన అపానాన్ని పైకి ప్రవహింపచేయడం వల్ల ముసలితనాన్ని నిరోధించి యౌవనాన్ని పొందవచ్చని సర్వసార సంగ్రహోపనిషత్తు చెబుతోంది. కనుక ప్రాణాపాన వృత్తుల గురించి తెలుసుకోవడం చాలా లాభకరం)

## మేదస్సు వల్ల పశువులకు రూపం

మేదస్సు వల్ల రూపం కలుగుతుందని వేదం తెలుపుతోంది. "మేదసాస్రుచౌ ప్రోర్ణోతి మేదోరూపాన్వై పశవః రూపమేవ పశుషు దధాతి" (మేదస్సు చేత జుహూ, ఉపభృత్తు అనే స్రుచాలను అచ్ఛాదించాలి. పశువులు మేదస్సే రూపంగా కలవి. కనుక రూపాన్ని పశువుల యందు కలిగించుచున్నాడు. 6 కాం. 3 ప్ర. 11 అ.)

ఈ మంత్రాన్ని వ్యాఖ్యానిస్తూ సాయణాచార్యుల వారు 'సతిమేదో బాహుల్యే పశూనాం రూపవత్త్వమ్ (మేదస్సు అధికంగా ఉంటే పశువులందంగా ఉంటాయి) అని తెలిపారు. జీర్ణమయిన బట్ట వంటిది, హృదయానికి కప్పి ఉండే పొరకు మేదస్సని పేరు.

## అశ్వపర్శువును కత్తిగా ఉపయోగించడం

'అశ్వపర్శ్వా బర్హిరచ్ఛైతి. ప్రాజాపత్యోవా అశ్వ ప్రజాపతిత్వాయ. ఓషధీనా మహింసాయై' (అశ్వపర్శువుతో బర్హిస్సును సంపాదించడం కోసం వెళ్ళాలి. అశ్వం ప్రజాపతికి చెందింది. కనుక ప్రజాపతికి చెందిన అశ్వపర్శువుతో కోయాలి. సృష్టికర్త అయిన ప్రజాపతి ఓషధుల కణుపులను ఎరుగును. దర్భకు కణుపుల దగ్గర ఛేదం జరగడం వల్ల వాటికి హింస కలుగ కుండా చేస్తారు.)

— కృష్ణయజుర్వేద సాయణాచార్య భాష్యం - 37 పుట

ఈ వాక్యాల వల్ల జన్య సంబంధం, అస్థియుత కలదోట హింస చేయవలసి ఉన్నా వీలయినంత హింస తగ్గే ప్రయత్నం జరుగుతుందని తెలుస్తోంది. అశ్వపర్శువును కత్తిగా ఉపయోగించి బర్హిస్సును కణుపుల దగ్గర

కొనేవారని స్పష్టం. 'పర్శూ పార్శ్వ గతాస్థి ఖండమ్' (సాయణ భాష్యం - 36 పుట) పార్శ్వంలోపల ఉన్న ఎముక ముక్కకు పర్శువని పేరు.

## అన్నపానాలు శరీరాదులను చేరే తీరు

"అన్నమశితం త్రేధా విధీయతే
తస్యయః స్థవిష్ఠో ధాతు స్తత్పురీషం భవతి
యో మధ్యమః తన్మాంసమ్ యోఽణిష్ఠ స్తన్మనః
ఆపః పీతాస్త్రేధా విధీయన్తే
తాసాం యస్థవిష్ఠో ధాతుస్తన్మూత్రం భవతి
యోమధ్యమస్తల్లోహితం, యోఽణిష్ఠ స్స ప్రాణః"

(తిన్న ఆహారం జఠరాగ్నిచే పక్వమై మూడు విధాలుగా విభజింపబడుతుంది. బాగా స్థూలమైన భాగం మలమవుతుంది. స్థూలం, సూక్ష్మము కాని భాగము రసాదులుగా పరిణమించి మాంసమవుతుంది. బాగా సూక్ష్మమయిన భాగం హృదయాన్ని చేరి హితమనే సూక్ష్మ నాడులలో ప్రవేశించి వాక్కు మొదలయిన ఇంద్రియాలకు స్థితిని కలిగిస్తూ మనస్సవుతుంది. ఇలా ఆహారం మనస్సుకు బలం కలిగిస్తుంది. కనుక మనస్సు కూడా భౌతికమే.

త్రాగిన నీళ్ళు మూడు విధాలుగా అవుతున్నాయి. వాటిలో స్థూల భాగం మూత్రం, మధ్యమ భాగం రక్తం, అతిసూక్ష్మ భాగం ప్రాణమూ అవుతున్నాయి.)

- ఛాందోగ్యోపనిషత్ - 6 అ. 5 ఖం. 1, 2 మంత్రాలు

ఒక పదార్థం స్థూల రూపంలో తిన్నపుడు ఏ లక్షణాలను కలిగిస్తుందో అదే పదార్థాన్ని సూక్ష్మరూపంలో తీసుకుంటే ఆ

లక్షణాలు గల రోగాన్ని తగ్గిస్తుందనేది హోమియోపతి వైద్య మూల సూత్రం. ఆ వైద్యానికి చెందిన ఔషధ తత్త్వ శాస్త్రంలో ప్రతి ఔషధాల లక్షణ వర్ణనల్లో మానసిక లక్షణాలను ప్రత్యేకంగా వ్రాస్తారు. దీనివల్ల తినిన పదార్థాలలో సూక్ష్మాంశం మనస్సును చేరుతూ దానిలో తన లక్షణాలను కలిగిసోందనే విషయం నిరూపిత మవుతోంది.

'తేజో౽శితం త్రేధా విధీయతే. తస్య యః స్థవిష్ఠో ధాతు స్తదస్థి భవతి, యో మధ్యమః స మజ్జా. యో౽ణిష్ఠస్సా వాక్' (తేజోభూత లక్షణాలు కలిగిన నేయి, నూనె మొదలయినవి తింటే అవి మూడు విధాలుగా అవుతాయి. వాటిలో స్థూలభాగం ఎముక, మధ్యమ భాగం మజ్జ అవుతుంది. ఎముకలో ఉండే నూనె వంటి పదార్థం మజ్జ. అతి సూక్ష్మ పదార్థం వాక్ అవుతుంది. నూనె, నేయి మొదలయినవి తింటే వాక్కు స్ఫుటంగా మాట్లాడడానికి సమర్థమవుతుంది.)

- బృహదారణ్యకం - 6 అ. 5 ఖం. 3 మం.

నూనె, నెయ్యి మొదలయిన వాటివల్ల దీపాలు వెలుగుతున్నాయి. కనుక వాటిని తేజోభూత భాగాలుగా చెప్పారు.

## వేదంలో ఇనుము, కర్ర, మట్టిపాత్రలు - వెండి, బంగారం వినియోగం

వేదంలో ఇనుప పాత్రలు, దారు పాత్రలు, మట్టి పాత్రలు, వెండి, బంగారం కూడా వాడుకలో ఉన్నాయి.

"సమ్మూష్మయే వాసి దధ్యాత్. య స్మృష్మయే వాసి దధ్యాత్. పితృదేవత్యగ్ స్స్యాత్. అయస్పాత్రేణవా దారుపాత్రేణ వాసి దధాతి. తద్దివదేవమ్"

(హోమం కోసం పిదికిన పాలను కాచి తోడు పెట్టి దానిపైన మట్టి మూకుడును వేయరాదు. మట్టి మూకుడు మూతగా వేస్తే ఆ పదార్థం పితృ దేవతలకు సంబంధించిన దవుతుంది. ఇనుప పళ్ళెం గాని, కర్ర పళ్ళెం కాని మూత వేయాలి. అది దేవతలకు సంబంధించిన దవుతుంది.)

- తైత్తిరీయ బ్రాహ్మణం - 3 కాం. 2 ప్ర. 3 అ. 26, 27 పనస

పై వాక్యాల వల్ల మట్టి, ఇనుము, కర్రల మూతలు వాడుకలో ఉన్నట్లు స్పష్టం.

తస్మాద్రజతగ్ం హిరణ్యమదక్షిణ్యమ్ (అందువల్ల వెండిని దక్షిణగా ఇవ్వరాదు) - కృష్ణ యజుస్సంహిత - 1 కాం. 5 ప్ర. - 1 అనువాకం

వెండి వాడుకలో లేనపుడు వెండి యజ్ఞంలో దక్షిణగా పనికి రాదనే నిషేధం బయలు దేరదు కదా!

సోమయాగానికై సోమలత సిద్ధం చేసినపుడు అంచనా సరిగా లేక సోమం చాలకపోతే ప్రాయశ్చిత్తం చెప్పారు.

"యస్య సోమముపదస్యేత్. సువర్ణం హిరణ్యం ద్వేధా విచ్ఛిద్య. ఋజీషేన్యదా ధూనుయాత్. జుహుయా దన్యత్. సోమమేవాభి షుతోతి. సోమం జుహోతి"

"ఏ యజమానునికి దంచబడిన సోమరసం సమగ్ర హోమాలకు చాలకపోతే అతడు బంగారాన్ని రెండు భాగాలుగా చేసి ఒక భాగం సోమలత పిప్పిలో వేసి మరలా దంచాలి. రెండవ ముక్క దగ్గర పాత్రలో వేసి సోమరసంలో హోమం చేయాలి. అలా చేస్తే సోమమే దంచినట్లు, సోమమే

హోమం చేసినట్లు అవుతుంది." అని శ్రుతి చెబుతోంది.

- శ్రీకృష్ణ యజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణం - 1 కాం. 4 ప్ర. 7 అను. 42 వ.

ఇలా చాలా చోట్ల బంగారం ప్రసక్తి వేదంలో ఉంది.

## నేల, నింగి, నీటిల్లో నడిచే వాహనాలు

ఋగ్వేదంలోనే నేలమీద, అంతరిక్షంలోను, నీటిలో నడయించే వాహనాలు పేర్కొనబడ్డాయి.

*తుగ్రో హ భుజ్యు మశ్వినో దమేఘే*
*రయింన కశ్చిన్మ మృవాం అవాహాః, తమూహథు ర్నౌభి రాత్మన్వతీభి*
*రంతరిక్ష ప్రుద్భి రపోదకాభిః*
*తిస్రః క్షపస్త్రి రహా తి వ్రజద్భి*
*ర్నా సత్యా భుజ్య మూహథు పత ఙ్గైః*
*సముద్రస్య ధన్వ న్నార్ద్రస్య పారే*
*త్రిభీరథై శ్శత పద్భి ష్షడశ్వైః*

దీనికి శ్రీ దయానంద స్వామి వ్యాఖ్యాసారమిది.

'యః కశ్చిద్వాణిజ్యే భవేత్ స (రయిం) ధనం కామయమానః (భుజ్యుం) పాలన భోగమయం ధనాది పదార్థ భోగ మిచ్ఛన్ విజయం చ, పదార్థ విద్యయా స్వాభిలాషం ప్రాప్నుయాత్. యత (అశ్వినా) పృథివీ మయ్యైః కార్యసిద్ధిః పదార్థైః యానం రచయిత్వా అగ్న్యాది ప్రయోగేణ (ఉదమేఘే) సముద్రే గమయేత్ ఆగమయేచ్చ. తేన ద్రవ్యాణి సిద్ధిం సాధయేత్. ఏవం కుర్వన్ (నావభిః మనుష్యాణాం) యానైర్గమనం విదధ్యాత్ న దూరం గచ్ఛేత్

ప్రాప్నోతి. కుతః? తస్య కృత పురుషార్థత్వాత్. అతో నావం (అవాహః) అర్థాత్ సముద్రే ద్వీపాన్తర గమనం ప్రతివాహో నాహనా వహనే పరమ ప్రయత్నేన నిత్యం కుర్యాత్. తౌ సాధయిత్వా (అశ్వినా) ద్వారితి ద్యోత నామకాగ్ని ప్రయోగేణ (పృథివ్యా) పృథివీ మయేన నాయస్తామ రజత ధాతు కాష్ఠాది మయేన చేయం క్రియా సాధనీయా. అశ్వినౌ యథావంతౌ సాధితౌ ద్వా నావాదికం యానం (ఊహాథుః) దేశాన్తర గమనం సమ్యక్ సుఖేన ప్రాపయతః పురుష వ్యత్యయేనాత్ర ప్రథమ పురుష స్థానే మధ్యమ పురుష ప్రయోగః. కథం భూతై ర్యానైః (నౌభిః అత్యన్వతీభిః) స్వయం స్థితాభిర్వా, రాజ పురుషై ర్వ్యాపారిభిశ్చ. మనుష్యై ర్వ్యవహారార్థం సముద్ర మార్గేణ తాసాం గమనా గమనే నిత్యం కార్యే ఇతిశేషః. తథాతాభ్యా ముక్త ప్రయత్నాభ్యాం భూయాం స్య న్యాన్యపి విమానాదీని సాధనీయాని. ఏవమేవ (అంతరిక్ష ప్రద్భిః) అంతరిక్షం ప్రతి గంతృభిః విమానాఖ్య యానైః సాధితై స్సర్వైర్మనుష్యైః పరమైశ్వర్యం సమ్యక్ ప్రాప్తవ్యమ్. పున కథం భూతాభి ర్నౌభిః (అపోదకాభిః) అవగతం దూరీకృతం జలలేపో యాసాంతాః అపోదకానావః అర్థాత్ ఛిద్రరహితాః తాభిః ఉదరే జలాగమన రహితాభిశ్చ సముద్రే గమనం కుర్యాత్. అత్ర ప్రమాణం - తత్సావశ్వినా ద్యావా పృథివ్యా విత్యేకే. అశ్వినా యద్వ్యశ్నువాతే సర్వమ్. రసేనాన్యో జ్యోతిషాన్యో అశ్వైరశ్వినా వీత్యౌర్ణవాభః (నిరు - అధ్యా 12 ఖం 1) ఏభిః ప్రమాణైరేతత్సిద్ధ్యతి. వాయు జలాగ్ని పృథివీ వికార కలా కౌశల సాధనేన త్రి విధం యానం రచనీయమితి.

(తిస్రః క్షప స్త్రిరహా) కథం భూతై ర్యానాదిభిః తిస్రో రాత్రిభిః త్రిభిః (అహ్నస్య) జలేన పూర్ణస్య సముద్రస్య మధ్యే (ధన్వనః) స్థలస్య అంతరిక్షస్య పారే (అతి ప్రసృతః) [illegible] [illegible] పున [illegible] [illegible]

ప్రతిపాతం వేగేన గచ్ఛథః తథా (త్రిభీరథైః) త్రిభీరమణీయ సాధనైః (శతపద్భిః) శతేన సంఖ్యాతేన వేగేన పద్భ్యాం యథా గచ్ఛేత్ తాదృశై రథ్యంత వేగవద్భిః (షడశ్వైః) షడశ్వా అత్ర గమన హేతవః యన్త్రాణ్యగ్ని స్థానాని వా యేషు తాని షడశ్వాని త్రైక్షిత్రిమ మార్గేణ సుఖేన గన్తవ్యమితి శేషః, తేషాం యానానాం సిద్ధిః కేనద్రవ్యేణ భవతీత్యత్రాహ (నాసత్యా) పూర్వోక్తాభ్యా మశ్విభ్యాం నాసత్యా ద్యావా పృథివ్యౌ' తాని యానాని ఊహథుః ఇత్యత్ర పురుష వ్యత్యయేన ప్రథమ స్యస్థానే మధ్యమః. అత్ర ప్రమాణం 'వ్యత్యయో బహులమ్' (అష్టాధ్యాయీ - అ. 3, పా. 1, సూ. 85).

ఈ రథములకు చెందిన వర్ణన మరికొన్ని మంత్రములందు కలదు. (ఋగ్వేదం - 1 అష్ట, 8 అ, వర్గం 8, 9, మంత్రం 5, 1). (ఋగ్వేదాది భాష్యభూమికా- 198 నుండి 207 పుటలు).

(ధనాన్ని కోరేవాడు పదార్థ విద్యచే తన కోరిక తీర్చుకోవాలి. అతడు కర్రలు మొదలయిన పదార్థాలతో నావను తయారుచేసి అగ్ని, నీరు మొదలయిన వాటిని ప్రయోగించి సముద్రంలో రాకపోకలు చేయాలి. దానివల్ల ధనాదులు లభిస్తాయి. ఇలా మంచి సాధనం ద్వారా సముద్రయానం చేసినవాడు మరణించడు. అంటే గొప్ప ప్రయత్నంతో నిరంతరం ఓడ ప్రయాణాలు సాగించాలన్న మాట. అగ్ని, ఇనుము, రాగి, వెండి, కర్రలు వీటి నుపయోగించి నావ ప్రయోగాలు చేయాలి. అశ్వినీ దేవతలారా! మీరీ నావలు మొదలయిన వాటిని దేశాంతరానికి చేరుస్తారు. ఆ నావలు స్వయంగా ఉండేవి. వీటి నుపయోగించి అధికారులు వ్యాపారులు సముద్రంలో గమనాగమనాలు చేయాలి.

నావనుపయోగించిన ప్రయాణంతో విమానాల గూడా సాధించాలి. విమానాల వల్ల మానవులు పరమైశ్వర్యాన్ని పొందాలి. పైన పేర్కొన్న నావల

లోనికి నీరు రాకూడదు. వాయువు నీరు అగ్ని భూమి వీటికి చెందిన సాధనాలతో కళాకౌశలంతో మూడు విధాలయిన వాహనాలను నిర్మించాలి.

ఇవి వేగంగా మూడు రాత్రింబవళ్ళలో సముద్రాన్ని, భూమిని, అంతరిక్షాన్ని దాటతాయి. వీటిలో వేగంగా వెళ్ళడానికి వంద యంత్రాలు అగ్నితో కూడి ఉంటాయి.)

ఈ వ్యాఖ్య ప్రకారం ధనం కోరేవారు సముద్రంలో ప్రయాణించే ఓడలను, ఆకాశం మీద ఎగిరే విమానాలు తయారు చెయ్యాలనీ, అవి తయారు చెయ్యడానికి స్థూలంగా విధానాన్ని తెల్పడం జరిగింది.

శ్రీ సాయణాచార్యుల వారు పై మంత్రాల నిలా వ్యాఖ్యానించారు. 'అత్రేద మాఖ్యాయికా. తుగ్రో నామాశ్వినోః ప్రియః కశ్చిద్రాజర్షిః. సచ ద్వీపాంతర వర్తిభి శ్శత్రుభి రుపద్రుతః సన్ తేషాం జయాయ స్వపుత్రం భుజ్యుం సేనయా సహ నావా ప్రాహైషీత్. సాచనౌర్మధ్యే సముద్రమతి దూరం గతా వాయువశేన భిన్నాసీత్. తదానీం స భుజ్యురశ్వినౌ తుష్టావ. తౌచ స్తుతౌ సేనయా సహిత మాత్మీయాసు నౌష్వారోప్య పితుస్తుగ్రస్య సమీపం త్రిభిరహోరాత్రైః ప్రాపయామాసతురితి. అయమర్థః ఇదమాదికేన తృచేన ప్రతిపాద్యతే. (మంత్ర విషయంలో ఈ వాస్తవ వృత్తం ఉంది. అశ్వినీ దేవతలకు ప్రియుడైన తుగ్రుడనే ఒక రాజర్షి, ద్వీపాంతరంలో ఉండే శత్రువుల వల్ల ఉపద్రవం పొందిన అతడు వారిని జయించడానికి తన కుమారుడైన భుజ్యుని సేనతో కూడా ఓడపై పంపాడు. అది సముద్రంలోకి చాలా దూరం వెళ్ళి వాయువు వలన పగిలి పోయింది. అప్పుడు భుజ్యుడు అశ్విని దేవతలను స్తోత్రం చేశాడు. వారు తమ ఓడలందు సేనతో కూడా భుజ్యుని ఎక్కించుకొని మూడు రాత్రింబవళ్ళలో అతని తండ్రి దగ్గరకు

చేర్చారు. ఈ విషయం ఈ పై మూడు ఋక్కులచే ప్రతిపాదింపబడుతుంది.)

"హ శబ్దః ప్రసిద్ధౌ. తుగ్రః ఖలు పూర్వం శత్రుభిః పీడితః సన్ తజ్జయార్థముదమేఘే, ఉదకైర్మిహ్యతే సిచ్యత ఇత్యుదమేఘ స్సముద్రః. తస్మిన్ భుజ్యు మేత త్సంజ్ఞ మవాహాః నావాగంతుం పర్యత్యాక్షీత్. తత్ర దృష్టాంతః మమృవాన్ మ్రియమాణ స్సన్ ధనలోభీ కశ్చిన్మనుష్యో రయింన యథా ధనం పరిత్యజతి తద్వత్. హే అశ్వినా తంచ భుజ్యుం మధ్యే సముద్రం నిమగ్నం నౌభిః పితృసమీప మూహథుః. యువాం ప్రాపిత వన్తౌ. కీదృశీభిః ఆత్మన్వతీభిరాత్మీయాభిః యువయోః స్వభూతాభిరిత్యర్థః. యద్వా ధృతిరాత్మా ధారణ వతీభి రిత్యర్థః అతి స్వచ్ఛత్వా దంతరిక్షే జలస్యోపరిష్టాదేవ గంత్రీభిః, అపోదకాభిః సుశ్లిష్టత్వా దప గతోదకాభిః. అప్రవిష్టోదకాభిరిత్యర్థః.

(హ శబ్దం ప్రసిద్ధార్థాన్ని తెలుపుతుంది. తుగ్రుడు పూర్వం శత్రువులచే పీడింపబడిన వాడై వారిని జయించడం కోసం సముద్రం మీదికి తన కుమారుడైన భుజ్యుని ఓడలో పంపాడు. మరణించే ధనలోభి ధనాన్ని ఎంత శ్రమమీద వదలుతాడో అంత బాధపడుతూ పంపాడు. అశ్వినులారా! సముద్ర మధ్యంలో మునిగే భుజ్యుని నీటికి పైనే వెళ్ళవీ, లోపల నీరు ప్రవేశించనివీ అయిన మీ వాహనాలతో అతని తండ్రి దగ్గరకు చేర్చారు.)

హే నాసత్యౌ సేవయా సహోదకే నిమగ్నం భుజ్యుం తిస్రః క్షపః త్రిసంఖ్యాకా రాత్రీః త్రిరహః త్రివార మాప్లుతాన్యహాని చాతివ్రజద్భిరతిక్రమ్య గచ్ఛద్భి రేతావంత కాలమతి వ్యాప్య వర్తమానైః పతంగైః పతద్భి స్త్రిభి స్త్రి సంఖ్యాకై రథై రూహథుః యువా మూఢవన్తౌ. తృతీయేదుచ్యతే. సముద్రస్యాంబుసిక్తస్య, ధన్వన్ ధన్వని జలవర్జితే ప్రదేశే, ఆర్ద్రస్యోదకే

న్యార్ద్రయాతస్య సముద్రస్య పారే తీర దేశేచ కథం భూతై రథైః శతపద్భిః శత సంఖ్యాకైశ్చక్ర లక్షణైః పాదై రుపేతైః షళశ్వైః షడ్భిరశ్వై ర్యుక్తైః.

- ఋగ్వేదం - 1 మం - 17 అ. 116 సూ. 3,4 మంత్రాలు

(ఓ. అశ్విని దేవతలారా! సేనతో కూడా నీటిలో మునిగిన భుజ్యువును సముద్రం మీద, ఎడారిమీద, నేలమీద మూడు రాత్రులు, మూడు పగళ్ళు ప్రయాణం చేసినట్టి, వంద చక్రాలు, ఆరు గుర్రాలు కల్గినట్టి ఎగిరే మూడు రథాల మీద మీరు తీసుకువచ్చారు.)

ఈ వ్యాఖ్య వల్ల మూడు రాత్రింబవళ్ళు నీటి పైన, ఎడారి పైన, నేల పైనా ఎగురుతూ నీరంటకుండా ప్రయాణించే వాహనాలను ఋగ్వేదం పేర్కొందని తెలుస్తుంది.

## శస్త్ర చికిత్సలు

ఇవి అశ్విన సూక్తంలో మంత్రాలు. ఈ సూక్తంలో అశ్వినులు చేసిన చిత్రమైన పనులు కొన్ని మాత్రం ఇప్పటి వైద్య శాస్త్రానికి అందుబాటులో ఉన్నవే.

శతం మేషా న్వృక్యే మామహానం తమః ప్రణీత మ శివేన పిత్రా
అక్షీ ఋజ్రాశ్వే అశ్వినావ ధత్తం జ్యోతిరంధాయ చక్రథుర్విచక్షే

- ఋగ్వేదం - 1 మం- 17 అ - 117 సూ - 17 మం.

(వంద మేషాలను ఆడు తోడేలు రూపంలో ఉన్న అశ్వినుల వాహనానికి ఆహారంగా ఇచ్చిన ఋజ్రాశ్వుని చూచి తండ్రి అతనిని అంధునిగా చేశాడు. అశ్వినులారా! మీరతనికి కన్నులు కనబడేలా చేశారు.)

ఇక్కడ గ్రుడ్డివానికి చూపు కలిగించడం చెప్పబడింది.

*చరిత్రం హి వేరి వాచ్ఛేది పర్ణమాజా ఖేలస్య పరితక్మ్యాయామ్*

*సద్యో జంఘా మాయసీం విశ్పలాయై ధనే హితే సర్తవే ప్రత్యధత్తమ్*

- ఋగ్వేదం - 1 మం- 17 అ - 116 సూ - 15 మం

(ఖేలుడనే రాజు కాంత విశ్పల. సంగ్రామంలో ఆమె కాళ్ళు తెగిపోయాయి. అగస్త్యుడు స్తుతించగా అశ్వినీ దేవతలు వచ్చి ఆమెకు ఇనుప కాళ్ళు అతికారని యీ మంత్రానికి పూర్వరంగం. (ఖేలుని కాంత విశ్పల పాదాలు పక్షి పాదాల్లా యుద్ధంలో తెగిపోయాయి. అశ్వినులారా! మీరు రాత్రి వచ్చి వెంటనే ప్రయాణించేలా విశ్పలకు ఇనుప జంఘలను అదికారు.)

*యువం శ్యావాయ రుశతీ మదత్తం మహః క్షోణ స్యాశ్వినా కణ్వాయ*

*ప్రవాచ్యం తద్వృషణా కృతం వాం యన్నార్షదాయ శ్రవో అధ్య ధత్తమ్.*

- ఋగ్వేదం - 1 మం - 17 అ. - 117 సూ - 8 మం.

(ఓ అశ్వినులారా! మీరు శ్యావునకు కాంతి కలిగిన కాంత నిచ్చారు. చూపు లేక నడవలేని కణ్వ ఋషికి కంటి నిచ్చారు. కోరికలను వర్షించే అశ్వినులారా! మీ ఘనకార్యాలు ప్రశంసించాలి. చెవిటి వాడైన నృషదముని కుమారునికి శ్రవణేంద్రియాన్నిచ్చారు.)

తెరస్సును నరికి మరల దానిని అదికే స్థాయికి ఇప్పుడిప్పుడే వైద్య శాస్త్రం ఎదుగుతున్నట్లు వార్తాపత్రికలలో చదువుతున్నాం. ఋగ్వేదంలో ఇలాంటి ఆపరేషన్ గూడా ఉంది.

తద్వాం నరా సనయే దంస ఉగ్రమా విష్కృణోమి తన్య తుర్న వృష్టిమ్
దధ్యఙ్ హయన్మధ్వాథర్వణో వా మశ్వస్య శీర్ష్ణా ప్రయదీ మువాచ.

- ఋగ్వేదం - 1 మం - 11 అ. - 116 సూ - 12 మం.)

(ఇంద్రుడు దధీచికి ప్రవర్గ్య విద్యను, మధువిద్యను ఉపదేశించి ఈ విద్య నితరులకు చెప్పితే నీ తల నరికేస్తానని బెదిరించాడు. తరువాత అశ్వినులు దధీచి తల నరికి, దానిని దాచి అతనికి గుర్రం తల అతికించారు. ఆ శిరస్సుతో దధీచి ప్రవర్గ్యానికి చెందిన ఋక్కులు, సామలు, యజుస్సులు, మధువిద్యకు చెందిన బ్రాహ్మణం అశ్వినులకుపదేశించాడు. అది తెలుసుకొని ఇంద్రుడు దధీచి శిరస్సు నరికాడు. తరువాత అశ్వినులతనికి అతని మానవ శిరస్సు నదికారు. ఆ వృత్తాంతము ఈ మంత్రానికి పూర్వరంగం.

(ఓ అశ్వినీ దేవతలారా! ఇతరులు చెయ్యలేని మీ ఘనకార్యాన్ని మేఘంలో ఉండే ఉరుము మేఘంలో నీరుందని వెల్లడించినట్లుగా ధనలాభం కోసం వెల్లడి చేస్తున్నాను. అథర్వణ పుత్రుడైన దధ్యఙ్ ఋషి మీ సామర్థ్యం వల్ల ఏర్పడిన గుఱ్ఱం తలతో మీకే మధు విద్యను చెప్పాడు. గుఱ్ఱం తలను సంధానం చెయ్యడం, తర్వాత మానవ శిరస్సు నదతడం అనే మీ ఘనకార్యాన్ని వెల్లడిస్తున్నానని భావం).

## తారా యంత్రం

తారా యంత్రానికి చెందిన ప్రస్తావన ఋగ్వేదంలో ఉందని శ్రీ దయానందస్వామి వ్రాశారు.

యువం పేదవే పురువార మశ్వినా
స్పృధాం శ్వేతం తరుతారం దువస్యథః

శర్యై రభిద్యుం పృతనాసు దుష్టరం
చర్కృత్య మింద్రమివ చర్షణీసహమ్

- ఋగ్వేదం- 1 అ - 8 అధ్యా. - 21వ - 10 మం.

దీనికి వారి వ్యాఖ్య ఇది.

హే మనుష్యాః (అశ్వినా) అశ్వినోర్గుణయుక్తం (పురువారం) బహుభిర్వి ద్వద్భి స్స్వీకర్తవ్యం బహూత్తమ గుణయుక్తం (శ్వేతం) అగ్నిగుణ విద్యున్మయం శుద్ధ ధాతు నిర్మితమ్ (అభిద్యుం) ప్రాప్త విద్యుత్ప్రకాశమ్ (పృతనాసు దుష్టరమ్) రాజసేనా కార్యేషు దుస్తరం ప్లవితు మశక్యమ్ (చర్కృత్యమ్) వారం వారం సర్వక్రియాసు యోజనీయమ్ (తరుతారం) తారాఖ్యం యన్త్రం యూయం కురుత కథమ్భూతైర్గుణైర్యుక్తమ్! (శర్యైః) పునః పునః హనన ప్రేరణ గుణైర్యుక్తమ్, కస్మై ప్రయోజనాయ (పేదవే) పరమోత్తమ వ్యవహారసిద్ధి ప్రాపణాయ, పునః కథమ్భూతం? (స్పృధాం) స్పర్ధమానానాం శత్రూణాం పరాజయాయ స్వకీయానాం వీరాణాం విజయాయచ పరమోత్తమమ్. పునః కథమ్భూతం (చర్షణీసహమ్) మనుష్య సేనాయాః కార్య సహన శీలమ్, పునః కథమ్భూతమ్? (ఇన్ద్రమివ) సూర్యవత్ దూరస్థమపి వ్యవహార ప్రకాశన సమర్థమ్ (యువం) యువామశ్వినౌ (దువస్యథః) పురుష వ్యత్యయేన. పృథివీ విద్యుదాఖ్యా వశ్వినౌ సమ్యక్ సాధయిత్వా తత్తారాఖ్యం యన్త్రం నిత్యం సేవధ్వమితి బోధ్యమ్.

(ఓ మానవుల్లారా! భూమి నుండి పుట్టిన కత్రలు మొదలయిన వాటితో కూడింది, విద్వాంసులచే స్వీకరింపబడింది, అగ్నిగుణ విద్యుత్తుతో కూడింది. శుద్ధ ధాతువుతో నిర్మింప బడింది, విద్యుత్ప్రకాశం కలది, రాజసేనా కార్యాల్లో

...PATI 43974

ఎదిరించడానికశక్యమయిందీ, మరల మరల ప్రయోగించ... అయిన తారా యంత్రాన్ని నిర్మించండి. దీనిని మరల మరల ప్రయోగిస్తే శత్రు సంహారం చేయగలరు. దీనివల్ల యుద్ధ వ్యవహారం బాగా సాగుతుంది. మనను ఎదిరించే శత్రువులకు పరాజయం, మన సైన్యానికి విజయం. మనుష్య సైన్యానికి కార్యసహన శీలం కలుగుతాయి. ఇది సూర్యుని వలె దూరంగా ఉన్నా వ్యవహారాన్ని ప్రకాశింప చేయగలదు.) - ఋగ్వేదాది భాష్య భూమికా - 208 పుట.

శ్రీ దయానంద స్వామి చేసిన ఈ నూతన వ్యాఖ్యానం స్వాతంత్ర్యోద్యమ సమయంలో యువతకు క్రొత్త దారుల్ని చూపి యోధులుగా, విప్లవ వీరులుగా మార్చి స్వాతంత్ర్య పోరాటానికి సహకరించింది.

ఇలాగే సృష్టి విద్య, పృథివ్యాది లోకభ్రమణం, గ్రహాలపై సూర్యాకర్షణ మొదలయిన విషయాలు వేదాలలో ఉన్నాయని శ్రీ దయానంద స్వామి వ్రాశారు. - ఋగ్వేదాది భాష్య భూమిక - 116 పుట, 137 పుట, 140 పుట.

పై వానిని కల్పనలని ఎవరైనా అనవచ్చు. లేదా అశ్వినుల మహిమలని సరిపెట్టుకోవచ్చు. కాని సముద్ర ప్రయాణం చేసే ఓడ, ఆకాశంలో ఎగిరే విమానం కంటికి చెవికి ఆపరేషన్ ద్వారా ఆరోగ్యం కలిగించడం, వికలాంగులకు కృత్రిమావయవాలను అమర్చడం జరుగుతున్న ఈ కాలంలో వీటిని కల్పన లనడం కంటె అజ్ఞానం ఉండదు. వీటిని సత్యాలుగా గుర్తించి పూర్వకాలమే పద్ధతిలో పై కార్యాలను సాధించారో అన్వేషించడం వివేకుల కర్తవ్యం. ఇక మహిమలనేవి కూడా ఏదో ఒక శాస్త్ర మార్గానుసరించినవే కాని నిర్హేతుకాలు కావు. కనుక మహిమలని బాధ్యత తప్పించు కోవడం కాక వాటికి గల శాస్త్రీయాధారాలను, మార్గాలను అన్వేషించడం విజ్ఞుల కర్తవ్యం.

ఇవి చరిత్ర ఎరుగని వేకువలో భారతీయ సంస్కృతి పొందిన ఔన్నత్యానికి అక్షర శాసనాలు.

## అనువృత్తి పద్ధతి

అనువృత్తి పద్ధతిని పాణిని ముని తన వ్యాకరణంలో పాటించారు. దీనివల్ల విస్తృతమయిన సంస్కృత భాషకు సంగ్రహంగా వ్యాకరణం వ్రాయగలిగారు. పై వాక్యంలోని పదాలు తరువాతి వాక్యాల్లోకి అన్వయించడం వల్ల తరువాతి వాక్యాలు చిన్నవిగా ఉన్నా విస్తృతార్థాన్ని చెప్పగలుగుతాయి. ఈ అనువృత్తి పద్ధతికి మూలం వేదంలో కన్పడుతుంది.

'ఇంద్రాగ్న మేకా దశకపాలం' అని వాక్యం. దీనిలోకి పూర్వానువాకంలోని 'ఆగ్నేయ మష్టాకపాలం నిర్వపతి' అనే వాక్యం నుండి 'నిర్వపతి అనే పదం అనువృత్తమై ఇంద్రాగ్నమేకాదశకపాలం నిర్వపతి' (ఇంద్రాగ్నులకు చెందిన 11 కపాలాల పురోడాశ నిర్వాపం చెయ్యాలి.) అనే వాక్యం ఏర్పడుతుంది.

- తైత్తిరీయ యజుర్వేదం - 1 కాం. 5 ప్ర. - 2, 3 అను.

## సంతాన హీనతకు కారణాలు

మేతకు వెళ్ళే పశువులను అనుమంత్రణం చేసే సందర్భంలో "ప్రజావతీ రనమీవా అయక్ష్మా మావస్తేన ఈశత"

(ఓ గోవులారా! మీరు ఎక్కువ సంతానము కలవారు క్రిమిదోషము లేనివారు ఇతర రోగములు లేనివారుగా ఉండండి.)

ఇచట సాయణాచార్యుల వారు "వన్ధ్యాత్వేన క్రిమి దోషేణ, రోగాన్తరేణ వా నాస్తి ప్రజోత్పత్తిః. (వంధ్యాత్వం వల్ల, క్రిమిదోషం వల్ల, ఇతర రోగాల వల్ల

సంతానం కలుగదు.) అని చెప్పారు. ఈ భావం వల్లనే మంత్రం మూడు విశేషణాలు గోవుకు ఉపయోగించింది. ఇలా సంతాన హీనతకు కారణాలు ఇచ్చట సూచించబడినాయి.

- శ్రీకృష్ణ యజుర్వేదం - సాయన భాష్యం - 14 పుట

## గృహనిర్మాణం

అథర్వణ వేదంలో గృహ నిర్మాణం సూచించే ఒక సూక్తం ఉంది.

ఇహైవ ధ్రువాం నిమినోమి శాలాం
క్షేమే తిష్ఠాతి ఘృత ముక్షమాణా
తాంత్వాశాలే సర్వ వీరా స్సు వీరా
అరిష్ట వీరా ఉప సంచరేమ

- అథర్వణ - 3 కాం - 3 అ - 12 సూ - 1 మం.

(ఇక్కడే స్థిరమైన ఇంటిని నిర్మిస్తున్నాను. ఇది ఘృతాద్యాహారాన్ని కలిగిస్తూ ఉండాలి. శూరులు, సుగుణవంతులు అయిన సంతానంతో అరిష్టాలు లేకుండా మేమిక్కడ సంచరిస్తాం.)

ధరుణ్యసి శాలే బృహ ఛ్ఛన్దాః పూతిధాన్యా
ఆత్వావత్సోగమే దా కుమార
ఆధేనమః సాయ మా స్పన్దమానాః

- పై గ్రంథం - 3 మంత్రం

(ఓ. గృహమా! నీవు మంచి స్తంభాలు, మంచి పై కప్పు కలదానివి. పురుగు లేని ధాన్యంతో నింపిన నిన్ను మా సంతానం చేరాలి. సాయంత్రాలావిక ఆవులు పాలతో నిన్ను చేరాలి.)

ఋతేన స్థూణా మధిరోహ వంశోగ్రో
విరాజన్నప వృఙ్క్ష్వ శత్రూన్
మాతే రిష న్నుపసత్తారో గృహాణాం
శాలే శతం జీవేమ శరదః సర్వవీరాః

- పై గ్రంథం - 6 మంత్రం

(విరుగని రూపంతో ఓ వెదురూ! నీవు మధ్య స్తంభాన్ని ఎక్కు ఉగ్రుడవై ప్రకాశిస్తూ మా శత్రువులను తరుము. ఓ గృహమా! నీ గదుల్లో నివసించే మేము ఆర్తిని పొందకుండా పుత్ర పౌత్రులతో నూరేళ్ళు జీవించాలి.)

గృహం ఒక విశేష విషయం కాకపోయినా ఈ విషయం పేర్కొనడానికి కారణం అతి ప్రాచీన కాలంలోనే మన సంస్కృతిలో గృహ నిర్మాణం ఉందని చెప్పడం.

## నిరుక్తం

వేదంలో నిరుక్తముంది. పదాల అర్థాన్ని వెల్లడిస్తూ నిర్వచించడం నిరుక్తం. వేదంలో అనేక పదాలు నిర్వచించ బడ్డాయి.

ఉదా :- యదద స్సంప్రయతీ రహావనదతాహతే, తస్మా దానద్యో నామస్థ తావో నామాని సింధవః

(ఓ జలములారా! మీరు ద్యులోకాన్నుండి వెడుతూ మేఘమందు కొట్టబడి నాదం చేశారు కనుక మీకు నదులనే పేరు వచ్చింది. ఓ ప్రవాహోల్లారా! మీకు నిర్వచింపదగిన పేర్లు ఉన్నాయి.)

యత్ప్రేషితా వరుణేన తా శ్శీభగ్ం సమ వల్గత
తదాప్నో దింద్రో వోయతీ స్తస్మా దాపో అమ్మన

(వరుణునిచే ప్రేరేపింపబడిన మీరు శుభం కలిగేలా నాట్యం చేస్తూ ప్రవహిస్తున్నారు. అపుడు మిమ్ము చూడడం కోసం వచ్చి చేరాడింద్రుడు. (ఆప్నోత్=పొందాడు) కనుక అప్నువ్తే=పొందబడతాయి అనే అర్థంలో 'అపః' అనే పేరు పొంది అందరికీ అనుకూలంగా ఉండండి.)

- శ్రీకృష్ణయజుర్వేదం - 5 కాండ. 6 ప్ర. 1 అను. 2,3 వచనలు

ఇలా ఎన్నెన్నో నిర్వచనాలు మనకు వేదంలో కనబడతాయి. కనుక తర్వాత నిర్వచనాలు తెల్పే నిరుక్త శాస్త్రానికి వేదము మూలమని చెప్పాలి.

## వాణిజ్యం

అథర్వ వేదం వాణిజ్యాన్ని పేర్కొంది.

ఇన్ద్ర మహం వణిజం చోదయామి
నన ఏతు పుర ఏతానో అస్తు
నుదన్నరాతిం పరిపన్థినం మృగం
న ఈశానో ధనదా అస్తు మహ్యమ్.

- 3 కాం. 3 అ - 15 సూ - 1 మం.

(వాణిజ్యాన్ని కలిగించే ఇంద్రుని నేను ప్రచోదిస్తున్నాను. ఆయన మా వద్దకు వచ్చి మాకు అగ్రగామి అగుగాక. మా శత్రువులను, దారి అడ్డగించే వారిని, క్రూర మృగాలని తొలిగిస్తూ ఈశ్వరుడై మాకు ధనాన్ని ప్రసాదించు గాక.)

ఇమా మగ్నే శరణిం మీమృషో నో
యమధ్వాన మగామ దూరమ్

శునంనో అస్తు ప్రపణో విక్రయశ్చ
ప్రతిపణః ఫలినం మాకృణోతు

- అథర్వణ - 3 కాం. 3 అ. 15 సూ. 4 మం.

(ఓ అగ్నీ! మా అపరాధాలను క్షమించు. మేము దూరం వెడుతున్నాం. మా క్రయ విక్రయాలు మాకు లాభాన్ని కలిగించేవగు గాక. మేం తిరిగి తెచ్చే ధనం మాకు లాభాన్ని కలిగించాలి.)

కనుక క్రయ విక్రయాలు, దూర వాణిజ్యాలు అథర్వణ వేదంలో ఉన్నాయని స్పష్టం.

పూర్వం పేలపిండిలో నీరు పోసి చిలికి త్రాగేవారు. అది బలకరమయిన పానీయం. దానిని అథర్వణ వేదం పేర్కొంది.

శివాలిస్తే హృదయం తర్పయా
మ్యనమీవో మోది షీష్ఠా సువర్చాః
సవాసినౌ పిబతాం మంథమేత
మశ్వినో రూపం పరిధాయ మాయామ్.

- అథర్వణ - 2 కాం. 5 అ. 29 సూ. 6 మంత్రం

(నీ హృదయానికి సుఖకరములయిన నీటితో తృప్తి కలిగిస్తున్నాము. నీవు రోగరహితుడవై వర్చస్సు కలవాడవై సంతోషించు. కలిసి ఉండే అశ్వినీ దేవతలు మాయరూపంతో ఈ పేలపిండి నీటిని త్రాగుదురు గాక.)

ఈ సక్తు రసం త్రాగడాన్ని సిద్ధాంత కౌముది కూడా పేర్కొంది. 'సక్తూన్ పిబదేవదత్త' (దేవదత్తా! సక్తు రసం త్రాగు) అని అక్కడ ఉదాహరించారు.

- సిద్ధాంత కౌముది, అష్టంది 95 సూత్ర వృత్తి

తేనె కలిపిన పెరుగును మధుపర్కమనే పేరుతో బలవర్ధక పానీయంగా త్రాగేవారు. వివాహంలో దీనిని వరునికి ఇచ్చేవారు. ఇది ఇవ్వడానికి ముందు వరునకు వస్త్రాలిస్తూండడం వల్ల ఆ వస్త్రాలను గూడా మధుపర్కాలని వ్యవహరిస్తున్నారు.

యన్మధునో మధవ్యం పరమ మన్నాద్యం వీర్యమ్
తేనాహం మధునో మధవ్యేన పరమే ణాన్నాద్యేన వీర్యేణ
పరమోన్నాదో మధ వ్యోసాని

- ఏకాగ్నికాండ - 2 ప్ర. 10 అను.

(తేనెతో తీయనిది గొప్పది అయిన ఆహారం వీర్యాన్ని కలిగిస్తుంది. దీనిచేత నేను మంచి ఆహారానికి, మధుపర్కానికి అర్హుణ్ణవుతాను.)

ఇలా వేదాలలో అనేక విజ్ఞాన విషయాలున్నాయి. హిందువుల సంస్కృతికి మూలాలు వేదాలలో లభిస్తాయి.

# వేదంలో సేద్యం

శ్రీకృష్ణ యజుర్వేదంలో ఆహవనీయ చయనం కోసం భూమిని దున్నడం, విత్తనాలు నాటడం మొదలయిన విషయాలను పేర్కొనడం జరిగింది.

మూ : సంవరత్రా దధాతన నిరాహావాన్ కృణోతన. సించామహా అవట
ముద్రిణం వయం విశ్వాహాదస్తమక్షితమ్

- శ్రీకృష్ణ సం. - 4 కాం ; 2 ప్ర. 5 అను. ; 5 వ.

(ఓ కర్షకులారా! నీళ్ళు తోడడానికి చర్మంతో చేసిన తాడు నూతి దగ్గర ఉంచండి. ఎడ్లు నీళ్ళు త్రాగడానికి తొట్టెలను ఏర్పరచండి. నూతుల్లో వేసవిలో కూడా నీరు ఎండిపోకుండా జల బాగా వచ్చేలా లోపలి బురద తొలగించాలి. నూతి గట్టులు పడిపోకుండా ఉండాలి.)

ఈ మంత్రంలో దున్నే సమయంలో ఎడ్లకు దప్పిక తీర్చడానికి ఏర్పాటు చెప్పబడింది. నోరులేని మూగ జీవాలకు మనం తోలిన సమయంలో నీరు త్రాగించడం కాక వాటికి దప్పిక కల్గినపుడు నీరు త్రాగడానికి వీలుగా ఇలాంటి ఏర్పాట్లు చేయడం సముచితం.

మూ : సీరా యుఞ్జన్తి కవయో యుగా వితన్వతే పృథక్ (ఋ గ్రంథం)

(వ్యవసాయ నిపుణులు నాగలిని కట్టుదురు గాక. వాటికి కాడులను విడివిడిగా అమర్చుదురు గాక.)

మూ : శునం నః ఫాలా వికృషన్తు భూమిగ్ం
శునం కీనాశా అభియన్తు వాహాన్
శునం పర్జన్యో మధునా పయోభిః
శునాసీరా శునమస్మాసు ధత్తమ్ – పై గ్రంథం – 6 పన.

(మాకు సుఖం కలిగేలా నాగళ్ళ కొనభాగాలు భూమిని బాగా దున్నాలి. కర్షకులు ఎద్లను సుఖంగా నడిపించాలి. మేఘుడు మధుర రసంతో కూడిన నీటిని వర్షించాలి. వాయువు, ఆదిత్యుడు మాకు సుఖం కలిగించాలి.)

ఇలా వేదం యజ్ఞంలో దున్నే ప్రక్రియను సూచిస్తూ లోకంలో దున్నే ప్రక్రియను గూడా పేర్కొంది.

మూ : యజుషా యునక్తి యజుషా కృషతి వ్యావృత్త్యై
– తై కృష్ణ సం. – కాం. 5 ; ప్ర. 2 ; అను. 5

(యజ్ఞంలో మంత్రంతో నాగలిని కట్టాలి. మంత్రంతోనే దున్నాలి. లౌకికంగా నాగలి కట్టినపుడు, దున్నునపుడు మంత్రాలుండవు. వాటికంటె వీటికి భేదం ఉండడం కోసం యజ్ఞంలో మంత్రాలను వినియోగించాలి.)

మూ : షడ్గవేన కృషతి – తై కృష్ణ సం. – కాం. 5 ; ప్ర. 2 ; అను. 5

(ఆరు ఎద్లను కట్టిన నాగలితో దున్నాలి.)

ఈ నాగలికి మూడు భాగాలుంటాయి. ఒక్కొక్క భాగంలో ఒక్కొక్క కాడి ఉంటుంది. ప్రతి కాడికి 2 ఎద్లు ఉంటాయి.

మూ : [illegible] గవేన – పై గ్రంథం

12 ఎడ్లను కట్టిన నాగలితో గూడా దున్నవచ్చు. దీనికి 6 భాగా లుంటాయి. ప్రతి భాగంలో ఒక కాడి, ప్రతి కాడికి రెండేసి ఎడ్లను కట్టుతారు.

మూ : లాఙ్గలం పవీరవగ్ం సుశేవగ్ం సుమతిత్సరు. ఉదిత్కృషతి

- శ్రీ కృష్ణ సం. - 4 కాం. ; 2 ప్ర. ; 5 అను. ; 6 పన

(వజ్రం వలె అతి తీక్ష్ణమైన ఈ నాగలి పెద్ద మట్టిబెడ్డలు పైకి వచ్చేలా దున్నాలి. నాగలి బాగా పదునుగా ఉంది కనుక దీనివల్ల కర్షకులకు ప్రయాస ఉండదు. దీనిని కర్షకులు బాగుందని ప్రశంసిస్తారు. భూమి ఎత్తువల్లాలుగా ఉండడం చేత ఈ నాగలి గమనం మధ్యలో విచ్ఛేదాన్ని పొందుతోంది.)

వేదంలో 14 రకాల ధాన్యాల ప్రసంగం వుంది.

మూ : చతుర్దశభి ర్వపతి సప్తగ్రామ్యా ఓషధయ స్సప్తారణ్యా ఉభయీషా మవరుద్ధ్యై - శ్రీ కృష్ణ సం. - 5 కాం. ; 2 ప్ర. ; 5 అను

(పదునాలుగు మంత్రాలతో విత్తనాలు నాటాలి. గ్రామాల్లో దొరికే ధాన్యాలు ఏడు. అడవులలో దొరికే ధాన్యాలు ఏడు. ఈ రెండు రకాల ధాన్యాలను పొందడానికి 14 మంత్రాలను వినియోగించాలి.)

నువ్వులు, మినుములు, వరి, యవలు, కొఱ్ఱలు, చిఱువడ్లు, గోధుమలు గ్రామాల దగ్గర పండించే ధాన్యాలు, వెదురు బియ్యం, చామలు, వెన్వరి ధాన్యం, కారునువ్వులు, అడవి గోధుమలు, మర్కటకాలు, గార్ముతాలు, అడవి ధాన్యాలు.

దున్నే పద్ధతిని కల్ప సూత్ర మిల్లా పేర్కొంది.

"పురస్తాచ్ఛిరోధికృషతి కామం కామదుఘేధుక్ష్వేతి ప్రదక్షిణ మావర్తయన్ తిస్రస్తిస్ర స్సీతా స్సంహితాః కృషతి మధ్యే సంభిన్నా భవన్తి దక్షిణా త్ప్రక్షా దుత్తరస్మాత్ దక్షిణాయై శ్రోణే రుత్తర మంసముత్తరాయై దక్షిణమ్"

('కామం కామదుఘేధుక్ష్వ' అనే మంత్రంతో తోక భాగం నుండి శిరో భాగం వరకు ప్రదక్షిణంగా తిరుగుతూ మూడు మూడు నాగేటి చాళ్ళు కలిగేలా దున్నాలి. ఈ చాళ్ళు దగ్గర దగ్గరగా ఉండాలి. ఈ చాళ్ళు మధ్యలో కలుస్తాయి. దక్షిణ పక్షం నుండి ఉత్తరం వైపు దక్షిణ శ్రోణి నుండి ఉత్తరాంసం వరకు దున్నాలి.)

దున్నవలసిన భూభాగాన్ని ఒక పక్షిలా భావించి దున్నే రీతి చెప్పారు. దాని తోక భాగం నుండి శిరోభాగం వైపు దున్నాలి. దక్షిణం రెక్క నుండి ఉత్తరం రెక్క వరకు దున్నాలి. శ్రోణి అంటే పిఱుదు. అంసం అంటే భుజ శిరస్సు (మూపు). దక్షిణం పిరుదు నుండి ఉత్తర భుజశిరస్సు వరకు, ఉత్తరం పిఱుదు నుండి దక్షిణ భుజ శిరస్సు వరకు దున్నాలి. ఈ పద్ధతిని సంగ్రహంగా వేదం ఇలా సూచించింది.

మూ : తిస్రః స్తిస్రః స్సీతాః కృషతి (తోక నుండి శిరస్సు వరకు, దక్షిణం రెక్క నుండి ఉత్తరం రెక్క వరకు, దక్షిణం పిఱుదు నుండి ఉత్తరం మూపు వరకు, ఉత్తరం పిఱుదు నుండి, దక్షిణం మూపు వరకు మూడు మూడు నాగేటి చాళ్ళను దున్నాలి. ఇలా మొత్తం 12 చాళ్ళు అవుతాయి.) — శ్రీ కృష్ణ సం. - కాం. 5 ; ప్ర. 2 ; అను. 5

ఇలా దున్ని విత్తనాలు నాటుతారు. అపుడు చెప్పే మంత్రాలలో ఓషధుల్ని మూలికల్ని వినియోగించి వైద్యం చేయడం సూచించబడింది.

మూ : యదోషధయ స్సంగచ్ఛంతే రాజాన స్సమితావివ. విప్రస్స ఉచ్యతే భిషక్ రక్షోహామీవ చాతనః

- సం. - కాం. 4 ; ప్ర. 2 ; అను. ; పన. 2

(రాజులు యుద్ధంలో శత్రువులను జయించడం కోసం కలిసినట్లు ఓషధులు పొలంలో ఫలమివ్వడం కోసం కలుస్తున్నాయి. వీటి రసం, వీర్యం, ప్రభావం ఎరిగిన పురుషుణ్ణి భిషక్ అంటారు. ఇతడు పండిన ఓషధులతో పురోడాశాదులను తయారుచేసి రాక్షసుల వల్ల కలిగే ఉపద్రవ రూప మయిన రోగాలను తొలగిస్తాడు. ఓషధులతో పథ్యం ఏర్పరచి, దాని ద్వారా రోగాలను నాశం చేస్తాడు.)

ఇక్కడ ఓషధుల వల్ల రోగాలను నాశం చేయడం, పథ్యం ద్వారా రోగనాశం పేర్కొనబడ్డాయి. ఏ రోగానికి ఏది పథ్యమో ఏది అపథ్యమో ఆయుర్వేదం బాగా విస్తరించింది.

మూ : యస్తే యక్ష్మం విబాధధ్వా ఉగ్రో మధ్యమశీరివ
సాకం యక్ష్మ ప్రపత శ్యేనేన కికిదీవినా
సాకం వాతస్య ధ్రాజ్యా సాకం నశ్య నిహాకయా

- సం. - కాం. 4 ; ప్ర. 2 ; అను. 6; పన. 4

(ఏ శరీరాన్ని ఆక్రమించిన ఓషధులు రసరూపంలో ప్రతి పర్వలో ప్రవేశించి ఏ రోగాన్ని విశేషంగా నాశం చేయుగాక. పక్షపాతం లేని రాజు దుష్టులను కఠినంగా శిక్షించినట్లు ఓషధులు రోగాలను నశింప జేయాలి. కంఠంలో శ్లేష్మం ఉండడం వల్ల కి, కి అనే శబ్దం కలిగించే రోగం కికి దీవి. వేగవతీ తీవ్రతరంగా ఉండే పిత్తం వల్ల కలిగే రోగం

శ్వానం. వీటితో గూడిన రాజయక్ష్మ రోగం నశించాలి. 'బాధతో చచ్చిపోతున్నాను. అయ్యో కష్టం' అని ఏడ్పించే రోగం విపాశ. దీనితో గూడిన రాజయక్ష్మ రోగం నశించాలి.

మా : మావో రిషత్ఖనితా యస్మై చాహం ఖనామి వః
ద్విపచ్చతుష్ప దస్మాకం సర్వ మస్త్వనాతురమ్

(ఓషధులారా! చికిత్స కోసం మీ మూలాల్ని త్రవ్వేవారు నశించ కూడదు. ఏ రోగికి వైద్యం చేయడం కోసం నేను త్రవ్వుతున్నానో ఆ రోగి కూడా నశించకూడదు. మాకు సంబంధించిన ద్విపాదజీవులు (మానవులు) చతుష్పాదజీవులు (పశువులు), రోగం లేనివారు కావాలి. (ఋగ్వేదం)

పై మంత్రాల వల్ల వేదంలో సేద్యం, 14 రకాలయిన ధాన్యాలను పండించడం, ప్రేక్షణ, ఓషధులను రోగనివృత్తికి వినియోగించడం, 12 ఎద్దులు, 6 కాడులు ఉండే పెద్ద నాగళ్ళ వినియోగం ఉన్నాయని స్పష్టమవుతోంది.

# యజుర్వేదంలో ఎక్కాలు

శ్రీకృష్ణ యజుర్వేదంలో అశ్వమేధ ప్రకరణంలో 7వ అష్టకంలో 2వ ప్రపాఠకంలో 11వ అనువాకం నుండి పది అనువాకాలలో సంఖ్యేయ వాచక పదాలతో హోమ మంత్రాలున్నాయి. వీటిలో విశిష్ట పద్ధతిలో గణిత శాస్త్రంలోని ఎక్కాలు కనబడతాయి. వీటిలో బేసి అంకెల మంత్రాలతో అశ్వహోమాలు, సరి అంకెల మంత్రాలతో అన్నహోమాలు చేయాలి. తేనె, బియ్యం, అటుకులు, పేలాలు, కరంబాలు, ధానాలు (వేపుడు బియ్యం) పేలపిండి మసూస్యాలు ప్రియఙ్గు (కొర్రలు) తండులాలు హోమం చేస్తారు.

మొదట 11వ అనువాకంలో 'ఏకస్మై స్వాహా ద్వాభ్యాగం స్వాహా త్రిభ్య స్వాహా' అని వరుసగా 19 సంఖ్యేయాల వరకు చెప్పి 29, 39, 49, 59, 69 79, 89, 99, 100 సర్వం అనే సంఖ్యేయాలు స్వాహాంతంగా పేర్కొనబడ్డాయి. (తైత్తిరీయ సంహిత - 7 అ - 2 ప్రపా - 11 అనువాకాలు). సంస్కృతంలో ఏకాన్నచత్వారింశత్=39, నవ చత్వారింశత్=49 అనే రెండు వ్యవహారాలున్నాయి. అంటే ఒకటి తక్కువ ముప్పై, ఇరవై తొమ్మిది అనే రెండు రకాలుగా వ్యవహరించవచ్చునన్నమాట. 'ఏకోన వింశతి' వంటి రీతిలో ఇప్పుడు గూడా వ్యవహరిస్తున్నాం. ఏకాన్న వింశతి, ఏకోన వింశతి అనే రెండు పదాలకు అర్థం ఒక్కటైనా పద నిర్మాణంలో తేడా ఉంది. ఏక+ఊన

వింశతి=ఏకోనవింశతిః, ఏకాత్+న వింశతిః=ఏకాన్నవింశతిః. ఈ అనువాకంలో సరి, బేసి సంఖ్యేయాల పదాలు పేర్కొనబడ్డాయి.

సంఖ్యా వాచకం సంఖ్యను, సంఖ్యా విశిష్టమయిన వస్తువును గూడా తెల్పుతుంది. అశ్వమేధ ప్రకరణానుగుణంగా ఏకవాచకం ప్రజాపతిని తెలుపుతుందని బ్రాహ్మణం చెబుతోంది. "ఏకస్మై స్వాహేత్యాహ. ప్రజాపతి ర్వా ఏకః తమేవాప్నోతి" ఏకరూపుడైన ప్రజాపతికి ఆ ఆహుతి సమర్పించ బడిందన్నమాట. ఇలాగే రెండు మొదలయిన సంఖ్యా విశిష్ట వస్తువులు గూడా సర్వాత్ముడయిన ప్రజాపతిలో అంతర్భాగాలు కనుక వాని నుద్దేశించి 'ద్వాభ్యాగ్ం స్వాహా' మొదలయిన సంఖ్యేయ మంత్రాలతో హోమం చేయాలని సాయణాచార్యుల వారు తెల్పారు.

'వేదే వేదే పఞ్చకల్పా భవంతి' అని ఋషి వాక్యం. ఆ కల్పాలేవో పరిశోధించాలి. వేదంలో గణిత విద్య ఉందని శ్రీ దయానంద స్వామివారు తెలిపారు.

వేద గణితం అనే గ్రంథాన్ని జగద్గురు శ్రీ భారతీ కృష్ణతీర్థస్వామివారు వ్రాశారు. అది లండన్‌లో కూడా అధ్యాపనం చెయ్యబడుతోంది. కనుక కొన్ని వేదమంత్రాలకు గణితపరమయిన అర్థం ఉండే అవకాశం ఉంది. అంటే గణిత శాస్త్రానుగుణంగా ఈ మంత్రాలను వ్యాఖ్యానించవచ్చు. వీటిని కేవలం సంఖ్యేయ వాచకాలుగా మాత్రమే కాక సంఖ్యావాచకాలుగా గూడా పరిగణించ వచ్చుని 'చతుస్సంఖ్యామారభ్య చతురుత్తరాణాం సమసంఖ్యానాం సంఘమాహ' (నాల్గవ సంఖ్య మొదలుకొని ) ఆపైన ఉన్న సమ సంఖ్యల సంఘాన్ని చెప్పారు.) అని శ్రీ సాయణాచార్యుల వాక్యం తెలుపుతోంది. (7 కాండ. 2 ప్రపా. 15 అనువాక భాష్యం).

12 వ అనువాకంలో 'ఏకస్మై స్వాహా త్రిభ్య స్వాహా పఞ్చభ్య స్వాహా... అని బేసి సంఖ్యేయాలు 19 వరకు పేర్కొని తరువాత పూర్వం లాగే 29, 39, 49, 59, 69, 79, 89, 99, 100 సర్వం అనే సంఖ్యేయాలు పేర్కొన బడ్డాయి. బేసి కాకపోయినా శతాన్ని పేర్కొనడం విశేషం.

13 వ అనువాకంలో 'ద్వాభ్యాగం స్వాహా చతుర్భ్య స్వాహా' అని 2, 4, 6, 8, 10, 12, 14, 16, 18, 20 .... 98, 100 సర్వం అనే సంఖ్యలు పేర్కొన బడ్డాయి. 2 నుండి 2 కలుపుకుంటూ లెక్కిస్తాంటే 2వ ఎక్కం యొక్క 3వ విలువ పంక్తి వస్తుంది. ఇపుడు అర్థం 20 పంక్తుల వరకే ఎక్కాలు వ్రాస్తున్నాం. ఈ మంత్ర భాగంలో 20 వరకు స్పష్టంగా పేర్కొని మధ్య భాగం ఇలాగే చేసుకోండనే సూచనతో 100 వరకు ఆ ఎక్కాన్ని సూచించడం విశేషం. శతం తరువాత సర్వవాచకం పేర్కొనడం వల్ల శతాది సంఖ్యలను అనంత వాచకాలుగా నిఘంటువులు పేర్కొనడం జరిగి ఉండవచ్చు.

14 వ అనువాకంలో త్రిభ్య స్వాహా, పఞ్చభ్య స్వాహా అని మొదలుపెట్టి 3, 5, 7, 9, 11, 13, 15, 17, 19 వరకు పేర్కొని, తరువాత 29, 39, 49, 59, 69, 79, 89, 99, 100 సర్వం పేర్కొన్నారు.

15 వ అనువాకంలో 'చతుర్భ్య స్వాహాష్టాభ్య స్వాహా' అని ప్రారంభించి 4, 8, 12, 16, 20 ..... 96, 100 సర్వం అనే సంఖ్యేయాలు పేర్కొన్నారు. అంటే 4 ను కలుపుతూ 24, 28, 32 మొదలయినవి 92 వరకు ఏర్పరచుకోవాలన్నమాట. ఇది 4వ ఎక్కానికి 3వ విలువ పంక్తి.

16 వ అనువాకంలో 'పఞ్చభ్య స్వాహా దశభ్య స్వాహా...' అని ఆరంభించి 5, 10, 15, 20, .... 95, 100 సర్వం అనే సంఖ్యలను

పేర్కొన్నారు. ఇక్కడ కూడా 20 నుండి 5 కలుపుకుంటూ 90 వరకు సంఖ్యలు నేర్పరచుకోవాలన్నమాట. ఇది 5 వ ఎక్కానికి సరిగా 3వ విలువ పంక్తి.

17 వ అనువాకంలో 'దశభ్యః స్వాహా వింశత్యై స్వాహా ....' అని ఆరంభించి 10, 20, 30, 40, 50, 60, 70, 80, 90, 100 సర్వం పేర్కొన్నారు. నేటి 10వ ఎక్కానికి 3 వ పంక్తి సగం వరకు దీనిలో ఇవ్వటం జరిగిందన్నమాట.

18 వ అనువాకంలో 'వింశత్యై స్వాహా...' అని మొదలుపెట్టి 20, 40, 60, 80, 100 సర్వం పేర్కొనడం జరిగింది. ఇది 20 వ ఎక్కానికి మూడవ పంక్తి కాని 4వ వంతు మాత్రమే ఇచ్చారు.

19 వ అనువాకంలో 'పఞ్చాశతే స్వాహా' అని ఆరంభించి 50, 100, 200, 300, 400, 500, 600, 700, 800, 900, 1000 సర్వము పేర్కొనడం జరిగింది. దీనిలో మొదటి 50 తప్పిస్తే మూడవ ఎక్కానికి 3వ విలువ పంక్తి సగం ఇచ్చారన్న మాట.

20 వ అనువాకంలో 'శతాయ స్వాహా, సహస్రాయ స్వాహా' అని ఆరంభించి శతం (100) సహస్రం (1000) అయుతం (10000) నియుతం (లక్ష) ప్రయుతం (10 లక్షలు) అర్బుదం (కోటి) న్యర్బుదం (10 కోట్లు) సముద్రం (100 కోట్లు) అంతం (10 వేల కోట్లు) అనే సంఖ్యలు పేర్కొనబడ్డాయి.

బ్రహ్మ ఆయుష్షు పరమని లోకోక్తి కూడా ఉంది. పరమంలో అర్థం-సగం పరార్ధం - అంటే పరమం=2 లక్షల కోట్లు అని అర్థం వస్తుంది. సాయణాచార్యుల వారు 'పరార్ధం బ్రహ్మణః ఆయుషోర్ధః' అన్నారు

మానుష సంవత్సరాణాం అవధిభూతా చరమ సంఖ్యా. పరార్ధస్యద్వైగుణ్యే సతి పరార్ధ ద్వయ మిత్యేవ వ్యవహరన్తి. (పరార్ధం బ్రహ్మ ఆయుర్దాయంలో సగం. ఇది ఆవృత్తిని పొందే మానవ సంఖ్యా వాచకాలకు హద్దైన చివరి సంఖ్య. రెండు పరార్ధాలను పరార్ధ ద్వయమనే వ్యవహరిస్తారు.) అని చెప్పారు. (పై గ్రంథ భాష్యం)

వేదంలో ఎక్కాలలోని మూడవ నిలువు పంక్తి 20 సంఖ్య వచ్చే వరకు ఇవ్వగా వాడుకలో 20 పంక్తులు ఒక ఎక్కంగా గుర్తించారు. వేదంలో ఇరవైకి వందకు నడుమ ఉన్న సంఖ్యలను క్లిప్తి చేశారు. కాని వాడుకలో 20 పంక్తులు ఎక్కంగా నియతం చేయడం వల్ల చిన్న ఎక్కాలలో 100 లోపు సంఖ్యలు, పెద్ద ఎక్కాలలో 100 కి మించిన సంఖ్యలు గూడా వస్తాయి. ఉదా :- 4 వ ఎక్కం 80 తో సమాప్తమయితే 6 వ ఎక్కం 120 తో సమాప్తమవుతుంది. 5 వ ఎక్కం మాత్రం వేదంలో లోకంలో సమానంగా ఉంటుంది.

ఈ ఎక్కాల సంప్రదాయం ప్రాకృతంలో గూడా ఉంది.

'ఎక్కన వర్గో ఎక్కా, బియ్యా సవర్గోదారి' అని ప్రాకృతంలో ఉండేదని తెలుస్తోంది. (సమగ్రాంధ్ర సాహిత్యం - 1 సం. 143 పుట) అదే వాడుకలో ఉన్నందువల్ల ప్రాచీన భారతీయుల సంస్కృతి కొంత అవగత మవుతుంది. సామాన్యులకు లక్ష కోట్ల సంఖ్య అవసరం కాదు గదా!

అయితే తరువాత వాడుకలో ఇంకా సంఖ్యావాచకాలవసరం కావడం వల్ల కోటికి పరార్ధానికి నడుమ మరికొన్ని సంఖ్యలు చేరాయి. దీనివల్ల సంస్కృతంలో సంఖ్యావాచక విస్తృతి చాలా అధికమయింది. శ్రీమద్రామాయణం, మహాభారతం, వాచస్పత్యం మొదలయిన నిఘంటువుల

అనేక సంఖ్యావాచకాలను పేర్కొన్నాయి. శ్రీమద్రామాయణంలో అర్బుదం, న్యర్బుదం, శంఖం, మహాశంఖం, బృందం, మహాబృందం, పద్మం, మహాపద్మం, ఖర్వం, మహాఖర్వం, సముద్రం, ఓఘం, మహౌఘం అనే సంఖ్యా వాచకాలు లభిస్తాయి. 1 కి ప్రక్కన 60 సున్నాలు చేరిస్తే మహౌఘ మవుతుంది. (శ్రీమద్రామాయణం - యుద్ధకాండ 28 సర్గ). ఇలా తరువాత ఏర్పడిన సంఖ్యా వాచక విస్తృతికి శ్రీకృష్ణయజుర్వేదం దారి చూపిందని చెప్పవచ్చు.

# వేదాలలో స్త్రీలు

వేదాలలో స్త్రీలకు ప్రాధాన్యం లేదని, వారిని లోక నాయికలుగా గౌరవించ లేదని, సహగమనం పేరుతో వారిని బలవంతంగా చంపేసే వారని వింటూంటాం. ప్రస్తుతం స్త్రీవాద కవిత్వ భావాలుధృతంగా ఉన్న కాలంలో వేదాలలో స్త్రీ స్థానాన్ని తెలుసుకోవడం చాలా అవసరం.

నిజానికి వేదాలు దేవతా స్తోత్రాలు, దేవతా యజ్ఞాలు ప్రధానంగా కలిగినవి కనుక వీటిలో స్త్రీల స్థానం అంటూ వివరంగా ఉండే అవకాశం లేదు. అలాగే కర్మ సంబంధం లేకుండా పురుషుల గురించి కూడా వాటిలో తక్కువగానే ఉంటుంది. అయినా దేవతలలో గూడా స్త్రీ లుంటారు. కనుక వారిని గురించి, వివాహాది ధార్మిక ప్రక్రియలలో స్త్రీల గురించి కొంత తెలిసే అవకాశం ఉన్నది గదా! ఆ విషయాలు పరిశీలిద్దాం.

ఋగ్వేదంలో ఉన్న స్త్రీ దేవతలలో ఉషాదేవి ప్రధానురాలు. ఆ తల్లి 20 సూక్తాలలో స్తుతించబడింది. ఉష తేజస్విని. ఆమె నభోదేవి కుమార్తె. రాత్రి దేవికి సోదరి. సూర్యుని వల్లభ. అరుణ తేజస్సుతో ప్రకాశిస్తోంది. యువతి వెంట వెళ్ళే యువకునిలా సూర్య భగవానుడామె ననుసరిస్తాడు. ఆమె ఎల్లరకూ ఆత్మ, ప్రాణము. ఆమె ఎల్లప్పుడూ ప్రకాశిస్తున్నదై మునుపటి తనాదిక స్వస్వరూపము వదలదు. ఆమె ఋక్షు కిరణాదికాన్ని పొందుతోంటుంది. ఆమె

ప్రాణులను మేల్కొల్పుతుంది. ఉషోదేవి అమృత సంభరణాలను ఇలాగే ప్రేరేపిస్తుంది.

ఉషాదేవి త్రికాల బాధ్యత్వాన్ని ఈ క్రింది ఋక్కు చెబుతుంది.

ఈయుష్టేయే పూర్వతరా మపశ్యన్ వ్యుచ్ఛన్తీముషసంమర్త్యాసః
అస్మాభి రూను ప్రతి చక్ష్యాభూదో తే యంతి యే అపరీషు పశ్యాన్

(ఋ 1-113-11)

మర్త్యాసః = మరణ ధర్మాణో మనుష్యాః

వ్యుచ్ఛన్తీం = వివాసయన్తీం, పూర్వతరాం = అతిశయేన పూర్వాం విభాతృస్థామపశ్యన్ = దృష్టవన్తః తే మనుష్యాః

ఈయుః = గతాః, తథా అస్మాభిరపిను = ఇదానీం

ప్రతిచక్ష్యా = ప్రత్యక్షేణ ద్రష్టవ్యాయాభూత్

తథాపరీషు = భావినీషు రాత్రిషు యే మనుష్యా ఏతా ముషసం,

పశ్యాన్ = పశ్యన్తి, తే అపి = తేఏవ, యన్తి ఆగచ్ఛన్త్యేవ, కాలత్రయే వ్యాప్త్వా వర్తత ఇత్యర్థః.

(అతి ప్రాచీనులైన ఉషోదేవిని గతించిన మానవులు చూశారు. ఇపుడు మనం చూస్తున్నాం. భావిలోవారు గూడ ఉషను చూస్తారు.)

ఋక్ యజుస్సంహితలు దర్శించిన వారిలో బ్రహ్మవాదినులయిన స్త్రీలు కూడా ఉన్నారు. ఇది స్త్రీలకు వేదాలలో గల ఉన్నత స్థానానికి గుర్తుగా చెప్పవచ్చు.

[illegible] [illegible] [illegible], [illegible] [illegible] [illegible] [illegible], [illegible] [illegible] [illegible], [illegible], [illegible], [illegible] [illegible], [illegible],

జయ, ప్రాదుర్లాక్షి, భరద్వాజ పుత్రి, దమ్యాక్షి, లౌగాక్షి, వసుశ్రుత, వారుణి, విదర్భ, విశ్వవార, వృష, మనీతి, అసురి, హైమ, శిరింబిత మొదలయిన భాగ్యవతులు బ్రహ్మవాదినులు.

రుద్రదేవునికి అంబిక అనే చెల్లెలు కూడా ఉంది.

'ఏషతే రుద్ర భాగస్సహ స్వస్రాంబికయా తం జుషస్వ' అనే మంత్రంలో ఈ విషయం ఉంది. (శుక్ల. 3-57)

అదితి దేవమాత. ఆ తల్లి ప్రశంస కమనీయంగా ఉంది.

మం. మహీమూషు మాతరం సువ్రతానా మృతస్య పత్నీ మవసే హువేమ
తువిక్షత్రా మజరన్తీ మురూచీగం సుశర్మాణ మదితిగం సుప్రణీతిమ్
(21-5 శు.య.)

మాతరం = నిర్మాత్రీం సాధు వ్రతానామ్

ఋతస్య = యజ్ఞస్య, పత్నీం = జాయాం పాలయిత్రీం

అవసే = రక్షణాయ, తర్పణాయవా

హువేమ = ఆహ్వయామ

తువిక్షత్రాం = బహురక్షణాం, బహుక్షత్రాణాం వా

అజరన్తీం = జరా రహితాం, ఉరూచీం = బహువ్యంజనాం

సుశర్మాణం = కల్యాణాశ్రయాం, సాధుసఖ్యాం

అదితిం = అదీనాం, సుప్రణీతిం = సుప్రణేత్రీం

(మంచి వ్రతాల నేర్పరచేది, యజ్ఞాన్ని రక్షించేది, పలు గాయాలను మాన్పేది, ముసలితనం లేనిది, ఎన్నో అలంకారాలను ధరించింది, శుభాలను

నెలవైనదీ, మంచి స్నేహం కలదీ, దైన్యం లేనిదీ, మంచి నాయకురాలూ అయిన అదితిని రక్షణం కోసం ఆహ్వానిస్తున్నాం.)

ఉషాదేవతల స్తోత్రములు మనకు సామ వేదంలో కనబడతాయి.

మం. ఏతా ఉత్యా ఉషసః కేతుమ క్రత పూర్వే అర్ధే
రజసో భానుమంజతే
నిష్కృణ్వానా ఆయుధానీవ ధృష్ణవః
ప్రతిగావోరుషీర్యన్తి మాతరః

(తేజస్వినులయిన ఉషాదేవతలు తూర్పున సగభాగం ప్రకాశంతో నింపుతారు. యోధులు ఆయుధాలకు పదును పెట్టి సంస్కారం చేసినట్లుగా తమ కాంతి ద్వారా ప్రపంచానికి ఒక శోభను కలిగిస్తున్న ఈ ఉషఃకాల దేవతలు మమ్మల్ని రక్షించాలి.)

మం. ఉదపప్తన్నరుణా భానవో వృథా స్వాయుజో అరుషీర్గా అయుక్షత
అక్రన్నుషాసో వయునాని పూర్వథా రుశన్తం భాను మరుషీ రశిశ్రయుః

(ప్రకాశంతో కూడిన అరుణ వర్ణం కలిగిన ఉషా దేవతలు ఉదయిస్తున్నారు. ఆ దేవతలు కిరణ రూప రథాన్ని అధిష్ఠించి జీవులందర్నీ జ్ఞానవంతుల్ని చేస్తున్నారు. ఈ ఉషా దేవతలు సూర్యుని సేవిస్తున్నారు.)

మం. అర్చన్తి నారీరపసోన విష్టిభిః సమానేన యోజనేనా పరావతః
ఇషం వహన్తీః సుకృతే సుదానవే విశ్వేదహ యజమానాయ సున్వతే

(ఉత్తమ కర్మ, శ్రద్ధాదానం చేసే యజమానికి అన్నాన్ని ప్రసాదిస్తూ ప్రేరణాన్ని కలిగించే ఉషాదేవి తన తేజస్సుచే వ్యాపించి ఉంది.)

ఇలా ఉషా దేవత స్తుతి చాలా చోట్ల ఉంది.

సకల ద్విజ ప్రసిద్ధమూ, బహు మహిమోపేతము అయిన గాయత్రి మంత్రానికి అధిష్ఠాత్రి పరబ్రహ్మ మహిషి. ఆ మంత్ర మహాత్మ్యాన్ని మనుస్మృతి ఇలా పేర్కొంది.

శ్లో. త్రిభ్య ఏవతు వేదేభ్యః పాదం పాదమదూదుహత్
తదిత్యృచోస్యా స్సావిత్ర్యాః పరమేష్ఠీ ప్రజాపతిః
ఏతదక్షర మేతాంచ జపన్ వ్యాహృతి పూర్వికాం
సంధ్యయోర్వేద విద్విప్రో వేద పుణ్యేన యుజ్యతే
యో ధీతే హన్య హన్యేతాం త్రీణి వర్షాణ్య తంద్రితః
స బ్రహ్మపద మభ్యేత్య వాయుభూతః ఖమూర్తిమాన్

ప్రజాపతి మూడు వేదాల నుండి సారముగా మూడు పాదాల గాయత్రి స్వీకరించారు. వేద విదుడు వ్యాహృతి పూర్వకంగా ప్రణవాన్ని గాయత్రిని సంధ్యాకాలాల్లో జపిస్తే వేద పుణ్యాన్ని పొందుతాడు. ఎవరు దీనిని 3 సంవత్సరాలు ప్రతిదినం జపిస్తారో వారు వాయువువలె కామచారులై బ్రహ్మరూప లగుచున్నారు. పరబ్రహ్మను పొందుచున్నారు.)

అంత గొప్పది సావిత్రీ మంత్రము.

ఋగ్వేదంలో రాత్రి సూక్తాన్ని భరద్వాజ సుత దర్శించినది ఒక మతం. దుస్స్వప్నం కనబడినపుడు ఉపవాసం ఉండి పాయసంతో ఈ రాత్రి సూక్తం హోమం చేయాలని కల్పం చెబుతుంది.

రాత్రీ వ్యఖ్యదాయతీ పురుత్రా దేవ్య క్షభిః. విశ్వా అధి శ్రియోఽధిత

అయతీ = ఆగచ్ఛన్తీ, అక్షభిః = అక్షిస్థానీయైః, ప్రకాశమానైర్నక్షత్రైః, అక్షభి రంజకైస్తేజోభిః, పురుత్రా=బహుషు దేశేషు, దేవీ=దేవన శీలా, రాత్రీయం=రాత్రి దేవతా, వ్యఖ్యత్=వివష్టే, విశేషేణ పశ్యతి, అధినైషా విశ్వాః సర్వాః, శ్రియః = శోభాః, అధ్యధిత = అధిధారయతి

(క్రీడించే శీలం గల ఈ రాత్రి దేవి కంటి వంటి నక్షత్రాలతో, కంటికి రంజింపజేసే తేజస్సులతో విశేషంగా దర్శిస్తోంది. ఆమె ఎన్నో శోభలతో ఉంది.) అని ఈ రాత్రి దేవత స్తుతి సాగింది.

చండీ సప్తశతి పారాయణం చేసేవారు మొదట రాత్రి సూక్తం పారాయణం చేస్తారు.

శుక్లయజుర్వేదంలో సరస్వతీ స్తుతి బాగుంది.

మం. చోదయిత్రీ సూనృతానాం చేతన్తీ సుమతీనాం, యజ్ఞం దధే సరస్వతీ

(ప్రియ వాక్యాలను ప్రేరేపించేది, మంచి బుద్ధులను కలిగించేది కృత్యమును ఎరిగిన సరస్వతి యీ యజ్ఞాన్ని ధరిస్తోంది.)

మం. పావీరవీ కన్యా చిత్రాయుః సరస్వతీ వీరపత్నీ ధియం ధాత్,
గ్నాభి రచ్ఛిద్రం శరణం సజోషా
దురాధర్షం గృణతే శర్మయంసత్

పావీరవీ=రక్షించే వీరులను పుట్టిస్తుంది, కన్యా=కమనీయ, చిత్రాయుః= విచిత్ర జీవనం కలది, వీరపత్నీ=వీరులను పాలిస్తుంది. గ్నాభిః = ఛందోభిర్యుక్తా, సజోషా = యజమానునితో సమాన ప్రీతి కలదై, గృణతే = స్తుతించు యజమానునికి, శర్మయంసత్ = సుఖమివ్వుగాక

(రక్షించే వీరులను జనింపజేసేది, కమనీయమైనది, విచిత్ర జీవనము కలది, వీరులను పాలించేది, యజమానునితో సమాన ప్రీతి కలది, ఛందస్సులతో కూడినదై అయిన సరస్వతి తనను స్తుతించే యజమానునికి సుఖం ఇచ్చుగాక.)

## వేదాలలో స్త్రీలు - ఉపనిషత్తులు

ఉపాసన ప్రధానంగా గలిగిన ఉపనిషత్తులలో స్త్రీ దేవతా మూర్తులకు గూడా మహోన్నత స్థానం ఉంది.

“తద్బ్రహ్మ సత్తా సామాన్యం సీతా తత్త్వ ముపాస్మహే” అని

(ఆ సీతా తత్త్వం సకల జీవులలో ఉండే బ్రహ్మసత్త. ఆమె నుపాసిస్తున్నాము.) సీతోపనిషత్తులో సీతామాతను బ్రహ్మసత్తగానే చెప్పారు. సీత మూల ప్రకృతి. ఆమె ప్రణవానికి ప్రకృతి.

“శ్రీరామ సాన్నిధ్య వశాత్ జగదానంద కారిణీ
ఉత్పత్తి స్థితి సంహార కారిణీ సర్వదేహినాం
సీతా భగవతీ జ్ఞేయా మూల ప్రకృతి సంజ్ఞితా”

“సా సర్వవేదమయీ, సర్వదేవమయీ, సర్వలోకమయీ, సర్వకీర్తిమయీ, సర్వధర్మమయీ, సర్వాధార కార్యకారణమయీ మహాలక్ష్మీః”

(సీత శ్రీరాముని సాన్నిధ్యం వల్ల జగత్తుకానందం కలిగిస్తుంది. శరీర ధారులందరికీ సృష్టి, స్థితి, ప్రళయాలను కలిగిస్తుంది. ఆ సీతా భగవతే మూల ప్రకృతి అనే పేరుగలదని తెలుసుకోవాలి.

ఆమెయే సర్వవేదమయి, సర్వదేవమయి, సర్వలోకమయి, సర్వకీర్తిమయి, సర్వధర్మమయి, అన్నిటికీ ఆధారం, సృష్టిన సకల వస్తువులకు కారణమయిన మూలప్రకృతి ఆమెయే. సీతయే మహాలక్ష్మి.)

త్రిపురాతాపిన్యుపనిషత్తులో

"సవితా ప్రాణిన స్సూతే శక్తిస్సూతే త్రిపురా శక్తి రా ద్యేయం
త్రిపురా పరమేశ్వరీ మహాకుండలినీ దేవీ"

(సవిత ప్రాణులను కంటుంది. శక్తి కంటుంది. కనుక గాయత్రీ మంత్ర దేవత ఆద్య అయిన త్రిపురా శక్తి. త్రిపురా పరమేశ్వరి. మహాకుండలినీ దేవి.) అని ప్రసవ ధర్మము స్త్రీ లక్షణము కనుక గాయత్రిలోని 'సవిత' అంటే త్రిపురా శక్తి అని వ్యాఖ్యానించడం జరిగింది. దాని కనుగుణంగానే గాయత్రీ మంత్రాధిష్ఠాత్రిగా స్త్రీ మూర్తిని స్మార్తులు ధ్యానం చేస్తున్నారు. తాంత్రిక సంధ్యావందనంలో శాక్తేయులు సవితృ మండలంలో దేవీ మూర్తిని ధ్యానిస్తున్నారు.

శ్రీ దేవ్యుపనిషత్తులో ఆ తల్లే తన తత్త్వం వెల్లడిస్తున్నది.

అహం బ్రహ్మ స్వరూపిణీ, మత్తః ప్రకృతి పురుషాత్మకం జగత్, ....
అహం బ్రహ్మా బ్రహ్మణీ వేదితవ్యే .... అహమఖిలం జగత్ ....."

(నేను బ్రహ్మ స్వరూపిణిని. నాయందే ప్రకృతి పురుషాత్మక మయిన జగత్తు బయలుదేరింది. నేనే బ్రహ్మను. సరస్వతిని. నేనే సమస్త జగత్తును.) ఆమె అందరినీ, సకల దేవతలను ధరించేది.

"అహం మిత్రా వరుణా వుభౌ బిభర్మ్యహమింద్రాగ్నీ అహమశ్వినా వుభౌ, అహగ్ం సోమం త్వష్టారం పూషణం భగం దధామ్యహమ్. విష్ణు మురుక్రమం బ్రహ్మాణ ముత ప్రజాపతిం దధామి"

(నేనే మిత్రా వరుణుల ధరిస్తున్నాను. నేనే ఇంద్రాగ్నులను, అశ్వినీ దేవతలను, సోముని, త్వష్టను, పూషను, భగుణ్ణి వహిస్తున్నాను. నేనే ఉరుక్రముడైన విష్ణువును, బ్రహ్మను, ప్రజాపతిని ధరిస్తున్నాను.)

ఆ తల్లి తత్వాన్ని ఉపనిషత్తు ఇలా నిర్వచించింది.

"యస్యా స్స్వరూపం బ్రహ్మాదయో నజానంతి తస్మా దుచ్యతే
ఽజ్ఞేయా. యస్యా అంతో నవిద్యతే తస్మాదుచ్యతే అనంతా.
యస్యా గ్రహణం నోపలభ్యతే తస్మా దుచ్యతేఽ లక్ష్యా.
యస్యా జననం నోపలభ్యతే తస్మా దుచ్యతేఽజా. ఏకైవ
సర్వత్ర వర్తతే తస్మా దుచ్యత ఏకా"

ఆమె రూపాన్ని బ్రహ్మాదులెరుగరు కనుక ఆమెను అజ్ఞేయ అంటారు. ఆమె కంతం లేదు కాన 'అనంత' అంటారు. ఆమెను గ్రహింప లేరు గనుక 'అలక్ష్య' అని పిలుస్తారు. ఆమె పుట్టిన నైనం తెలియదు కనుక ఆమెను 'అజ' అంటారు. ఒకటే అయిన ఆమె అంతటా ఉంటుంది కనుక 'ఏకా' అంటారు.)

భావనోపనిషత్ ప్రాణి హృదయంలో ఉండే ఆత్మయే లలితాదేవి అని ఉటంకిస్తుంది.

"కామేశ్వరీ సదానంద ఘనా పూర్ణా స్వాత్మైక్య రూపా దేవతా"

(ఆ కామేశ్వరి ఎల్లప్పుడు ఘనీభవించిన ఆనందం, పూర్ణురాలు, ప్రాణులలో ఉండే ఆత్మతో ఏకత్వం కలది.)

బృహదారణ్యకోపనిషత్తులో మైత్రేయి అనే బ్రహ్మవాదిని కథ ఉంది. యాజ్ఞవల్క్యుడు సన్యాసాన్ని తీసుకోబోతూ తన భార్య మైత్రేయి "నేను కాత్యాయినికీ ధనాన్ని పంచు"తానని చెప్పాడు. కాత్యాయని ఆయనకు మరొక భార్య. అప్పుడు మైత్రేయి "యన్ను పృథివీ విత్తేన పూర్ణాస్యాత్ కథం తేనామృతాస్యామ్". ధనంతో నిండిన ఈ భూమి సమస్తము నాకు లభిస్తే నేను అమృతురాలు అవుతానా? అని ప్రశ్నించింది. ఆయన 'లేదు, కాదు' అన్నాడు.

'యథైవోపకరణవతాం జీవితం తథైవ తే జీవితం స్యాత్
అమృతత్వస్యతు నాశాస్తి విత్తేనేతి'

'అన్ని సాధనాలు కలవారి జీవితమెలా ఉంటుందో నీ జీవితం అలాగే ఉంటుం'దని అన్నాడు. 'ధనం వల్ల అమృతత్వానికి చెందిన ఆశకూడా లేదు' అని ఖండితంగా చెప్పాడు.

అపుడామె "యేనాహం నామృతాస్యాం కిమహం తేన కుర్యాం?
యదేవ భగవాన్ వేద తదేవమే బ్రూహీతి"

(అమృతత్వం కలిగించలేని ధనాన్ని ఏం చేసుకోను? భగవాను దమృతత్వమును పొందడానికి దేనిని తెలిసికొన్నారో అది నాకు చెప్పాలి.) అని కోరింది. ఆమె జిజ్ఞాసకు ఆయన సంతోషించి "ప్రియా బతారేనః సతీప్రియం భాషసే. ఏహ్యాస్వ వ్యాఖ్యాస్యామి వ్యాచక్షాణస్యతుమే నిదిధ్యాయస్వ" ఇతి. "రా కూర్చో వివరిస్తాను. నే చెప్పిన దానిని నిదిధ్యాసనం చెయ్యి" అని బ్రహ్మ తత్త్వోపదేశం చేశాడు.

"సహోవాచ నవా అరే పత్యుః కామాయ పతిః ప్రియో భవతి
ఆత్మనస్తు కామాయ పతిః ప్రియో భవతి
నవా అరే జాయాయై కామాయ జాయా ప్రియా భవతి
ఆత్మనస్తు కామాయ జాయా ప్రియా భవతి"

ఓ మైత్రేయీ! పతి కోరిక కోసం పతి ఇష్టుడవడు. తన కోరిక కోసం పతి ఇష్టుడవుతాడు. భార్య కోరిక కోసం భార్య ప్రియం కాదు. తన కోరిక కోసం భార్య ప్రియురాలవుతుంది. ఇలా సాగింది ఆయన ఉపదేశం.

"ఆత్మావా అరే ద్రష్టవ్య శ్రోతవ్యో మంతవ్యో నిదిధ్యాసితవ్యః"

ఆత్మే చూడదగింది, వినదగింది మననం చేయదగింది. నిది ధ్యాసనం చేయదగింది."

అనే ప్రసిద్ధమయిన ఉపదేశ వాక్యం ఆ ఉపదేశం లోనిదే.

ఇలా ధనాన్ని తిరస్కరించి బ్రహ్మవిద్యను వరించి దానిలో పారమ్యమును సాధించిన మైత్రేయి ఆదర్శప్రాయురాలు.

బృహదారణ్యకంలోనే మరొక బ్రహ్మవాదిని గార్గి. విదేహ రాజయిన జనకుడు గొప్ప దక్షిణలతో యజ్ఞాన్ని చేశాడు. దానికి కురు పాంచాల దేశాల బ్రాహ్మణులు వచ్చారు. ఆ సందర్భంలో ఆ మహారాజు ఒక గోశాలలో వేయి ఆవులను ఉంచాడు. వాటి కొమ్ములకు బంగారం అలంకరించాడు. మీలో బ్రహ్మవేత్త ఈ గోవులను తోలుకుని పోవచ్చునన్నాడు. ఆ మహాసభలో ఎవరికీ ధైర్యం చాలలేదు. యాజ్ఞవల్క్యుడు ముందుకు వచ్చి తన శిష్యునితో 'సామశ్రవా! ఈ గోవులను తోలుకుని వెళ్ళు' అని ఆదేశించాడు. సభలోని విద్వాంసులకు కోపమే వచ్చింది. "ఇంతమందిలో ఇతడే బ్రహ్మవిదుడా" అని. జనక మహారాజు హోత అశ్వలుడు ఉండబట్టలేక "మనందరిలో నువ్వే బ్రహ్మవేత్తవా?' అని అడిగేశాడు. దానికి యాజ్ఞవల్క్యుడు "నమోవయం బ్రహ్మిష్ఠాయ కుర్మో గోకామా ఏవవయం" (మేము బ్రహ్మవేత్తకు నమస్కారం చేస్తాము. మేము గోవులను కోరేవారము) అని చిత్రంగా సమాధానం చెప్పాడు.

తరువాత అశ్వలుడు అనేక ప్రశ్నలు వేశాడు. యాజ్ఞవల్క్యుడు ధైర్యంగా సమాధానాలు చెప్పాడు.

TIRUPATI. RESEARCH C... 43974

తరువాత ఆర్తభాగుడు, భుజ్యువు, ఉషస్తుడు, కహోళుడు, ఎన్నెన్నో ప్రశ్నలను వర్షించారు. అన్నింటికీ తడుముకోకుండా జవాబు చెప్పాడు యాజ్ఞవల్క్యుడు.

ఆ మహాసభలో అంతమందిని నోరెత్తనివ్వకుండా జవాబులు చెప్పిన యాజ్ఞవల్క్యుణ్ణి వచక్నుని కుమార్తె గార్గి ప్రశ్నించింది.

గార్గి : అథహైనం గార్గీ వాచక్నవీ పప్రచ్ఛ "యాజ్ఞవల్క్యేతి హోవాచ యదిదం సర్వమప్స్వోతంచ ప్రోతంచ కస్మిన్నుఖల్వాప ఓతాశ్చ ప్రోతాశ్చేతి.

యాజ్ఞ: వాయౌ గార్గీతి

గార్గి : కస్మి న్ను ఖలు వాయురోతశ్చ ప్రోతాశ్చేతి

యాజ్ఞ: అంతరిక్ష లోకేషు గార్గీతి

గార్గి : కస్మిన్నుఖల్వంతరిక్ష లోకా ఓతాశ్చ ప్రోతాశ్చేతి

యాజ్ఞ: గంధర్వ లోకేషు గార్గీతి

గార్గి : కస్మి న్ను ఖలు గంధర్వలోకా ఓతాశ్చ ప్రోతాశ్చేతి

యాజ్ఞ: ఆదిత్య లోకేషు గార్గీతి

గార్గి : కస్మి న్ను ఖల్వాదిత్య లోకా ఓతాశ్చ ప్రోతాశ్చేతి

యాజ్ఞ: చంద్ర లోకేషు గార్గీతి

గార్గి : కస్మి న్ను ఖలు చంద్రలోకా ఓతాశ్చ ప్రోతాశ్చేతి

యాజ్ఞ: నక్షత్ర లోకేషు గార్గీతి

గార్గి : కస్మి న్ను ఖలు నక్షత్ర లోకా ఓతాశ్చ ప్రోతాశ్చేతి

యాజ్ఞ : దేవ లోకేషు గార్గీతి

గార్గి : కస్మిన్ను ఖలు దేవలోకా ఓతాశ్చ ప్రోతాశ్చేతి

యాజ్ఞ : ఇంద్ర లోకేషు గార్గీతి

గార్గి : కస్మిన్ను ఖల్వింద్ర లోకా ఓతాశ్చ ప్రోతాశ్చేతి

యాజ్ఞ : ప్రజాపతి లోకేషు గార్గీతి

గార్గి : కస్మిన్ను ఖలు ప్రజాపతి లోకా ఓతాశ్చ ప్రోతాశ్చేతి

యాజ్ఞ : బ్రహ్మ లోకేషు గార్గీతి

గార్గి : కస్మిన్ను ఖలు బ్రహ్మలోకా ఓతాశ్చ ప్రోతాశ్చేతి
సహోవాచ గార్గిమాతి ప్రాక్షీః మాతే మూర్ధా వ్యపప్తత్, అనతి ప్రశ్న్యాంవై దేవతామతి పృచ్ఛసి. గార్గి! మాతి ప్రాక్షీరితి. తతోహ గార్గీ వాచక్న వ్యుపరరామ.

వచక్నుని కుమార్తె అయిన గార్గి యాజ్ఞవల్క్యునిలా అడిగింది.

గార్గి : యాజ్ఞవల్క్య ! ఈ అఖిలము నీళ్ళయందు కలిసి మెలిసి ఉంది. నీళ్ళు దేనియందు పడుగుపేక వలె ఉన్నాయి ?

యాజ్ఞ : వాయువునందు.

గార్గి : వాయువు దేనియందు పడుగుపేకలా ఉంది ?

యాజ్ఞ : అంతరిక్ష లోకమందు.

గార్గి : అంతరిక్ష లోకము దేనియందు ఓతప్రోతంగా ఉంది ?

యాజ్ఞ : గంధర్వ లోకమందు.

గార్గి : గంధర్వ లోకం దేనియందు ఓతప్రోతంగా ఉంది ?

యాజ్ఞ : ఆదిత్య లోకమందు.

గార్గి : ఆదిత్య లోకం దేనియందు ఓతప్రోతంగా ఉంది ?

యాజ్ఞ : చంద్ర లోకమందు.

గార్గి : చంద్ర లోకం దేనియందు ఓతప్రోతంగా ఉంది ?

యాజ్ఞ : నక్షత్ర లోకమందు.

గార్గి : నక్షత్ర లోకం దేనియందు కలిసిమెలిసి ఉంది ?

యాజ్ఞ : దేవ లోకమందు.

గార్గి : దేవలోకం దేనియందు పడుగుపేకలా ఉంది ?

యాజ్ఞ : ఇంద్ర లోకమందు.

గార్గి : ఇంద్ర లోకం దేనియందు పడుగుపేకలా ఉంది ?

యాజ్ఞ : ప్రజాపతి లోకమందు.

గార్గి : ప్రజాపతి లోకం దేనియందు ఓతప్రోతంగా ఉంది ?

యాజ్ఞ : బ్రహ్మ లోకమందు.

గార్గి : బ్రహ్మలోకం దేనియందు పడుగుపేకలా ఉంది ?

యాజ్ఞ : బ్రహ్మలోకం అతిక్రమించి అడుగకు. నీ తల పగిలిపోవును. ప్రశ్నలకు అందని దేవతను అతిగా అడుగుతున్నావు. గార్గీ అతిగా అడగకు. తరువాత గార్గి ఊరుకుంది.

– బృహ – 3 అ.–6 బ్రాహ్మణం

అపుడు గార్గి ఊరుకుండాల్సివచ్చినా ప్రశ్నకై ప్రశ్న అడగడంలో ఆమె సాహసం, విజ్ఞానం, చురుకుదనం వెల్లడవుతాయి.

## వివాహ మంత్రాలు

వివాహానికి చెందిన మంత్రాలలో కొన్ని స్త్రీల విశేషాలు గోచరిస్తాయి. సవితృని కుమార్తె సూర్య.

మం. తుభ్యమగ్రే పర్యవహన్ సూర్యాం వహతునా సహ
పునః పతిభ్యో జాయాం దా అగ్నే ప్రజయా సహ (ఋ 10-85-38)

హే అగ్నే! తుభ్యమగ్రే వహతునాసహ సూర్యాం గంధర్వాః
ప్రాయచ్ఛన్. త్వం చతాం సూర్యాం వహతునా సహ
సోమాయ ప్రాయచ్ఛః. తద్వదిదానీమపి హే అగ్నే పునః
పతిభ్యో జాయాం ప్రజయా సహ దేహి. కన్యా ప్రియార్థం దాతవ్యో
గవాది పదార్థో వహతుః

(ఓ అగ్నీ! గంధర్వులు నీకు మొదట కానుకలతో సూర్యనిచ్చారు. నీవామెను కానుకలతో సోముని కిచ్చావు. అలాగే ఇపుడు వధువును సంతానముతో వరుని కిమ్ము.) కన్య ప్రీతి కోసం ఇచ్చే సొమ్ము వహతువు. దానికీ నేటి వరకట్నానికీ పోలిక లేదు.

చివరి వరకు సతీపతులు కలిసి ఉండే ఈ వ్యవస్థ ఇప్పటికీ ప్రపంచానికి ఆదర్శమయింది. ఇది వేదంలోనే ఉన్నది.

మం. ఆ నః ప్రజాం జనయతు ప్రజాపతి రాజరసాయ సమనక్త్వర్యమా
అదుర్మఙ్గలీః పతిలోక మావిశ శంనో భవ ద్విపదే శం చతుష్పదే
(ఋ 10-86-43)

ప్రజాపతిర్దేవో నో అస్మాకం ప్రజాం జనయతు అర్యమా ఆజరసాయ-జరా పర్యన్తం జీవనాయ, సమనక్తు = సంగమయతు,

సాత్వమదుర్మఙ్గలీః = దుర్మఙ్గల రహితా, సుమఙ్గలీ పతిపతిలోకం = పతి సమీపం, ఆవిశ = ప్రాప్నుహి. నఃఅస్మాకం, ద్విపదేశంభవ, తథా శం చతుష్పదే భవ.

(ప్రజాపతి మాకు సంతానం కలిగించుగాక. అర్యమ ముసలితనం వరకు జీవించేలా చేయాలి. ఓ వధువా! నీవు సుమంగళిగా పతిని పొందు. మా మనుష్యులకు, పశువులకు మేలును కలిగించు.)

ఇంటిలో వధువు స్థానాన్ని ఈ మంత్రం బాగా వెల్లడిస్తుంది.

మం. సమ్రాజ్ఞీ శ్వశురే భవ సమ్రాజ్ఞీ శ్వశ్ర్వాం భవ
ననాందరి సమ్రాజ్ఞీ భవ సమ్రాజ్ఞీ అధి దేవృషు (ఋ 10-86-43)

(ఓ వధువా! అత్తమామలు, ఆడుబిడ్డ, మరది వీరి పట్ల మంచి రాణిలా ప్రవర్తించు.)

పైన ముసలితనం వరకు కలిసి జీవించాలనే భావం చూశాం.

అసలు సతీపతులకు వియోగం కలుగకూడ దంటుంది మంత్రం.

మం. ఇహైవస్తం మావియౌష్టం విశ్వమాయు ర్వ్యశ్నుతమ్
క్రీడంతౌ పుత్రై ర్నప్తృభి ర్మోదమానౌ స్వే గృహే

ఇహైవ అస్మిన్ లోకేస్తం మావియోష్టం = మాపృథగ్భూతం, విశ్వమాయుర్వ్యశ్నుతం = ప్రాప్నుతం, కించ పుత్రైః నప్తృభిః, స్వగృహే క్రీడంతౌ స్వగృహే మోదమానౌ భవతమ్

(ఈ లోకంలో కలిసి మెలసి పుత్ర పౌత్రులతో క్రీడిస్తూ సంతోషంతో పూర్ణాయుష్మంతులయి ఉండండి. వియోగం పొందకండి.)

మం. పూషా త్వేతోనయతు హస్త గృహ్యాశ్వినాత్వా ప్రవహతాం రథేన
గృహాన్గచ్ఛ గృహపత్నీ యథాసోవశినీ త్వం విదథమావదాసి

పూషాత్వామితోనయతు=ప్రాపయతు, అశ్వినా = అశ్వినౌ, త్వా = త్వాం, రథేన ప్రవహతాం = ప్రగమయతాం, గృహాన్ భర్తృసంబంధినః గచ్ఛ, త్వం గృహపత్నీ యథాసః = భవసి, వశినీ = సర్వేషాం గృహగతానాం వశం ప్రాపయిత్రీ పత్యుర్వశే వర్తమానా విదథం= పతిగృహం, అవదాసి = అవదసి గృహస్థితం భృత్యాది జనమావద.

(పూష నీ చేతిని పట్టుకుని ఇక్కడ నుండి నిన్ను తీసుకు వెళ్ళుగాక. అశ్వినులు రథం మీద తీసుకు వెళ్ళుదురు గాక. అత్తవారింటికి వెళ్ళి ఇల్లాలివి అగుము. పతికి అనుకూలంగా ఉంటూ పరిచారకులకు పనులు చెప్పి చేయించుకో.)

ఇప్పటికీ సాంప్రదాయిక భారతీయ మహిళ స్థితి యిది. కన్యాదాత దాత. వరుడు ప్రతిగ్రహీత. వరుని తరఫువారు కన్యాదాతను యాచించి కన్యను పెళ్ళిచేసుకోవడం వైదిక సంప్రదాయం.

మం. అనృక్షరా ఋజవ స్సన్తు పంథా యేభి స్సఖాయో, యంతి నో వరేయమ్

హే దేవాః, పంథాః = పంథానోమార్గాః, అనృక్షరాః = కంటక రహితాః, ఋజవః = అకుటిలాశ్చ సంతు, యేభిః = యైః పథిభిః, నః = అస్మాకం సఖాయః, వరప్రేషితాః, వరేయం = వరైర్యాచితవ్యం, పితరం ప్రతి, యంతి= గచ్ఛన్తి.

(ఓ. దేవతలారా! మా స్నేహితులు నా కోసం వధువును కోరడానికి కన్యాదాత గారింటికి వెడుతున్నారు. వారికి ముళ్ళు మెలికలు లేని రీతిగా బాటలుండాలి.)

అథర్వణ వేదంలో సుఖ ప్రసూతి సూక్తం ఉంది. సుఖప్రసవం కోసం చేసే ఒక ప్రత్యేక ప్రక్రియలో ఆ సూక్తాన్ని పఠిస్తారు.

మం. సూషా వ్యూర్ణోతు వియోనిం హాపయామసి
శ్రథయా సూషణే త్వమవత్వం బిష్కలే సృజ

(ప్రజననయిత్రి దేవత సూష గర్భావరణాన్ని తొలగించు గాక. మేము సుఖ ప్రసవాని కనుకూలంగా గర్భ నిర్గమన మార్గాన్ని విస్తృతం చేస్తాము. ఓ సుఖప్రసవ దేవతా! నీవు కూడా మేము చేసే సుఖప్రసవ కర్మతో సంతోషురాలివై గర్భ నిర్గమన మార్గాన్ని విశ్లేషించు. గర్భాన్ని అవాఙ్ముఖం చెయ్యి.) ఇలాంటి ప్రార్థనలు ఈ సూక్తంలో ఉన్నాయి. వేదమాతకు కనే తల్లులపై ఎంత శ్రద్ధ ఉందో!

అతిగా స్రవించే స్త్రీ రజస్సును ఆపడానికీ, గాయాన్నుండి స్రవించే రక్తం ఆపడానికీ ఒక సూక్తం ఉంది.

మం. శతస్య ధమనీనాం సహస్రస్య హిరాణామ్
అస్థురిన్మధ్యమా ఇమాః సాకమన్తా అరంసత

(శత సంఖ్యాకాలైన హృదయ గత ధమనులు, సహస్ర సంఖ్యాకాలైన శాఖానాడులు, మధ్య భాగంలో వ్యాధి వశం వల్ల రక్తం స్రవిస్తున్న నాడులు అలాగే ఆగిపోవాలి. రుధిరస్రావం ఆగిన తరువాత నాడులన్నీ యథాపూర్వంగా ఉండాలి.)

స్త్రీలకు సౌభాగ్యాన్ని పెంచడానికి సౌభాగ్య వర్ధన సూక్తం కూడా ఇక్కడ ఉంది.

మం. విశ్వక్త్యం లలామ్యం నిరరాతిం సువామసి

అథయా భద్రాతానినః ప్రజాయా అరాతిం నయామసి

(తిలక స్థానంలో ఉన్న దౌర్భాగ్యాన్ని పూర్తిగా తొలగిస్తున్నాం. అనిష్ట కరమయిన అవయవాంతర్గత మయిన దుర్లక్షణాన్ని తొలగిస్తున్నాము. కల్యాణ చిహ్నాలు మా సంతానానికి ప్రాప్తించాలి.)

ఈ సూక్తాన్ని స్త్రీల దుర్లక్షణ నివారణం కోసం చేసే హోమాదులలో వినియోగిస్తారు.

పతి పత్నీ సమాగము సూక్తంలో ఏ కారణం చేతనైన భర్తకు విముఖంగా దూరంగా ఉండే భార్య, భర్త దగ్గరకు రావడానికి చేయదగిన కర్మ, మంత్రాలు ఉన్నాయి.

అథర్వణ వేదంలో మంచి పతి లభించాలనే భావంతో చేసే ఒక కర్మ ఉంది. ఆ సూక్తంలో

మం. ఆనో అగ్నే సుమతిం సంభలో గమే, దిమాం కుమారీం సహనో భగేన

అష్టా వరేషు సమనేషు వల్గు, రోషం పత్యా సౌభగ మస్త్వస్త్యై

(అగ్నీ! కన్యను కోరే పురుషుడు మాకు సద్బుద్ధి నివ్వాలి. భాగ్యంతో మా అమ్మాయిని పొందాలి. సమాన మనస్సు కలిగిన వారిలో ఈమె అతనికి ఇష్ట సఖురాలు కావాలి. పతితో సుఖంగా నివసించే సౌభాగ్యం ఈమెకు కలగాలి.)

ఈ సందర్భంలో ఏదో ఓషధిని కూడా ఉపయోగించేవారు.

మం. "త్వమస్యై ధేహ్యోషధే"

(ఓ. ఓషధీ! నీవీ కుమారికి పతిని ప్రసాదించు) అనే ప్రార్థన ఉంది.

భర్త ప్రేమకు నోచుకోని కాంత పతిని వశం చేసుకోవడానికి ఒక కర్మ ఉంది. అందులో ఒక మంత్రం.

మం. అభిత్వా మనుజాతేన దధామి మమ వాససా
యథా సోమమ కేవలో నాన్యాసాం కీర్తయాశ్చన

(నాథా! నిన్ను నా కొంగుకు ముడి వేసుకుంటున్నాను. నీవు నాకే దక్కాలి. ఇతర స్త్రీల పేర్లు ఉచ్చరించకుందువు గాక.) ఈ సందర్భంలో చాలా ప్రక్రియ, మంత్రాలు ఉన్నాయి.

వంధ్యాత్వం పోవడానికి కూడా ప్రక్రియ, మంత్రాలు ఉన్నాయి.

మం. అన్విదనుమతే త్వం మం ససే శంచన స్కృధి
జుషస్వ హవ్యమా హుతం ప్రజాం దేవి రరాస్వనః

(ఓ అనుమతి దేవీ! అనుమతించు, సుఖాన్నియ్యి. హవ్యం సేవించు. మాకు సంతానాన్ని ప్రసాదించు.)

## సహగమనం

సహగమనం బలాత్కారంగా చేయించే వారని చరిత్ర పుస్తకాల్లో చదువుతాం. అది శాస్త్రీయం కాదు. ధర్మావతారుడైన శ్రీరాముని తల్లులు సహగమనం చేయలేదు కదా! ధర్మమూర్తి ధర్మరాజు తల్లి సహగమనం చేయలేదు కదా! భర్త మరణానికి తాను కారణమనో, భర్త వియోగాన్ని భరించలేకనో మాద్రి చేసింది. దాన్నే మహాకవి రాజుడిలా వ్యాఖ్యానించాడు. "స్వయంచేత్ స్మృతిహానే సహరిత్యాజ్యా" (ప్రేమాతిశయం వల్ల తమంతట తాము ప్రాణాలు పోనప్పుడు ప్రాణత్యాగం చేయరాదు.)

మం. ఇయం నారీ పతిలోకం వృణానా నిపద్యత ఉపత్వా
మర్త్యప్రేతమ్, విశ్వం పురాణ మనుపాలయన్తీ తస్యై ప్రజాం
ద్రవిణం చేహ ధేహి

ఈ నారి పతిలోకాన్ని పొందాలని నీదగ్గర ఉన్నది. ఆమెకు ఈ లోకంలో నివాసానికి అనుజ్ఞనిచ్చి సంతానాన్ని, ధనాన్ని అప్పగించు.

మం. ఉదీర్ష్వ నార్యభి జీవలోక మితాసు మేత ముపశేష ఏహి
హస్త గ్రాభస్య దిధిషో స్త్వమేత త్పత్యుర్జనిత్వ మభి సంబభూథ

ఇతాసుం = గత ప్రాణం, ఉదీర్ష్వ = ఈ పతి సమీపం నుండి లే. జీవలోకాభిముఖంగా రా, హస్త గ్రాభస్య = పాణిని గ్రహించే, దిధిషోః = పునర్వివాహాన్ని కోరే, పత్యుః జనిత్వం = జాయాత్వం, అభిసంబభూథ= అభిముఖ్యేన సమ్యక్ ప్రాప్నుహి - ఇది పునర్వివాహాన్ని సూచించే మంత్రం.

(ఓ నారీ! ప్రాణాలు పోయిన ఈ పతిని చేరి పడుకున్నావు. ఇక్కడి నుండి లే. జీవ లోకానికి అభిముఖంగా రా. పునర్వివాహం కోరి నీ పాణిని గ్రహించే ఇతనికి భార్య అవడం కోసం ఇతనికి అభిముఖంగా వచ్చి పొందు.)

'తస్మాన్నైకాద్వౌపతీ విందతే' ఒక స్త్రీ ఇరువురు పతులను పొందరాదు.

- తైత్తిరీయారణ్యకం - 6 కాం. - 4 అ. - 16 వ.

అదే శ్రుతి ఒక స్త్రీ రెండవ పతిని స్వీకరించడం నిషేధిస్తోంది. వీటికి సమన్వయమెలా అని ప్రశ్న. రెండు శ్రుతులకు వైరుధ్యం ఏర్పడితే వికల్పం చెప్పడం పూర్వ మీమాంసా సంప్రదాయం. ఆ వికల్పం వ్యవస్థితం చేస్తే అన్వయం కుదురుతుంది.

పునర్వివాహం వంశాచారంగా ఉన్న కొన్ని శూద్ర కుటుంబాల విషయం 'ఉదీర్ష్వ నారి' అనే మంత్రం సూచించిందనీ, పునర్వివాహం ఆచారంగా లేని కుటుంబాల విషయం 'తస్మాన్నైకా' అనే శ్రుతి చెప్పిందని చెప్పవచ్చు. ఇది ఒక పద్ధతి.

పూర్వ యుగాల్లో పునర్వివాహం ఉండేదనడానికి స్మృతి చంద్రికలోని క్రింది శ్లోకాలు నిదర్శనం.

శ్లో. విధవాయాం ప్రజోత్పత్తౌ దేవరస్య నియోజనమ్
బాలికాక్షతయోన్యాశ్చ వరేణాన్యేన సంస్కృతిః
కన్యానా మసవర్ణానాం వివాహశ్చ ద్విజాతిభిః
ఊఢాయాః పునరుద్వాహో జ్యేష్ఠాంశో గోవధ స్తథా

. . . . . . . . . . . . . . . . . . . . . . .

ఏతాని లోక గుప్త్యర్థం కలే రాదౌ మహాత్మభిః
నివర్తితాని కర్మాణి వ్యవస్థా పూర్వకం బుధైః

- స్మృతిచంద్రికా - 110 పుట

(విధవా స్త్రీకి సంతానాన్ని కలిగించడం కోసం మరదిని నియోగించడం, బాలికను క్షతయోని అయిన స్త్రీని మరో పురుషుడితో వివాహ సంస్కారము చేయుట, ఇతర వర్ణ స్త్రీలను ద్విజులతో వివాహం, వివాహమయిన స్త్రీకి మరల రెండవ వివాహం, సోదరులలో పెద్దవాడికి మిగిలిన వారికంటె అధిక భాగం సంపద ఇవ్వడం, మొదలయిన వాటిని కలియుగానికి మొదట మహాత్ములయిన బుధులు లోక రక్షణ కోసం నివారించారు.)

దీనిలో పూర్వయుగాల్లో ఉన్న పునరుద్వాహం కలియుగాదిలో స్మృతి కర్తలచే నిషేధింపబడిందని స్పష్టంగా ఉన్నది గదా! పునరుద్వాహాన్నే శ్రుతి పేర్కొందని చెప్పవచ్చు. ఇది రెండవ పద్ధతి.

అందువలన ధర్మశాస్త్ర నిబంధనకారులు 'అత్ర పత్నీముపనిపాతయతి ఇయంనారీ' ఇతి తాం పతిశ్శ ఏక ధనేనోత్థాపయత్యన్యోవా బ్రాహ్మణ ఉదీర్ష్వనారి" ఇతి సూత్రార్థః కలౌ నానుష్ఠేయ ఇత్యాహ.

నాత్ర పత్న్యుప నిపాతన పతిశ్శోత్థాపనే. దేవరన్యాయాదేర్నిషిద్ధత్వాత్.

(ఇచట 'ఇయంనారీ' అనే మంత్రం చేత మరణించిన వాని భార్యను పతి శవం దగ్గర పడుకోబెడ్తారు. ఆమెను మరిదికాని ఇతర బ్రాహ్మణుడు కాని 'ఉదీర్ష్వనారి' అనే మంత్రంచే లేవదీస్తాడు.)

- పితృమేధ సారభాష్యః - 33 పుట. - 2 ఖం. - 8 సూ.

అనేవి కలియుగంలో ఆచరింప రాదని సూత్రం ఇలా చెబుతోంది. "దేవర న్యాయాదులు కలిలో నిషిద్ధాలు కనుక ఇప్పుడు పత్నిని శవం ప్రక్కన పడుకోబెట్టడం, మరిది లేవదీయడం లేవు" అని వ్రాశారు.

కనుక వేదంలో స్త్రీ పునర్వివాహం ఉందనీ, కలియుగాదిలో దానిని ధర్మశాస్త్రకారులు నిషేధించారని చెప్పాలి.

మొత్తంమీద వేదాలలో స్త్రీకి మంచిస్థానమే ఉందని చెప్పాలి.

# అథర్వణ వేదంలో కొన్ని ఓషధుల ప్రయోగాలు - ఫలాలు

వేదములు ఐహికాముష్మిక ఫలసాధనాలు. వీనిలో అథర్వణ వేదమున ఐహిక ప్రయోజనములను సాధించుకొనుటకు పలు సాధనములు కలవు. వానిలో కొన్నిటిని గమనింతము.

1. అభీవర్తమణిని ధరిస్తే వ్యక్తి గొప్పవాడవుతాడు. శత్రువులను జయించ దానికి ఆర్థికాభివృద్ధికి ఆ మణిధారణం తోడ్పడుతుంది. అభీవర్తమణి అంటే వ్యాఖ్యాతలు చక్రనేమి నిర్మిత మణి అని వ్రాశారు. దీని స్వరూప స్వభావాలు అన్వేషించాలి. (అథర్వణ - 1 కాం. - 6 అ. - 29 సూ.)

2. మధుక ఓషధిని నమిలితే మనోభావాలలో వాక్కులో మాధుర్యం కలుగుతుంది. దానిని ధరించిన వారి సాన్నిహిత్యం స్వపరభేదరహిత మవుతుంది. నీటిజువ్వి, తిప్పతీగె మధుక పదానికి అర్థాలని వ్యాఖ్యాతల వచనం. (అథర్వణ - 1 కాం. - 6 అ. - 34 సూ.)

3. శ్యామవర్ణం కల ఒక ఓషధి కుష్ఠును తొలగిస్తుంది. అది నీలౌషధి ఔషధమని వ్యాఖ్యాత చెప్పారు. దీని స్వరూప స్వభావాలను పరిశోధించాలి.

(అథర్వణ - 1-5 కాం. - 24 సూ.)

4. ఇనుప గొడ్డలిని కాల్చి నీటిలో వేసి ఆ నీటితో శీతజ్వర బాధితునకు అభిషేకం చేస్తే ఉపశాంతి కలుగుతుంది.

(అథర్వణ - 1 కాం. - 5 అను. - 25 సూ. 1 మం.)

5. ఉపజీకములు సముద్రము నుండి రోగనివారకమయిన ఔషధాన్ని పైకి కొని వస్తాయి. దీనివల్ల అతిసారం మొదలయిన రోగాలు నశిస్తాయి. ఉపజిహ్విక, ఉపజీక, ఉపదీక అను పేరులు ఒకరకమయిన చీమలను చెప్తాయని వ్యాఖ్యాతలంటారు.

(అథర్వణ - 2 కాం. - 5 అను. - 25 సూ. 1 మం.)

6. ముంజ పర్వతం మీద నున్న దర్భ అతీసారాది రోగాలు తగ్గిస్తుంది. మంత్రంలో పర్వతం, శేషుం అనే పేరులు మాత్రమే ఉన్నాయి. కాని సాయనాచార్య భాష్యం ఆ పర్వతం ముంజపర్వతమనియు, ఆ ఓషధి దర్భ అనియు వివరించింది. ముంజ పర్వత మెచ్చటిదో అన్వేషించాలి.

(అథర్వణ - 2-1-3-4)

7. జంగిడ మణిని ధరిస్తే చిరకాల జీవనం, విఘ్ననివారణం, ఆత్మరక్షణం కలుగుతాయి. ఇది రోగాది నివారకం. వారణాసిలో ప్రసిద్ధమయిన వృక్షం జంగిడమని సాయణాచార్య భాష్యం చెబుతుంది. (అథర్వణ- 2-1-2-4) జంగిడమణిని శణమనే త్రాటితో ధరిస్తారు. శణమంటే జనుము. ఇది కూడా విఘ్న నివారకం. (అథర్వణ - 2-1-4-5)

8. క్షేత్రియ రోగాన్ని దర్భ, (అథర్వణ - 2-2-8-2) తిలవర్ణం కలిగిన మద్ది కాండం, యవ కాండం, తిల, మష్పాలతో చేసిన మణి తొలగిస్తుంది. (అథర్వణ - 2-2-8-3) యక్ష్మము, కుష్ఠము మొదలయిన రోగాలను క్షేత్రియ రోగాలంటారు.

9. 'పాట' అనే ఓషధి శత్రువులను సహించుటకు, శత్రువులను ఓడించుటకు సహకరించును. దీనికి పాఠ, విద్ధకర్ణి అనే పేరులున్నాయి. తెలుగులో 'విషబొద్ది' అని పిలుస్తారు. (అథర్వణ - 2-5-27-1)

10. వేలపిండిని నీటిలో కలిపి చిలికి త్రాగితే అది బలాన్ని కలిగిస్తుంది. జరానివర్తకంగా ఉంటుంది. దీనికి 'మంథమని' పేరు.

(అథర్వణ - 2-5-29-6,7 మం.)

11. ఖదిరము నందు పుట్టిన అశ్వత్థమణిని ధరించినచో శత్రువులకు నాశము జరుగుతుంది. దీనిని Accaciacatecum wild అంటారని Vedic Dictionary చెబుతుంది. తెలుగులో 'అత్తిపత్తి ముడుగుదామర' అని అంటారు.

12. హరిణ శృంగం క్షేత్రియ రోగాన్ని నశింపచేస్తుంది. హరిణ చర్మం కూడా క్షేత్రియ రోగాన్ని తొలగిస్తుంది. (అథర్వణ - 3-2-7-1,2,3)

13. విఘ్ననివారణార్థం అరలు మణిని ధరిస్తారు. దీనికి దుండిలము, మండూక పర్ణము అనే నామాలున్నాయి. దీనిని మంత్రం 'అశ్రేష్మాణ' అని పిలిచింది. (అథర్వణ - 3-2-9-2)

14. 'పాట' అనే ఓషధిమీద శయనిస్తే, పరుస్నావిమీద ఆ ఓషధిని కట్టితే అతని మనస్సు ఇతరులకు వశపడి నడుచుకొంటుంది

(అథర్వణ- 3-4-19-6)

15. తిలకవృక్షాన్నుండి నిర్మించిన మణి శత్రునివారకమూ, వర్చస్సు వానగునది. దీనిని మంత్రము 'ప్రాక్త్యము' అని పిలిచింది. తిలకవృక్షాన్ని 'బొట్టుగ' అని తెలుగులో అంటారు. (అథర్వణ - 2-3-11)

పై ఓషధుల కన్నిటికీ మంత్ర సహితంగా వినియోగం చెప్పబడింది. మంత్రాన్ని సహితంగా ఉన్న [illegible] సాధన [illegible]. అలా ప్రయోగించి వీటిని [illegible] చేయడం ఒక ముఖ్య [illegible]. అథర్వణ వేదంలో ఇలాంటి ఓషధీ ప్రసంగాలు ఇంకా చాలా ఉన్నాయి.

# వేదంలో జ్యోతిషం

వేదానికి జ్యోతిశ్శాస్త్రం ఒక అంగం.

శ్లో. శిక్షావ్యాకరణం ఛన్దో నిరుక్తం జ్యోతిషం తథా
కల్పశ్చేతి షడంగాని వేదస్యాహుర్మనీషిణః

(శిక్ష, వ్యాకరణం, ఛందస్సు, నిరుక్తం, జ్యోతిషం, కల్పం వేదాంగాలని బుద్ధిమంతులు చెప్పారు.) అను ఆర్యోక్తి జ్యోతిషాన్ని వేదాంగంగా తెల్పింది. వేదాన్ని ఒక పురుషునిగా భావిస్తే ఆయనకు జ్యోతిషం కంటివంటిదని మరో శ్లోకం చెబుతుంది.

శ్లో. ఛందః పాదౌతు వేదస్య హస్తౌ కల్పోథ పఠ్యతే
జ్యోతిషామయనం చక్షుః నిరుక్తం శ్రోత్ర ముచ్యతే
శిక్షాఘ్రాణంతు వేదస్య ముఖం వ్యాకరణం స్మృతమ్
తస్మాత్సాంగ మధీత్యైవ బ్రహ్మలోకే మహీయతే

(వేదానికి ఛందస్సు పాదాలు, కల్ప సూత్రాలు చేతులు, జ్యోతిషం కన్ను, నిరుక్తం చెవి, శిక్ష ముక్కు, ముఖం వ్యాకరణం, అందువల్ల అంగాలతో కూడిన వేదాన్ని అధ్యయనం చేస్తేనే బ్రహ్మలోకంలో గౌరవాన్ని పొందుతాడు.)

శ్రీ కృష్ణ యజుర్వేదంలో జ్యోతిశ్శాస్త్రానికి చెందిన విషయాలనేకం కనబడతాయి. నక్షత్రాలను వాటి అధిష్ఠాన దేవతలను వేదం పేర్కొంది.

ఉదా :- కృత్తికా నక్షత్ర మగ్నిర్దేవతాగ్నే రుచస్థ ప్రజాపతేర్ధాతు స్సోమస్యర్చేత్వా
రుచేత్వాద్యుతేత్వా భాసేత్వా జ్యోతిషేత్వా

(అంబ, దుల, నితత్ని, అభ్రయంతి, మేఘయంతి, వర్షయంతి, చుపుణీక అనే ఏడు చుక్కల సమూహం కృత్తికా నక్షత్రం. దీనికి అగ్ని దేవత. దీనిలో అగ్ని, ప్రజాపతి, ధాత, సోముడు అనే దేవతల కాంతులున్నాయి. పాలకుడు ప్రజాపతి, ఉత్పాదకుడు ధాత. పైన చెప్పబడిన దేవతారూపమయిన ఇష్టకా! స్తోత్ర రూపమయిన మంత్ర సిద్ధి కోసం ఆ దేవతల వివిధ కాంతుల కోసం నిన్ను ఉపధానం చేస్తున్నాను.

- తైత్తిరీయ సంహిత - 4 కాం. 10 అను. 1వ.

నక్షత్రేష్టకోపధాన సందర్భంలోనివీ మంత్రాలు. ఈ అనువాకంలో మిగిలిన నక్షత్రాలు, వాటి దేవతలూ పేర్కొనబడ్డాయి. నేటి వాడుకలో అశ్వినితో నక్షత్రాల లెక్క ప్రారంభిస్తున్నాం. వేదంలో కృత్తికతో ప్రారంభించడం విశేషం. నక్షత్రాల మహాదశలను లెక్కపెట్టేటప్పుడు ఇప్పటికీ కృత్తికతోనే ప్రారంభిస్తున్నారు. కృత్తికా నక్షత్రంలో ఏడు చుక్కలుండడం, వాటికి ప్రత్యేకంగా పేర్లుండడం గమనించదగిన విషయం.

అగ్నికాంతికి ద్యుతి అని, సూర్యకాంతికి భానువని, సోముని కాంతికి జ్యోతిస్సు అని ఇచట ప్రత్యేక నామాలున్నాయి. ఈ కృత్తిక కాంతులు ఆ నక్షత్రంలో ఉన్న సూర్యచంద్రుల ద్వారా భూమిని చేరుతున్నందున వారి కాంతులలో కలిపి ఈ నక్షత్రాన్ని ఇష్టకగా భావించి ఉపధానం చేస్తున్నారు. వీటిన్నిటిని సృష్టించిన వాడు సృష్టికర్త కనుక ఇక్కడ ప్రజాపతి కూడా పేర్కొనబడ్డాడు. ప్రజాపతి పాలకుడు, ధాత ఉత్పాదకుడు. ఈ గుణ భేదాన్ని బట్టి ఇద్దరు పేర్కొనబడ్డారు.

ఈ అనువాకంలో పుష్యమిని 'తిష్య' అనీ, జ్యేష్ఠను కూడ రోహిణీ అనీ, మూలను 'విచృతౌ' అని, శ్రవణాన్ని శ్రోణ అని, ధనిష్ఠను శ్రవిష్ఠ అని, పూర్వాభాద్ర, ఉత్తరాభాద్రలను ప్రోష్ఠపదా అని పేర్కొనడం జరిగింది. భరణికి అపభరణి అని ఇచ్చట పేరు.

'పునర్వసూ, విశాఖే, విచృతౌ, అశ్వయుజౌ' అనే నక్షత్రాలకు చుక్కలు రెండేసి ఉండటం వల్ల ద్వివచనం ఉపయోగించబడింది. ఫల్గుని, అషాఢ, ప్రోష్ఠపద అనే నక్షత్రాలు రెండేసి సార్లు పేర్కొనబడితే వాడుకలో వాటిని పూర్వఫల్గుని, ఉత్తర ఫల్గుని, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ, పూర్వాభాద్ర, ఉత్తరాభాద్ర అని పూర్వోత్తర పదాలను చేర్చి స్పష్టం చేస్తున్నారు. ఈ నక్షత్రేష్టకల ఉపధాన పద్ధతి గమనింపదగింది.

"పూర్ణాపశ్చాదితి పౌర్ణమాసీం పురస్తాదుపధాయ కృత్తికా నక్షత్రమితి నక్షత్రేష్టకాః పురస్తాత్ప్రభృతిభిరసంస్పృష్టాః పూర్వాం పూర్వాముపధాయ అపరామపరా మావిశాఖాభ్యాం దక్షిణేన స్వయమాతృణ్ణాం రీతిం ప్రతిపాదయతి. యత్తే అదధురిత్యమావాస్యాం పశ్చాదుపధాయ అపభరణీనాం పూర్వాం పూర్వామను భరణీమారభ్య ఉత్తరేణ స్వయమాతృణ్ణాం రీతిం ప్రతిపాదయతి. పౌర్ణమాసీమన్తత ఉపదధ్యా దుపదధ్యాతి పర్యాయ నక్షత్రేష్టకాస్వనుష్ఠానమ్".

('పూర్ణాపశ్చాత్' అని మొదట పౌర్ణమాసి ఇష్టకను తూర్పున ఉపధానం చేసి తరువాత కృత్తికా నక్షత్రమనే అనువాకంలో నక్షత్రేష్టకలను తూర్పు నుండి పడమరగా స్వయమాతృణ్ణకు దక్షిణంగా ఒకదానికొకటి తగులకుండ కృత్తిక నుండి విశాఖ వరకు వరుసల్లో ఉపధానం చేయాలి.

పడమర 'యత్తే అదధుః' అనే మంత్రంతో అమావాస్యేష్టకను ఉపధానం చేసి, స్వయమాతృణ్ణకు ఉత్తరంలో అపభరణిని ఆరంభించి తూర్పు నుండి మొదలుపెట్టి

నక్షత్రేష్టకలను అనూరాధ వరకు ఉపధానం చేయాలి. అంటే అప భరణి, అశ్విని, రేవతి అనే రీతిగా వ్యుత్క్రమంగా ఉపధానం చేయాలి. చివర పౌర్ణమాసిని ఉపధానం చేయాలి.

'ఋచేత్వారుచేత్వా ద్యుతేత్వా భాసేత్వా జ్యోతిషేత్వా' అనే మంత్రం ప్రతి నక్షత్ర మంత్రానికి చివర చేర్చాలి (తైత్తిరీయ సంహితా భాష్యం - 4 కాం. - 10 అను. - పేజీ 2001 చూ). ఇప్పుడు నక్షత్రాలను ప్రతీకలుగా ఇష్టకలనుపధానం చేస్తున్నాము.

స్వయ మాతృణ్ణకు దక్షిణ భాగంలో తూర్పున ఆరంభించి పడమర సమాప్తి అగునట్లు కృత్తిక మొదలుకొని విశాఖ వరకు ఇష్టకలను ఉపధానం చేయాలి. స్వయ మాతృణ్ణకు ఉత్తర భాగంలో అనూరాధ మొదలుకొని అప భరణి వరకు ఉండే నక్షత్రేష్టకలను పడమర ఆరంభించి తూర్పున సమాప్త మయ్యేలా ఉపధానం చేయాలి. స్వయ మాతృణ్ణకు దక్షిణోత్తర భాగాల్లో ఉండే పంక్తుల నడుమ పశ్చిమ దిక్కు నందు సమరూపంగా అమావాస్యేష్టకను, స్వయ మాతృణ్ణకు దక్షిణోత్తర భాగ పంక్తులకు మధ్యలో తూర్పు దిక్కున సమ రూపంలో పౌర్ణమాస్యేష్టకను ఉపధానం చేయాలని భావం. (తైత్తిరీయ సంహితా భాష్యం - 4 కాం. - 4 ప్ర. - 10 అనువాకంలో చివర).

## [illegible]

"మధుశ్చ మాధవశ్చ వాసంతికా వృతూ శుక్రశ్చ శుచిశ్చ గ్రైష్మా వృతూ
నభశ్చ నభస్యశ్చ వార్షికా వృతూ ఇషశ్చోర్జశ్చ శారదావృతూ
సహశ్చ సహస్యశ్చ హైమంతికా వృతూ తపశ్చ తపస్యశ్చ శైశిరా వృతూ

(మధు మాధవ మాసాలు వసంత ఋతువు. శుక్రము శుచి మాసాలు గ్రీష్మర్తువు. నభము, నభస్యము, వర్షర్తువు. ఇషము, ఊర్జము శరదృతువు. సహము, సహస్యము హైమంతిక ఋతువు. తపము, తపస్యము శైశిర ఋతువు.) - శ్రీ కృష్ణ యజుర్వేదము, తైత్తిరీయ సంహిత - 4-4-11

ఇక్కడ ఋతువులను పేర్కొనేటప్పుడు చైత్రాది మాసాలు చెప్పకుండా మధువు మొదలయిన మాసాలను పేర్కొన్నారు. ఇపుడు ఫాల్గుణ శుక్ల పంచమీ ప్రాంతానికే వసంతర్తువు వచ్చేస్తోంది. అపుడే మధుమాసం ప్రారంభమవుతోంది. మధుమాసం చెట్లు చిగురించడం మొదలయిన ప్రకృతి లక్షణాల ద్వారా గుర్తించదగింది. చైత్ర మాసం చిత్రా నక్షత్రంతో కూడిన పూర్ణిమ వచ్చిన నెల కనుక వసంతర్తువులో మధుమాసం మొదటి నెల అని చెప్పడం సముచితం. ఒకప్పుడు మధుమాసం చైత్రమాసం ఒకేసారి వచ్చినా ఎల్లవేళలా అవి ఒకేసారి రావు కనుక చైత్ర వైశాఖాలు వసంతర్తువు అని చెప్పడం సార్వకాలిక సత్యం కాదు. కాని వేదం చెప్పినట్లు మధు మాధవ మాసాలు వసంతర్తువనే మాట సార్వకాలిక సత్యము. ఇచట వేదం పేర్కొనిన మాస నామాలు గూడా అర్థానుగుణములని గ్రహించాలి.

1. మధునా పుష్పరసేన యోగాన్మధుః (పుష్ప రసంతో సంబంధమున్న మాసం కనుక మధుమాసం.) 2. మధు ప్రచుర మస్మిన్నస్తీతి మాధవః (పూలతేనె విస్తారముగా గలిగినది మాధవ మాసము) 3. శోచయతి ప్రాణిన ఇతిశుక్రః (తాపముచే ప్రాణులను దుఃఖింపజేయునది శుక్రమాసం) 4. తాపేన శుగ్విద్యతేఽస్మిన్నితి శుచిః (తాపము వలన దుఃఖము మాసమందు కలదు కనుక శుచిమాసం) 5. నభసతే మేఘ వృష్ట్యాదితి నభాః (మేఘవృష్టిచే ప్రకాశించునది నభోమాసము.) 6. నభాంసి మేఘాః, మేఘ

సాధుర్నభస్యః (నభస్సులనగా మేఘములు. వానియందు సాధువయిన మాసం నభస్య మాసం) అంటే బాగా వర్షించే మాసమన్న మాట. 7. ఏషణం ఇట్ యాత్రా సా అస్మిన్నితి ఇషః విజిగీషాయాః కాలత్వాత్. (ఇట్ అంటే యాత్ర. శత్రువులను గెలుచుటకు యుద్ధ యాత్ర చేసే మాసము.) 8. ఊర్జ ముత్సాహః తదస్మిన్ విజిగీషూణా మస్తీతి ఊర్జః (ఊర్జమనగా ఉత్సాహం. విజిగీషులకీ మాసంలో ఊర్జము కలదు కనుక ఊర్జ మాసం) 9. సహంతే హిమ మత్ర ప్రాణిన ఇతి సహః (దీనియందు ప్రాణులు, హిమమును సహించుదురు గాన సహోమాసం). సహ్యన్తే శక్త్యాయుక్తాస్తే అత్ర ప్రాణిన ఇతి సహః సహశక్తౌ. (సహ ధాతువుకి శక్తి అర్థం. దీనియందు ప్రాణులు శక్తి యుక్తులవుతారు కనుక సహోమాసం.) 10. సహః బలమస్మిన్నితి సహస్యః (బలము దీనియందు గలదు కనుక సహస్య మాసము.) 11. తపంతి వ్రతం కుర్వన్త్యస్మిన్నితి తపః (దీనియందు తపోయుక్తులగుదురు గనుక తపోమాసం) 12. తపసి సాధుః తపస్యః (తపస్సునందు యోగ్యమైనది కనుక తపస్యమాసం) అని ఈ మాసాల పేరులు ప్రకృతి మార్పులు మొదలయిన వాటిని సూచిస్తున్నాయి.

- అమరకోశం - సంస్కృతాంధ్ర వ్యాఖ్యానం - 97, 98 పుటలు

కృష్ణ యజుర్వేదీయ తైత్తిరీయ బ్రాహ్మణంలో తృతీయాష్టకంలో 1వ ప్రపాఠకంలో నక్షత్రాలకు చెందిన యాజ్యా పురోనువాక్యలున్నాయి. దీనిలో మొదటి అనువాకంలో దేవ నక్షత్రాల యాజ్యా పురోను వాక్యలు, 2వ అనువాకంలో యమ నక్షత్రాల యాజ్యా పురోనువాక్యలు ఉన్నాయి. 3వ అనువాకంలో చంద్రుడు, అహోరాత్రాలు, ఉష, ఇంద్రుడు, సూర్యుడు, అదితి, విష్ణువు, అగ్ని అనే దేవతలకు యాజ్యా పురోనువాక్యలున్నాయి. వీరందరు ఆకాశంలో జ్యోతి రూపంలో ఉన్నవారే అని గమనించాలి. పై యాజ్యా పురోనువాక్యలను నక్షత్రేష్టులలో వినియోగిస్తారు.

తైత్తిరీయ బ్రాహ్మణంలో 1వ కాండలో నక్షత్రేష్టకా మంత్రాలున్నాయి. ఒకానొక వికృతి చయనంలో వీటి వినియోగం ఉంటుందని శ్రీ సాయణా చార్యులు వ్రాశారు. ఇక్కడ మృగశీర్షను ఇన్వకా అని, ఆర్ద్రను బాహూ అని వ్యవహరించారు. పూర్వ, ఉత్తర పదాలతో ఆషాఢ, ఫల్గుని, భాద్ర నక్షత్రాల ప్రయోగం కూడ కనబడుతుంది.

ఇచ్చట ఒక పుణ్యకాల నిర్ణయరీతి కనబడుతోంది.

యత్పుణ్యం నక్షత్రమ్. తద్వట్కుర్వీతోపవ్యుషమ్.
యదా వై సూర్య ఉదేతి. అథ నక్షత్రం నైతి. యావతి
తత్ర సూర్యో గచ్ఛేత్. యత్ర జఘన్యం పశ్యేత్.
తావతి కుర్వీత యత్కారీస్యాత్. పుణ్యాహ ఏవ కురుతే.

(జ్యోతిశ్శాస్త్ర ప్రసిద్ధి చేత యజమానునకు - ఆచరించే కర్మకు, అనుకూలమయిన పుణ్య నక్షత్రాన్ని ఉషః కాల సమీపంలో ఆకాశంలో సూర్యోదయ ప్రదేశానికి పై భాగంలో ఉండడం గమనించాలి. సూర్యుడుదయించి నపుడు నక్షత్రం కనబడదు. కనుక సూర్యోదయానికి ముందే నక్షత్రాలు కనబడే సమయంలో ఆ నక్షత్ర స్థానం గుర్తుంచుకోవాలి. ఆ నక్షత్రం తూర్పున ఉదయించి పశ్చిమాభిముఖంగా వెడుతుంది. ఏ ప్రదేశాన్ని ఆ నక్షత్ర స్థానంగా తాను గుర్తించాడో ఆ స్థానం వంటి క్రిందికి తూర్పున సమీప దేశానికి సూర్యబింబం వస్తాడో ఆ సమయంలో తాను చేయదగిన పుణ్యకర్మ నారంభించాలి. ఆ సమయంలో మరే కాల దోషాలున్నా పట్టించుకోనక్కర లేదు.)

నక్షత్ర సమూహాన్ని ప్రజాపతిగా ధ్యానించిన వాడు భూలోకంలో, స్వర్గలోకంలోను ప్రఖ్యాతుడవుతాడని ఒక ఉపాసన విధిని చెప్పారు.

"యో వై నక్షత్రియం ప్రజాపతిం వేద. ఉభయోరేనం లోకయోర్విదుః— హస్త ఏవాస్య హస్తః, చిత్రా శిరః, నిష్ట్యా హృదయమ్, ఊరూ విశాఖే, ప్రతిష్ఠానూరాధాః, ఏష వై నక్షత్రియః ప్రజాపతిః. య ఏవం వేద. ఉభయోరేనం లోకయోర్విదుః"

నక్షత్ర సమూహ రూపుడైన ప్రజాపతికి హస్త నక్షత్రం చేయి. చిత్ర శిరస్సు, స్వాతి హృదయం, విశాఖలు తొడలు. అనూరాధ ప్రతిష్ఠ. ఈ ప్రజాపతి నెరిగినవాడు భూలోక స్వర్గలోకాల్లో విఖ్యాతుడవుతాడు.

- తైత్తిరీయ బ్రాహ్మణం - 1 కాం. 5 ప్ర. 2 అ. 2 వ.

కొన్ని నక్షత్రాలు కొన్ని ప్రత్యేక కార్యాలకు మంచివని గూడా వేదం చెప్పింది.

"యాం కామయేత దుహితరం ప్రియా స్యాదితి. తాం నిష్ట్యాయాం దద్యాత్. ప్రియైవ భవతి. నైవతు పునరాగచ్ఛతి"

(తన కుమార్తె భర్తకు చాలా ప్రియురాలు కావలెనని కోరిన తండ్రి స్వాతిలో కన్యాదానం చేయాలి. ఆమె భర్తను వదలి పుట్టింటికి గూడ రాలేనంత ఇష్టురాలవుతుంది.) - తైత్తిరీయ బ్రాహ్మణం 1-5-2-3 వచనం

అభిజిన్నామ నక్షత్రమ్ ఉపరిష్టా దషాఢానామ్
అవస్తాచ్ఛ్రోణాయై . . . . . . . . . . . . . . . .

యం కామయేతానపజయ్యం జయేదితి. తమేతస్మిన్నక్షత్రే యాతయేత్. అనపజయ్యమేవ జయతి. పాప మపనుదతే. ([illegible]

పాదం, శ్రవణానికి 1వ పాదం కలిసి అభిజిన్నక్షత్రం. జయింప శక్యం కాని వానిని జయింపచేయాలంటే అభిజిత్తులో యుద్ధానికి బయలుదేరమని చెప్పాలి. పాపం వల్ల ఓడిపోయిన వానిలా శత్రువు అవలీలగా ఓడిపోతాడు.)

- తైత్తిరీయ బ్రాహ్మణం - 1-5-2-3 వచనం

దేవ నక్షత్రాలు, యమ నక్షత్రాలు అనే విభాగాన్ని శ్రుతి పేర్కొంది.

'కృత్తికాః ప్రథమమ్. విశాఖే ఉత్తమమ్. తాని దేవ నక్షత్రాణి. అనూరాధాః ప్రథమమ్. అప భరణీ రుత్తమమ్. తాని యమ నక్షత్రాణి, యాని దేవ నక్షత్రాణి. తాని దక్షిణేన పరియన్తి. యాని యమ నక్షత్రాణి. తాన్యుత్తరేణ. (కృత్తిక మొదలుకొని విశాఖ వరకు ఉన్న నక్షత్రాలు దేవలోకానికి సమీపంలో దక్షిణం ప్రక్కన సంచరిస్తున్నాయి. అనూరాధ మొదలుకొని భరణి వరకు ఉన్న నక్షత్రాలు యమ లోకానికి సమీపంలో ఉత్తరం ప్రక్కన సంచరిస్తున్నాయి.

- తైత్తిరీయ బ్రాహ్మణం - 1-5-2-7 వచనం

సావిత్రి చయన సందర్భంలో తిథులు, పక్షాలు, ముహూర్తాలు మొదలయిన వాటికి ప్రత్యేక నామాలు చెప్పబడ్డాయి.

శుక్ల పక్షంలో 15 పగళ్ళకు వరుసగా శ్రుతి ఇచ్చిన పేర్లు

1 సంజ్ఞానం, 2 విజ్ఞానం, 3 ప్రజ్ఞానం, 4 జానత్, 5 అభిజానత్, 6 సంకల్పమానం, 7 ప్రకల్పమానం 8 ఉపకల్పమానం, 9 ఉపక్లృప్తం, 10 క్లృప్తమ్, 11 శ్రేయః, 12 వసీయః, 13 ఆయత్, 14 సంభూతమ్, 15 భూతమ్

ఈ పగటి వేళను 15 ముహూర్తాలుగా విభజించి ఆ ముహూర్తాలకు పేర్లు ఏర్పరచింది శ్రుతి.

1 చిత్రః, 2 కేతుః, 3 ప్రభాన్, 4 ఆభాన్, 5 సంభాన్, 6 జ్యోతిష్మాన్, 7 తేజస్వాన్, 8 ఆతపన్, 9 తపన్, 10 అభితపన్, 11 రోచనః, 12 రోచమానః, 13 శోభనః, 14 శోభమానః, 15 కల్యాణః

ఇలాగే శుక్ల పక్ష రాత్రులకు 15కి ఆ రాత్రులలో 15 ముహూర్తాలకు కృష్ణ పక్షంలో 15 పగళ్ళకు, పగటిలో 15 ముహూర్తాలకు, 15 కృష్ణ పక్ష రాత్రులకు, వాటిలో 15 ముహూర్తాలకు సంవత్సరంలో 12 శుక్ల పక్షాలకు, 12 కృష్ణ పక్షాలకు, అధిక మాసంతో కూడా 13 మాసాలకు, పేర్లను ఈ తైత్తిరీయ బ్రాహ్మణం పేర్కొంది. ఒక పూటను 15 భాగాలుగా విభజిస్తే ప్రతి భాగం ఒక ముహూర్తమవుతుంది. ఒక ముహూర్తాన్ని 15 భాగాలు చేసి ఆ భాగాలకు 15 పేర్లు కూడా ఇచట పేర్కొన్నారు. వీటికి క్షుద్ర ముహూర్తాలని పేరు.

ఇక్కడ అగ్నిఋతువు, సూర్యర్తువు, చంద్ర ఋతువు అని మూడు ఋతువులను కూడా పేర్కొన్నారు.

వసంతః చైత్ర వైశాఖ జ్యేష్ఠాషాఢాలు సూర్యర్తువు. శ్రావణ భాద్రపద అశ్వయుజ కార్తీకాలు చంద్ర సంబంధమయిన ఋతువు కావాలి. అప్పుడు వర్షం లేనపుడు వెన్నెల బాగుంటుంది కదా! మార్గశిరం పుష్యం మాఘం ఫాల్గునం అగ్ని ఋతువు కావాలి. అపుడు చలి అధికంగా ఉండడం వల్ల అగ్ని అవసరం అవుతుంది కదా!

తరువాత సంవత్సరాల పేర్లు నాలుగు పేర్కొన బడ్డాయి. 1 ప్రజాపతి, 2 సంవత్సరః, 3 మహాన్, 4 కః

- తైత్తిరీయ బ్రాహ్మణం - 3 కాం. 10 ప్ర. 1 అ

జ్యోతిశ్శాస్త్ర గ్రంథాల్లో 1 సంవత్సరము, 2 పరివత్సరము, 3 ఇదావత్సరము, 4 ఇద్వత్సరము, 5 వత్సరము అని అయిదు సంవత్సరాలుగా పరిగణనం కనబడుతోంది.

పైన పేర్కొన్న నామాల్లో సంవత్సరం ఇప్పటికీ సంవత్సర నామమే. ప్రజాపతి 60 సంవత్సరాలల్లో 5 వ సంవత్సరానికి పేరు. ఈ అవేది ప్రజాపతికి పర్యాయం.

'సమ రాత్రిం దివే కాలే విషువత్'

(రాత్రి పగలు సమంగా ఉండే కాలం విషువత్తు)

(అమరకోశం - 1 కాం. 14 శ్లో)

ఈ విషువత్తును వేదం తెల్పింది. గవామయనమని ఒక సంవత్సర కాలం చేసే యాగం. దీనిని కల్పసూత్రం ఇలా చెప్పింది.

'త్రిషు పరస్సామసు శ్రీవతి గ్రావ్ణాన్ గృహ్ణాతి ఉపయామ గృహీతోస్యాదిత్యేభ్య స్త్వాదిత్యేభ్యో గృహ్ణామితి ప్రథమే హని గృహ్ణాత్యాదిత్యేభ్యస్త్వా ప్రజాభ్య ఇతి ద్వితీయే ప్రజాభ్యస్త్వా ప్రజాపతయ ఇతి తృతీయే. ఏతావానేవావృత్తా నర్వాక్సామసు కామాఢ్వా వృత్తాంశ్చ విషువతి' దీనికి సాయణాచార్యుల వారి వివరణ యిది.

'అథ గవామయనం నామ సంవత్సరం సత్రం, తస్య పూర్వమాస షట్కముత్తరమాస షట్కమితి ద్వౌ భాగౌ, తయోర్మధ్యే విషువన్నామకం ప్రధానమహర్భవతి. తస్య దివసాత్పూర్వభావిని పరస్సామ నామకాని త్రీణ్యహాని సంతి తాని పూర్వస్య మాసషట్కస్యాంతిమాని తథా విషువతోప్యుత్తర భావీన్యవస్థాన్యర్వాక్సామనామకాని త్రీణ్యహాని సంతి. తాన్యుత్తరస్య మాసషట్కస్యాద్యాని.

తత్రాపి పరస్సామ నామకేషు త్ర్యహస్సు క్రమేణోక్తై స్త్రిభిర్మన్త్రైః త్రయోఽతి గ్రాహ్యాః సోమరసా గృహీతవ్యాః. అర్వాక్సామ నామకేషు త్ర్యహస్సు తేషామేవ మన్త్రాణాం విపరీత క్రమేణ త్రయోఽతి గ్రాహ్యా గృహీతవ్యాః. విషువ న్నామకేతు ముఖ్యదివే సమామ్నాత క్రమేణ విపరీత క్రమేణ చోభయం షడతి గ్రాహ్యా గృహీతవ్యాః

(గవామయనమని సంవత్సరం చేసే సత్రయాగం ఉంది. దానికి ముందు ఆరు నెలలు ఒక భాగం. తరువాత ఆరునెలలు ఒక భాగం. వాటి మధ్యలో విషువత్తు అనే ప్రధానమయిన అహస్సు, దానికి ముందు పరస్సామాలనే మూడు అహస్సులుంటాయి. అవి విషువానికి ముందుండే 6 మాసాలకు చివరివి. విషువానికి తరువాత అర్వాక్సామలనే మూడు అహస్సులుంటాయి. అవి విషువత్తు తరువాత ఉండే ఆరుమాసాలకు మొదటివి. పరస్సామాలనే మూడు అహస్సులలో క్రమంగా చెప్పబడిన మూడు మంత్రాలతో అతిగ్రాహ్యాలనే సోమరసాలను గ్రహించాలి. అర్వాక్సామలనే మూడు అహస్సులలో ఆ మంత్రాలతోనే తలక్రిందు క్రమంలో మూడు అతి గ్రాహ్యాలను గ్రహించాలి. విషువత్తు అనే ముఖ్య దినంలో చెప్పబడిన క్రమంలో 3, విపరీత క్రమంలో 3 మొత్తం ఆరు అతిగ్రాహ్యాలను గ్రహించాలి) అని చెప్పారు. ఈ యజ్ఞం విషువత్తు ఆధారంగా జరుగుతుందని స్పష్టం.

ఋగ్వేదం సంవత్సర చక్రాన్ని పేర్కొంది.

ద్వాదశ ప్రధయశ్చక్రమేకం

త్రీణి నభ్యాని క ఉత చికేత

తస్మిన్ సాకం త్రిశతా న శంకవో
ర్పితాః షష్టిర్న చలా చలాసః

- ఋగ్వేదం - 1 మం. 22 అ. 164 సూ. 48 మం.

(పన్నెండు మాసాలనే పరిధులు కల్గినది సంవత్సరమనే చక్రం. దీనికి గ్రీష్మకాలం, వర్షాకాలం, హేమంత కాలమనే నాభిస్థానీయ మయిన ఫలకాలున్నాయి. ఈ కాల చక్రంలో 360 రోజులనే శంకువులున్నాయి. దీని నెవరెరుగ గలరు ?)

ఇలా వేదాల్లో జ్యోతిశ్శాస్త్ర విషయాలనేకం ఉన్నాయి. ఇక్కడ దిఙ్మాత్రంగా చూపడం జరిగింది.

# పరమ తపస్సు

"మనసశ్చేంద్రియాణాంచ హ్యైకాగ్ర్యం పరమం తపః" అని స్మృతి వచనం.

(మనస్సుకు ఇంద్రియాలకు ఏకాగ్రత పరమ తపస్సు.)

యజ్ఞ ప్రక్రియలో నోటితో మంత్రాలనుచ్చరించడం, మనస్సుతో అర్థాన్ని భావించడం, శరీరంతో ఆ ప్రక్రియ నాచరించడం వల్ల ఒక పరమ తపస్సు జరుగుతుంది.

యోగీశ్వరుల సంకల్ప మాత్రంచే వస్తు సమృద్ధి కలుగుతుందని యోగీశ్వరుల జీవితాలు నిరూపిస్తాయి. భగవాన్ శ్రీ సత్యసాయి బాబావారి జీవిత చరిత్రలో ఇలాంటి ఉదంతాలు కోకొల్లలు. 1950 లో దసరా ఉత్సవాలలో పల్లకి ఊరేగింపులో భగవాన్ సత్యసాయిబాబా పూలరేకులను ప్రజలపై వెదజల్లారు. అవి వెండి నాణాలుగా మారి జనం పైన పడ్డాయి.

శ్రీకృష్ణ భగవానుడు ద్రౌపది యింట ఒక చిన్న శాకాన్ని తిని దుర్వాసుని శిష్యులు పదివేల మందికి కడుపు నిండునట్లు చేసిన వృత్తాంతం మహాభారతంలో ఉంది. వేదంలో కూడా ఈ పద్ధతి కనబడుతుంది.

వర్షాహరణ ప్రకరణంలో "దేవశ్శుష్మీవా వర్షాపద ఊర్జానా. వర్షిన వృష్ట్యాద్రిః వర్షిస్తే మహాభాయ"

'దేవశ్శుష్మీవా వర్షాపదే' అనే మంత్రం చెప్పింది.

బర్హిస్సు సమృద్ధి అవడం, కర్మకు లోపం ఏర్పడకుండా ఉండడం ఈ మంత్ర పఠనం ప్రయోజనాలు.)

ఆసాదయితవ్య మిత్యుక్తే యావద్భిర్బర్హిరాస్తరణస్య యుక్తం పర్యాప్తం తావతః సూచితత్వాదేతదుచ్చారణం సమృద్ధ్యై సంపద్యతే తతోన్యూనత్వ లక్షణః కర్మణోపరాధో న భవిష్యతి"

(మంత్రంతో బర్హిస్సును పరచాలి అని చెప్పి వేదిపై పరచడానికి తగినంత బర్హిస్సు పరచాలని సూచింపబడడం వల్ల, మంత్రోచ్చారణం వల్ల బర్హిస్సు సమృద్ధిగా ఉంటుంది. బర్హిస్సు తక్కువవడం వల్ల దోషం కలుగదు.)

— తైత్తిరీయ సంహితా భాష్యం - 188 పుట

ఇక్కడ ఋత్విక్కు ఈ మంత్రం ఉచ్చరించడం చేత ఒకవేళ కొన్ని దర్భలు తగ్గినా ఆసాదనం చేయవలసినన్ని దర్భలు ఆసాదనం చేసినట్లవుతుంది. అంటే మంత్రోచ్చారణ సామర్థ్యం వల్ల దర్భలు సమృద్ధిగా పరచిన ఫలం లభిస్తుందన్నమాట.

ఇది 'ఋషీణాం పునరాద్యానాం వాచమర్థోను ధావతి' (ఆద్యులయిన ఋషుల వాక్కును అనుసరించి అర్థం పరుగెడుతుంది.) అనే భవభూతి మహాకవి వచనాన్ని గుర్తుకు తెస్తుంది. షిర్డీసాయిబాబావారు 'దిగువకు పొమ్ము' అంటే విషం దిగిపోవడం. (శ్రీ సాయిబాబా జీవితచరిత్రము- 194 పుట) శాంతించుము అంటే ఉధృతంగా మండే మంట శాంతించడం. (పై గ్రంథం - పుట 108) ఆగు, ఆగు అంటే వర్షం ఆగడం (పై గ్రంథం - పుట 108)

ఇవన్నీ యోగ సిద్ధుల మహిమాలనుండే ప్రభావాన్ని వెల్లడిస్తాయి. వేదసిద్ధుని వేదమంత్రోచ్చారణ కటువంటి ఫలం కల్గుతుంది. అందుకే వేదాధ్యయన మనుష్యుల సంప్రదాయమయింది. కాని వేదసిద్ధిని సంపాదించడమే కష్టతరం. అన్ని యోగాలు అంతే.

# దేవేంద్రునకు పాపముంటుందా ?

దేవేంద్రుడు విశ్వరూపుణ్ణి సంహరించిన వృత్తాంతం జగద్విదితం. ఆ కృత్యం వల్ల దేవేంద్రునికి బ్రహ్మహత్యా దోషం కలిగిందని కొన్ని స్థలాల్లో, ఆయనకు పాపం లేదని మరికొన్నిచోట్ల కనబడుతుంది. దానిలో తత్త్వాన్ని గ్రహించాలి.

బ్రహ్మసూత్ర భాష్యంలో ఇంద్ర ప్రాణాధికరణంలో కౌషీతకీ బ్రాహ్మణంలో ఉన్న ఇంద్ర ప్రతర్దనాఖ్యాయిక ఉదాహరించబడింది. దానిలో "త్రిశీర్షాణం త్వాష్ట్ర మహనమ్. అరున్ముఖాన్ యతీన్ సాలా వృకేభ్యః ప్రాయచ్ఛమ్. తస్య మే తత్ర లోమచ నమీయతే" అని మూడు శిరస్సులు కల విశ్వరూపుని సంహరించడం, వేదాంత విముఖులయిన యతులను అడవి కుక్కలకు వేయడం అనే కృత్యాల వల్ల దేవేంద్రునికి కేశం కూడ ఊడలేదని తెల్పబడింది.

- బ్రహ్మసూత్ర - 1 అ. 1పా. 28 సూ. 11 అధి.

కాని శ్రీ మద్భాగవతంలో విశ్వరూప వధచే దేవేంద్రునికి బ్రహ్మహత్యా దోషం కలిగిందని, దానినతడు భూమికి, నీటికి, చెట్లకు, స్త్రీలకు పంచి ఇచ్చి వారికి వరాలను ప్రసాదించినాడని ఉంది. - శ్రీమద్భా - 6 స్కం. 9 అ.

శ్రీకృష్ణ యజుర్వేదీయ తైత్తిరీయ సంహితలో గూడ ఈ కథ ఉంది (2 అష్ట - 5 ప్రపా. 1,2 అను.) కావున దేవేంద్రునికి హత్యాదోషం ఉందా? లేదా? అని ప్రశ్న బయలుదేరుతోంది.

బ్రహ్మజ్ఞానం కలవానికి శరీరేంద్రియ మనస్సులచే చేయబడిన దోషాలంటవు. బ్రహ్మవేత్తలలో అగ్రగణ్యుడైన దేవేంద్రునికి బ్రహ్మహత్యా దోషమంటదని చెప్పాలి. కనుక "తస్యై ఇంద్రో బ్రహ్మహత్యాముపాగృహ్ణాత్తాగ్ం సంవత్సరమబిభః" (ఆ విశ్వరూపుని వధచే కలిగిన దోషాన్ని తోసిలితో గ్రహించాడు. అనగా బుద్ధిపూర్వకంగా చేశానని యమ చిత్ర గుప్తాదుల యెదుట అంగీకరించినాడన్నమాట. కాని ప్రాయశ్చిత్తం చేసికోకుండా సంవత్సరం గడిపినాడు. బ్రహ్మహత్యకు భయపడలేదు.) "ఆత్మతత్త్వజ్ఞానేః పాప లేపా భావాద్భృత్య భావః యుక్తః" (ఆ ఆత్మ తత్త్వ జ్ఞానికి పాపమంటదు కనుక అయనకు పాపభయం లేకపోవడం యుక్తమే) అని సాయణాచార్యుల వారు భాష్యములో వివరించారు. కనుక బ్రహ్మహత్యను లోక శ్రేయస్సునకై చేసినట్లంగీకరించి, పాపం తన కంటదని అయన నిర్భయంగా సంవత్సర కాలం గడిపినాడు. - కృష్ణ యజుస్సంహిత - 2 అ. 5 ప్ర. 1 అను.

కాని లోకులు మాత్రం ఇంద్రుడు బ్రహ్మహత్యా పాతకుడని ఆక్రోశించ సాగినారు. ఆ అపవాదాన్ని తొలగించుకొనడానికి ఆ పాపాన్ని భూమ్యాదులకు పంచినాడు.

ఇక్కడ తెలియదగిన విషయమిది. బ్రహ్మజ్ఞానికి సంచిత వర్తమాన కర్మ ఫలా లంటవు. "తదధిగమ ఉత్తర పూర్వాఘయోరశ్లేష వినాశౌ తద్వ్యపదేశాత్" (బ్రహ్మసూత్ర - 4 అ. - 1 పా. - 9 అధి.) అని వ్యాస భగవానుల సూత్రం. ప్రారబ్ధ కర్మను మాత్ర మతడు అనుభవించ వలసి యుంటుంది. బ్రహ్మజ్ఞానియైన దేవేంద్రునికి విశ్వరూప హత్యాదోషం లేదు. కావుననే అయన భయపడలేదు. ప్రాయశ్చిత్తం చేసికోలేదు. కాని ఈ విషయం ఎరుగని లోకులు 'ఇంద్రుడు బ్రహ్మహత్యా పాతకుడని నిందించడం చేత లోక

సంగ్రహార్థం ఆ పాతకాన్ని భూమ్యాదులకు పంచి యిచ్చినాడు.

తనకు లేని దోషాన్ని పంచి యివ్వడమెట్లని ప్రశ్న కలుగుతుంది. చేసిన కర్మకు ఫలమవశ్యముంటుంది. బ్రహ్మజ్ఞాని చేసిన పుణ్యకర్మను అతనిని గౌరవించేవారు, అతనిని ద్వేషించేవారతని పాపాన్ని గ్రహిస్తారు. "తస్య పుత్రాదాయ ముపయన్తి. సుహృద స్సాధు కృత్యామ్. ద్విషన్తః పాపకృత్యామ్' అని శ్రుతి చెబుతోంది. కావున దేవేంద్రునకు విశ్వరూప హత్యా దోషముంటదని చెప్పాలి. కాని విశ్వరూప హత్య వలన దోషం లేదని మాత్రం చెప్పరాదు.

బ్రహ్మజ్ఞానుల దోషాలను వారిని ద్వేషించేవారు గ్రహిస్తారు. దేవేంద్రుని దోషాన్ని భూమ్యాదులు గ్రహించాయని సారాంశం. కాబట్టి దేవేంద్రుడు తనకా హత్యా దోషాలు అంటవని చెప్పుకోవడం సముచితమే.

# స్వాధ్యాయ ప్రవచనాల వల్ల తపోయోగ ఫలాలు

వేద భాష్యాచార్యులయిన సాయణాచార్యుల వారు స్వాధ్యాయము వలన తపః ఫలము, యోగశాస్త్ర ఫలము సిద్ధిస్తాయి కనుక స్వాధ్యాయ పరులకు యోగము, తపస్సు అవసరం లేదని స్వాధ్యాయ బ్రాహ్మణ భాష్యంలో ప్రతిపాదించారు.

'తస్మాత్ స్వాధ్యాయోధ్యేతవ్యః' అనే విధి వాక్యాన్ని వ్యాఖ్యానిస్తూ 'యస్మాత్ స్వాధ్యాయ వ్యతిరేకేణ సుకృత మార్గో న జ్ఞాయతే తస్మాత్ స్వాధ్యాయోధ్యే తవ్యః. గ్రహణాధ్యయనం బ్రహ్మయజ్ఞాధ్యయనంచ కర్తవ్యమ్. తచ్చోభయం పరమ పురుషార్థ సాధనమితి ఉపనిషది నానా మృషీణాం మత భేదోపన్యాస ప్రసంగేన విస్పష్ట మామ్నాతమ్" "స్వాధ్యాయ ప్రవచనే ఏవేతి నాకో మౌద్గల్యః. తద్ధితపస్తద్ధి తపః" ఇతి. సత్యవచన మేవ పరమ పురుషార్థ సాధనమితి రాథీతరమతమ్. కృచ్ఛ్ర చాంద్రాయణాది రూపం తప ఏవ తత్సాధన మితి పౌరుశిష్టేర్మతమ్. మౌద్గల్య స్త్వత్ర రహస్యదర్శీ రహస్యార్థత్వా త్తదేత దుభయ మువాచ. తత్ర గ్రహణార్థ మధ్యయనం స్వాధ్యాయః. గృహీతస్య వేదస్య ప్రత్యహం ప్రతిదినం బ్రహ్మయజ్ఞ రూపేణ పఠనం ప్రవచనం. తే ఏవోత్తమే పురుషార్థ సాధనే. సత్యాదీనా ముత్తమార్థ సిద్ధత్వాత్. యోపి నిరంతరం స్వాధ్యాయం పఠతి తస్యానృత వదనే న ప్రసక్తిః. తపోస్యార్థ సిద్ధమ్. నిషిద్ధ విషయ ప్రవణానామింద్రియాణాం నిగ్రహ ద్వారేణోద్ధృతత్వం వారయతాం

కృచ్ఛ్ర చాంద్రాయణాదినా శరీర శోషణ రూపం తపః క్రియతే. స్వాధ్యాయ పరస్యతు విషయ మాత్ర చింతైవ నాస్తి; కుతో దుష్ట విషయేషు ప్రవృత్తిః.

విషయ ధ్యాన నివృత్త్యర్థ మేవ చిత్తవృత్తి నిరోధరూపం యోగం వక్తుం కృత్స్నం యోగశాస్త్రం ప్రవృత్తమ్. సా చ విషయ ధ్యాన నివృత్తిః స్వాధ్యాయ నిరతస్యానయాసేనైవ సిద్ధా. తత్ర కిమనేన యోగ శాస్త్రేణ, కృచ్ఛ్ర చాంద్రాయణాదినా తపసావా? ఏతత్సర్వ మభిప్రేత్య మౌద్గల్య 'స్తద్ధి తపస్తద్ధి తప' ఇతి ప్రసిద్ధి వాచకేన హి శబ్దేన వీప్సయాచ స్వాధ్యాయ ప్రవచనయో రత్యాదరం దర్శయతి."

- తైత్తిరీయారణ్యకం - 2 ప్ర. - 15 అను. భాష్యం

(స్వాధ్యాయం లేకుండా సుకృత మార్గం తెలియనందువల్ల వేదాన్ని గ్రహణం కోసం అధ్యయనం చేయాలి. బ్రహ్మ యజ్ఞంలో పారాయణం కూడా చేయాలి. అవి రెండూ పరమ పురుషార్థానికి సాధనాలు. ఈ ఉపనిషత్తులో చాలామంది ఋషుల అభిప్రాయాలు చెప్పడం సందర్భంగా 'స్వాధ్యాయ ప్రవచనాలే ఉత్తమ పురుషార్థ సాధనా'లని మౌద్గల్యుడన్నారు. 'అదే తపస్సు అదే తపస్సు' అని స్పష్టంగా చెప్పడం జరిగింది.

సత్యం పలకడమే పరమ పురుషార్థ సాధనమని రాథీతరుని అభిప్రాయం. కృచ్ఛ్రం చాంద్రాయణం వంటి తపస్సే ఆ పురుషార్థ సాధనమని పౌరుశిష్టి అభిప్రాయం. అత్యంత రహస్యవిదుడైన మౌద్గల్యుడు రహస్య విషయాలయిన స్వాధ్యాయ ప్రవచనాలనే రెండూ తపస్సులని చెప్పారు. వేదం కంఠస్థమవడం కోసం అధ్యయనం చేయడం స్వాధ్యాయం. చదివిన వేదాన్ని ప్రతిదినం బ్రహ్మయజ్ఞం రూపంలో పారాయణ చేయడం ప్రవచనం. ఈ రెండూ ఉత్తమ పురుషార్థానికి సాధనాలు. వీటి వల్ల సత్యం [illegible]

గూడా సిద్ధిస్తాయి. నిరంతరం వేదాధ్యయనం చేసేవాడికి అసత్యమాడే అవకాశముండదు. వీరికి తపస్సు చేసిన ఫలం గూడా లభిస్తుంది. శాస్త్రం నిషేధించిన విషయాలపై ఆసక్తితో ఉండే ఇంద్రియాల ఉద్ధతత్వాన్ని వారించడం కోసం కృచ్ఛ్రం, చాంద్రాయణం మొదలయిన వ్రతాల వల్ల శరీరాన్ని ఎండించడ మనే తపస్సు చేస్తారు. స్వాధ్యాయ పరుడికి శబ్ద స్పర్శ రూప రస గంధాలను గురించిన ఆలోచనే ఉండదు. ఇక దుష్ట విషయాలలో వారెందుకు ప్రవర్తిస్తారు ?

విషయాలను ధ్యానం చేయకుండా మళ్ళడం కోసం, చిత్తవృత్తిని నిరోధించడం రూపమయిన యోగాన్ని ఉపదేశించడం కోసం సమస్త యోగ శాస్త్రము ప్రవర్తించింది. స్వాధ్యాయ నిరతుడు ప్రయాస లేకుండానే శబ్ద స్పర్శ రూప రస గంధాలనే విషయాలకు దూరంగా ఉంటున్నాడు. అతనికి యోగశాస్త్రంతో పనేమిటి? కృచ్ఛ్రం, చాంద్రాయణం మొదలయిన తపస్సులతో పనేమిటి?

ఇదంతా మనస్సులో పెట్టుకుని మౌద్గల్యుడు అదే తపస్సు గదా! అదే తపస్సు గదా అని ప్రసిద్ధిని తెలిపే 'హి' శబ్దంతో రెండు సార్లు చెప్పి స్వాధ్యాయ ప్రవచనాల యెడ అత్యాదరాన్ని చూపారు.)

అని సాయణాచార్యుల వారు స్వాధ్యాయ ప్రవచనాలు చేసేవారికి తపఃఫలం యోగఫలం అప్రయత్నంగా సిద్ధిస్తాయని వివరించారు. కనుక వేద పండితులీ విషయం గుర్తించడం వల్ల ఇహపరాలను సులభంగా పొంద గలుగుతారు.

కాని దుష్ట విషయ ప్రవృత్తి ఉన్నవారికి, విషయ ధ్యానం చేసేవారికి తపః ఫలం యోగ ఫలం లభించదని శ్రీ సాయణాచార్యుల వారు తమ వివరణ ద్వారా సూచించారని గమనించాలి.

వేదాధ్యయనం వల్ల యోగ ఫలం సిద్ధించడాన్ని మరికొన్ని ఉక్తులు బలపరుస్తాయి. మనుస్మృతి వేదాధ్యయనాన్ని ఇలా ఆరంభించాలని చెప్తోంది.

శ్లో. బ్రహ్మణః ప్రణవం కుర్యా దాదావంతేచ సర్వదా
స్రవ త్యనోంకృతం పూర్వం పరస్తాచ్చ విశీర్యతే
ప్రాక్కూలాన్ పర్యుపాసీనః పవిత్రై శ్చైవ పావితః
ప్రాణాయామైస్త్రిభిః పూతః తత ఓంకార మర్హతి

(ఎప్పుడూ వేదాధ్యయనానికి ప్రారంభంలో, సమాప్తిలో ఓంకారం చేయాలి. మొదట ఓంకారం చేయకపోతే అధ్యయనం చేసినది మరచిపోతాడు. చివర ప్రణవం చేయకపోతే వేదమే రాదు. తూర్పు కొనలుండేలా వేసుకొన్న దర్భాసనంపై కూర్చొని, చేతికి దర్భ పవిత్రమును ధరించడంచేత పవిత్రుడై మూడు ప్రాణాయామాలు చేసి మరింత శుద్ధుడైన తర్వాత ఓంకారం చేయాలి.) - మనుస్మృతి - 2 అ. --74, 75 శ్లో.

ఇపుడు ప్రాణాయామం చేయడం ఆంధ్ర ప్రాంతంలో అలవాటు లేదు గాని 'శ్రీగురుభ్యో నమః, హరిః ఓం' అని గురువందనం వాచికంగా చేసి హరిని స్మరించి ప్రణవం చేయడం జరుగుతోంది. ఈ గురువందనం గూడా మనుస్మృతి చెప్తోంది.

శ్లో. అధ్యేష్యమాణస్త్వాచాంతో యథా శాస్త్ర ముదఙ్ముఖః
బ్రహ్మాంజలి కృతోధ్యాప్యో లఘువాసా జితేంద్రియః
బ్రహ్మారంభేవసానేచ పాదౌ గ్రాహ్యౌ గురోః సదా
సంహత్య హస్తావధ్యేయం సహి బ్రహ్మాంజలి స్మృతః

(అధ్యయనం చేయటోయే శిష్యుడు శాస్త్రాన్నునుసరించి శుద్ధ వస్త్రం ధరించి, ఇంద్రియాలను జయించి, ఉత్తర ముఖంగా తిరిగి, ఆచమనం చేసి బ్రహ్మాంజలితో ఉండగా గురువు అధ్యయనం చేయించాలి. వేదం ప్రారంభించే ముందు, చివర గురువు పాదాలు పట్టుకొని నమస్కరించాలి. చేతులు కట్టుకుని అధ్యయనం చేయాలి. అదే బ్రహ్మాంజలి.)

తూర్పుగా తిరిగి అధ్యయనం చేయవచ్చని 'ప్రాఙ్ముఖో దక్షిణత శ్శిష్య ఉదఙ్ముఖోవా' అనే గౌతమ స్మృతి తెలుపుతుంది. 'ప్రాణాయామాస్త్రయః పంచదశ మాత్రాః' అని గౌతమ ముని చెప్పడం వల్ల పదిహేను మాత్రల కాలంతో ఒక్కొక్క ప్రాణాయామం చొప్పున 3 సార్లు ప్రాణాయామం చేయాలి.

వేదాన్ని ఆరంభించేటప్పుడు ఓంకారాన్ని ప్లుతంగా ఉచ్చరించాలని 'ఓమభ్యాదానే' అని పాణిని ముని తెలిపారు. - అష్టాధ్యాయి - 8-2-87 సూ.

'తతః క్షీయతే ప్రకాశావరణమ్' ( ప్రాణాయామం వల్ల మనస్సుకు ప్రకాశ రూపమయిన వివేక జ్ఞానానికి ఆవరణ మయిన అజ్ఞానం తొలగుతుంది.) "ధారణాసుచ యోగ్యతా మనసః" ( ప్రాణాయామం వల్ల మనస్సుకు ధారణలు చేసే యోగ్యత వస్తుంది.) - యోగ సూత్రములు - 2 పా. 52, 53 సూ.

'దేశ బంధ శ్చిత్తస్య ధారణా' (చిత్తాన్నొకచోట నిలపడమే ధారణ) అని పతంజలి పేర్కొన్నారు. - యోగ సూత్రములు - 3 పా. 1 సూ.

మంత్ర ధ్యానంతో ప్రణవ ధ్వనిచే కుండలిని మేల్కొని సహస్రార పద్మాన్ని తాకుతుందని, అక్కడ నుండి అమృతం వర్షిస్తుందని చెప్పారు.

శ్లో. మూలాధారే ధ్రువం [illegible]
[illegible]

మూలాధారా త్పరః పద్మం స్పృశతి విద్యుతా కృతిః
తయా స్పృష్ట శిరః పద్మాదమృతౌఘ ప్రవర్షతి

వేదాధ్యయనం చేసేటపుడు, ప్రధానంగా సంహితాధ్యయనంలో ఎడతెగకుండా గు[illegible]కుండా [illegible]వల్ల యోగ శాస్త్రంలో ప్రధానమైన ఉడ్యానబంధ మేర్పడుతుంది.

శ్లో. బద్ధో యేన సుషుమ్నాయాం ప్రాణ స్తూడ్డీయతే యతః
తస్మా దుడ్డీయనాఖ్యోయం యోగిభి స్సముదాహృతః

(కట్టుపడియున్న ప్రాణము, ఉడ్డీయన బంధంచేత సుషుమ్నా నాడియందు పైకెగురుతుంది కనుక ఈ బంధానికి ఉడ్డీయన మని పేరు వచ్చింది. ఉడ్డీయన మంటే పైకి ఎగరడం.)

శ్లో. ఉదరే పశ్చిమం తానం నాభే రూర్ధ్వంచ కారయేత్
ఉడ్డీయానో హ్యసౌ బన్ధో మృత్యుమాతఙ్గ కేసరీ

(కడుపునందు నాభికి పై భాగమును క్రింది భాగాన్ని వీపును తాకే విధంగా వెనుకకు లాగాలి. ఇదే ఉడ్డీయన బంధం. ఇది మృత్యువనే ఏనుగుకు సింహం వంటిది.

శ్లో. ఉడ్డీయానంతు సహజం గురుణా కథితం సదా
అభ్యసే త్సతతం యస్తు వృద్ధోపి తరుణాయతే

(గురూపదేశించిన సహజమైన ఈ ఉడ్డీయన బంధాన్ని నిరంతరం అభ్యాసం చేసే వృద్ధుడు కూడా యౌవనవంతుడవుతాడు.)

శ్లో. నాభే రూర్ధ్వ మధశ్చాపి తానం కుర్యాత్ప్రయత్నతః
షణ్మాస మభ్యసే న్మృత్యుంజయత్యేవ న సంశయః

(నాభికి పై భాగం, క్రింది భాగం ప్రయత్నపూర్వకంగా వెనుకకు లాగడం వల్ల విస్తరించాలి. ఇలా ఆరు నెలలు అభ్యసించినవాడు మృత్యువును జయిస్తాడు. సంశయం లేదు.)

శ్లో. సర్వేషా మేవ బంధానాముత్తమో హ్యుడ్డియానకః
ఉడ్డియానే దృఢే బద్ధే ముక్తి స్స్వాభావికీ భవేత్

(బంధాలన్నింటిలోకి ఉడ్డీయన బంధముత్తమం. ఈ బంధాన్ని దృఢంగా అభ్యసిస్తే ముక్తి స్వభావం చేత సిద్ధిస్తుంది.)

- హఠయోగప్రదీపిక - 3 ఉప. - 56, 58, 59, 60, 61 శ్లో.

వేదసంహితను స్వరసహితంగా చదవడం వల్ల సహజంగా ఉడ్డీయన బంధమేర్పడడం, దానివల్ల పైన చెప్పిన లాభాలు కలిగే అవకాశముంది.

ఉపనయనం వేదాధ్యయనం అయిన వారు తమకుపనయనం వల్ల శక్త్యుద్బోధం జరగలేదని తలచినపుడొక మంత్ర సిద్ధుని ద్వారా శక్త్యుద్బోధం కోసం ప్రయత్నించాలి. మొదట ఉపనయనంలో శక్త్యుద్బోధం కలిగి తరువాత అశ్రద్ధ, అనాచారాల వల్ల ఆ శక్తిని కోల్పోయినవారు 10 వేల సార్లు గాయత్రీ మంత్ర జపం చేయడం వల్ల వారిలో మరల దివ్యశక్తి మేల్కొంటుంది.

మంత్ర శాస్త్ర సంప్రదాయంలో భూశుద్ధి, భూతశుద్ధి, పాప పురుష దహనం, అంతర్మాతృకాన్యాసం, బహిర్మాతృకాన్యాసం చేయడం వల్ల గూడ దివ్యశక్తి మేల్కొనడం జరుగుతోంది.

ఆశ్రమానుగుణమైన బ్రహ్మచర్యాన్ని పాటించడం వల్ల 'ఓజస్సు' అనే 8వ ధాతువు ఏర్పడుతుంది.

శ్లో. రసాదితః క్రమాత్పాకః శుక్రాన్తేషు తు ధాతుషు
శుక్ర పాకాత్పరయం ఓజో దీపో నామాష్టమీ దశా
క్షేత్రజ్ఞస్యతదోజస్తు కేవలాశ్రయ ఇష్యతే
యథా స్నేహః ప్రదీపస్య యథాభ్రమశతహ్రదః

- ప్రపంచ సారతంత్రం

(అన్నరసం క్రమంగా పరిణతమయి శుక్రం వరకు ఉన్న 7 ధాతువులుగా పరిణమిస్తుంది. శుక్రం గూడా పరిణతి పొందితే ఓజస్సనే 8వ దశ ఏర్పడుతుంది. 'నూనె దీపానికి, మేఘం పిడుగు కాంతికి అధారమయినట్లు ఓజస్సు క్షేత్రజ్ఞునికి ముఖ్యమయిన ఆశ్రయం.)

అని శ్రీ శంకర భగవత్పాదుల వారు చెప్పారు. కనుక సాధకుడు ఓజస్సును సంపాదించడం చాలా ప్రయోజనకరం.

మంత్రశాస్త్రంలో మంత్రం పురశ్చరణ వల్ల శక్తి వంతం అవుతుందంటారు. అలాగే 'ఛందసాగ్ం స్వాధ్యాయేన' అని శ్రుతి 'స్వాధ్యాయం వల్ల ఛందస్సు శక్తిమంతం అవుతుందని చెబుతోంది. కనుక నిష్కామంగా చేసే స్వాధ్యాయ ప్రవచనాలు ప్రధానంగా వేద పండితునికి సత్య తపో యోగ ఫలాలను ప్రసాదిస్తాయని నిశ్చయంగా చెప్పవచ్చును.

కాన స్వాధ్యాయ ప్రవచనాల వల్ల సత్య తపో యోగ ఫలాలు లభిస్తాయని సాయణాచార్యులు తెల్పడం సముచితంగా ఉంది.

కాని వేద పండితులందరికీ ఇట్టి పరిణత స్థితి కలుగుతోందా! కలుగకపోతే ఏం చేయాలని ప్రశ్నలున్నాయి. సాయణాచార్యులు పైన తెల్పినట్లు దుష్ట విషయ ప్రవృత్తి, విషయ ధ్యానం అనే దోషాలుంటే వాటిని తొలగించుకోవాలి.

మంత్ర శాస్త్ర సంప్రదాయంలో మంత్ర సిద్ధిని పొందిన మహనీయుడు చెవిలో మంత్రం చెప్పడం వల్ల శక్తిపాతం జరిగి శిష్యునిలో దివ్యశక్తి మేల్కొంటుంది. ఈ విధానాన్ని దీక్ష అంటారు. అలాగే బ్రహ్మచారికి వేదసిద్ధుడైన గురువరేణ్యుడు చేసే శక్తి పాతమే ఉపనయనం. కనుక ఉపనయనం లోనే శిష్యునిలో దివ్యశక్తి మేల్కొనాలి. కాని ఇప్పుడు తండ్రులే ఉపనయనం చేయడం జరుగుతోంది. తండ్రి వేద సిద్ధుడు కాకపోవడం వల్ల శిష్యునిలో దివ్యశక్తి ప్రబోధం జరుగక పోవచ్చు. కనుక ఉపనయనం చేయదలచిన తండ్రి ఉపనయనం చేయడానికి ముందు కనీసం 12 వేలు గాయత్రీ మంత్రం జపించిన పిదప ఉపనయనం చేస్తే శిష్యునిలో దివ్యశక్తి ప్రబోధానికి అవకాశం ఉంటుంది.

– 'ఉపనయన ప్రయోగం' యాజుష పూర్వ ప్రయోగం – 13 పుట,

గోమతం నారాయణ శాస్త్రి, మైసూర్

బ్రహ్మచర్యం, ఉపనయనం, ఓంకారం, దర్భలు, ప్రాణాయామం మొదలయిన వాటివల్ల శక్త్యుద్బోధం జరిగితే తరువాత స్వర పూర్వకమయిన వేదమంత్రోచ్చారణ వల్ల యోగ ఫల ప్రాప్తి కలుగుతుందని సారాంశం.

# వేదోపబృంహణము

"ఇతిహాస పురాణాభ్యాం వేదం సముప బృంహయేత్"

అను పురాణ వచనమును శ్రీకృష్ణ యజుర్వేద భాష్యోపోద్ఘాతములో శ్రీ సాయణాచార్యులుదాహరించారు.

'వేదోప బృంహణార్థాయ తావ గ్రాహయత ప్రభుః'

అని వాల్మీకి రామాయణంలో ఉంది. ఇతిహాస పురాణాలచే వేదార్థాన్ని విస్తరించుకోవాలి. అపుడే దానికి స్పష్టత ఏర్పడుతుంది. సందేహాలు తీరుతాయి.

శ్రీ కృష్ణయజుర్వేదారణ్యకంలో ౫వ ప్రపాఠకంలో (1 అ.) ప్రవర్గ్య నిష్పత్తి ప్రకరణంలో ఒక ఉపాఖ్యానం ఉంది.

శ్రు - దేవావై సత్ర మాసత. ఋద్ధి పరిమితం యశస్కామాః.
తేఽబ్రువన్. యన్నః ప్రథమం యశ ఋచ్ఛాత్. సర్వేషాం
నస్త త్సహా సదితి. తేషాం కురుక్షేత్రం వేదిరాసీత్.
తస్యై ఖాండవో దక్షిణార్ధ ఆసీత్. తూర్ఘ్న ముత్తరార్ధః.
పరీణ జ్జఘనార్ధః. మరవ ఉత్కరః. తేషాం మఖం వైష్ణవం యశ ఆర్ఛత్.

(వివృతి - బుద్ధిపరిమితం = సాధన ద్రవ్య సమృద్ధ్యా పరితో నిర్మితం. మరవో జలరహితా భూప్రదేశా ఉత్కర రూపా అభవన్. వేదేరుత్తర భాగే పాంసు తృణాదయో యత్ర ప్రక్షిప్యన్తే సోయ ముత్కరః. తస్యాం వేద్యాముపవిష్టానాం తేషాం దేవానాం మధ్యే వైష్ణవం మఖం విష్ణు స్వామికం సత్రం యశః ప్రాప్నోత్. తస్మిన్ సత్రే విష్ణు శబ్ద వాచ్యో యజ్ఞాభిమానీ దేవో గృహపతిత్వేన దీక్షితః. అతో విష్ణుః సత్రం కృతవాన్ ఇత్యేవం విష్ణు నామ్నా యశ అభూత్.)

శ్రు - తస్య కామయత. తేనా పాక్రామత్. తం దేవా అన్వాయన్. యశోవ రురుత్సమానాః. తస్యాన్వాగతస్య సవ్యాద్ధను రజాయత. దక్షిణాదిషవః. తస్మాదిషు ధన్వం పుణ్యజన్మ. యజ్ఞ జన్మాహి. తమేకగ్ం సంతం బహవో నాభ్య ధృష్ణువన్. తస్మాదేక మిషు ధన్వినం బహవో ఽనిషు ధన్వా నాభి ధృష్ణువన్తి.

(వివృతి - తద్యశో మహ్యమేవాస్తు నాన్యేషామితి విష్ణుర్నితరామకామయత. తేన యశసా సహ ఇతరదేవ సకాశాత్స్వయమపాక్రామత్. తద్యశః అవరోద్ధుం దేవా విష్ణుమన్వ గచ్ఛన్. నాభిధృష్ణువన్తి=అభిభవితుంనశక్నువన్తి.)

శ్రు - సోస్మయత. ఏకం మా సన్తం బహవో నాభ్య ధర్షి షురితి తస్య సిష్మియాణస్య తేజోఽపాక్రామత్. తద్దేవా ఓషధీషు న్యమృజుః. తే శ్యామాకా అభవన్. స్మయాకా వై నామైతే. తత్స్మయాకానాగ్ం స్మయాకత్వం. తస్మా ద్దీక్షితే నాపి గృహ్యాస్మేతవ్యం. తేజసో ధృత్యై.

శ్రు - స ధనుః ప్రతిష్కభ్యా తిష్ఠత్. తా ఉపదీకా అబ్రువన్ వరం వృణామహై. అథ వ ఇమగ్ం రంధయామ. యత్రక్వచ ఖనామ. తదపోఽభి తృణ దామేతి. తస్మాదుపదీకా యత్ర క్వచ ఖనంతి. తదపోఽభి తృందంతి.

వారే వృతగ్గ్ం వ్యాసాం. తస్య శమ్యాపరావయన్. తస్య ధనుర్విప్రవమాణగ్గ్ం శిర ఉద వర్తయత్. తద్ద్యావా పృథివీ అను ప్రావర్తత. యత్ప్రావర్తత. తత్ప్రవర్గ్యస్య ప్రవర్గ్య త్వం. యద్ఘ్రాం ఇత్య పతత్. తద్ఘర్మస్య ఘర్మత్వం. మహతో వీర్య మపప్తదితి. తన్మహా వీరస్య మహావీరత్వం. యదస్యాః సమభరన్. తత్సమ్రాజ్ఞః సమ్రాట్త్వమ్.

(వివృతి - ప్రతిష్టభ్య = ధనుషః ఊర్ధ్వకోటిం చిబుకస్య అధస్తాత్ స్థాపిత సధితే దృఢ మవష్టభ్య, ఉపదీకాః = పిపీలికా సమానాః క్షుద్ర జంతవః వల్మీకస్య నిర్మాతారః, రంధయామః = సాధయామః

అపః అభిప్రాప్య తృణదామ = ప్రమీతరవామ,

తృందంతి = ప్రమీకుర్వన్తి, వారేవృతం = వరేణ సంపాదితం.

విప్రవమాణం = విస్తరేణ ఊర్ధ్వం ప్రవర్తమానం,

శిర ఉదవర్తయత్ = ఛిత్వా ఊర్ధ్వం ప్రావర్తయత్

అపప్తత్ = సారభూతం శిరః పతితం, సమభరన్=దేవాః తచ్ఛిరః సమాదాయయోజితవన్తః)

శ్రు - తగ్గ్ స్తృతం దేవతాస్త్రేధావ్య గృహ్ణత. అగ్నిః ప్రాతస్సవనం. ఇంద్రో మాధ్యం దినగ్గ్ం సవనం. విశ్వేదేవాస్తృతీయ సవనం. తేనాప శీర్ష్ణా యజ్ఞేన యజమానాః. నాశిషో వారుంధత. న సువర్గం లోక మభ్య జయన్.

(వివృతి - స్తృతం = శిరోరాహిత్యేన హింసితం

న + అవారుంధత = నప్రాప్తవన్తః)

శ్రు - తే దేవా అశ్వినా వబ్రువన్. భిషజౌ వై స్థః. ఇదం యజ్ఞస్య శిరః ప్రతి ధత్తమితి. తావ బ్రూతాం వరం వృణావహై. గ్రహ ఏవ నావత్రాపి గృహ్యతామితి. తాభ్యామేత మాశ్విన మ గృహ్ణన్. తావేతద్యజ్ఞస్య శిరః ప్రత్యధత్తాం. యత్ప్రవర్గ్యః. తేన సశీర్ష్ణా యజ్ఞేన యజమానాః. అవా శిషోరుంధత. అభి సువర్గం లోకమజయన్

(వివృతి - ప్రతిధానం నామ శరీరే పునస్సంధానం. ప్రవర్గ్య ఇత్యేతన్నామకం యత్కర్మ త దేవ యజ్ఞ శరీరే ప్రతిహితం శిరః)

శ్రు - యత్ప్రవర్గ్యం ప్రవృణక్తి. యజ్ఞస్యైవ తచ్ఛిరః ప్రతిదధాతి. తేన సశీర్ష్ణా యజ్ఞేన యజమానః । అవాశిషో రుంధే. అభి సువర్గం లోకం జయతి. తస్మాదేష ఆశ్విన ప్రవయా ఇవ. యత్ప్రవర్గ్యః.

(వివృతి - ప్రవర్గ్యాఖ్య కర్మవిశేషః ఆశ్విన ప్రవయా ఇతి. ఆశ్విన మంత్రాః ప్రవయనః ప్రవృద్ధాః అస్మిన్ ప్రవర్గ్యే సోయమాశ్విన ప్రవయాః. ఇవ శబ్దః ఏవకారార్థః)

దేవతలు సమృద్ధమయిన సాధన ద్రవ్యములతో యశస్సును కోరి సత్ర యాగమును చేసిరి. ఆ యాగము వలన కలుగు కీర్తి వారందరికి కలుగవలెనని వారనుకొనిరి. వారికి కురుక్షేత్రము వేది అయినది. ఖాండవము దక్షిణార్ధము, తూర్ఘ్నమను ప్రదేశముత్తరార్ధము, పరీణత్ అనుచోటు వెనుక భాగము, నీరులేని మరు ప్రదేశము ఉత్కరము (యజ్ఞవేదికుత్తర భాగమున ధూళి, గడ్డి మొదలగునవి పడవేయు ప్రదేశము) అయ్యెను. ఆ సత్రమునందు యజ్ఞము నభిమానించు విష్ణువు యజమానునిగా యజ్ఞ దీక్షను స్వీకరించెను. కావున విష్ణువు యాగమును చేసినను కీర్తి వచ్చెను. ఆ యశస్సుతో విష్ణు వప్పుడి

నుండి వెడలి పోయెను. తమ అందరికి దక్కవలసిన కీర్తి విష్ణువొక్కునికి దక్కుట దేవతలకు నచ్చలేదు. కావున వారాయన వెంట బడిరి. కాని అయన నేమీ చేయలేకపోయిరి.

వారందరు తన నొక్కనిని ఏమియు చేయలేక పోవుటచే విష్ణువునకు నవ్వు వచ్చెను. నవ్వినపుడు అతని తేజస్సు వెలుపలికి వచ్చెను. దేవతలా తేజస్సును తమ శక్తిచే ఆకర్షించి ఓషధులలో ఉంచిరి. ఆ ఓషధులు శ్యామాకములు. కనుక దీక్షితుడు తన తేజస్సును రక్షించుకొనుటకు నోటిని మూసికొని నవ్వవలెను గాని నోరు తెరచి పైకి గట్టిగా నవ్వరాదు.

విష్ణువు తన ధనుస్సు పైకొనను గడ్డమునకు క్రింద కంఠము పీద ఆనించి నిలబడెను. (దేవతలాయనపై ప్రతీకారము కొరకు ఉపదీకలను పురుగులను ఆ వారి త్రాటిని కొరుకుడని కోరిరి.) ఆ పురుగులు మాకు వరము నిచ్చినచో కొరుకుదుమన్నవి. వాటి వరమిది. అవి త్రవ్విన చోట తడిసి ద్రవముగా కావలెను. వారు వరమిచ్చిరి. ఆ పురుగులు వారి త్రాటిని తిన్నవి. ధనుస్సుపైకొన పైకి విసురుగా తగులుటచే శిరస్సు తెగి ఎగిరి పడినది. ఆ యజ్ఞాధిష్ఠాన దేవత అయిన విష్ణువు శరీరమును దేవతలు మూడు భాగములుగా గ్రహించిరి. అందొక భాగమును అగ్ని గ్రహించెను. అది ప్రాతస్సవనము. రెండవ భాగమయిన మాధ్యందిన సవనమును ఇంద్రుడు గ్రహించెను. విశ్వే దేవతలు మిగిలిన తృతీయ సవనమును గ్రహించిరి. దేవతలు శిరస్సు లేని యజ్ఞమును చేసిరి. వారి కోరిక తీరలేదు. వారు స్వర్గమును పొందలేదు.

దేవతలు అశ్వినీ దేవతలతో చెప్పిరి. "మీరు ప్రసిద్ధ వైద్యులు. ఈ యజ్ఞ పురుషునికి శిరస్సు అతికించుడు." అశ్వినులు వరమిమ్మని కోరిరి.

అశ్విని దేవతలకు కూడ యజ్ఞములో సోమము నివ్వ వలెననెడి వారి కోరికను దేవతలంగీకరించిరి. అశ్విని దేవతలు ప్రవర్గ్యముతో యజ్ఞ పురుషుని శిరస్సు సదికిరి. అపుడు దేవతల యజ్ఞము సఫల మయ్యెను. వారి కోరికలు తీరెను. వారు స్వర్గమును పొందిరి.

ఈ గాథ ప్రవర్గ్యమను కర్మను ప్రస్తుతించుట కేర్పడినది. దీని వలన ఒక దినమందు చేయ దగిన ప్రాతస్సవన మాధ్యందిన సవన, తృతీయ సవన కర్మలు యజ్ఞ పురుషుడైన విష్ణు స్వరూపములనియు, ప్రవర్గ్య కర్మ అయనకు శిరస్సు వంటిదని తెలినది.

దేవీ భాగవత పురాణమున హయగ్రీవావతార కథ కనబడును.

## హయగ్రీవావతారము - దేవీ భాగవతము

మునయః

ప్రశ్న : యమూర్త్యా మాధవ స్యాపి గతో దేహాత్పునః పరం
హయగ్రీవ స్తతో జాతః సర్వకర్తా జనార్దనః ....
తస్యాపి వదనం ఛిన్నం దైవయోగా త్కథం తదా
తత్సర్వం కథయాఽస్మాకం విస్తరేణ మహామతే.

సూతః : కదాచిద్దారుణం యుద్ధం కృత్వా దేవ స్సనాతనః
దశవర్ష సహస్రాణి పరిశ్రాంతో జనార్దనః
సమేదేశే శుభే స్థానే కృత్వా పద్మాసనం విభుః
అవలంబ్య ధనుస్సజ్యం కంఠ దేశే ధరా స్థితం
దత్వా భారం ధనుష్కోట్యాం నిద్రామాప రమాపతిః

తదా కాలేన కియతా దేవాస్సర్వే సవాసవాః
బ్రహ్మేశ సహితా స్సర్వే యజ్ఞం కర్తుం సముద్యతాః
గతాస్సర్వేథ వైకుంఠం ద్రష్టుం దేవం జనార్దనం
దదృశుస్తే తదేశానం యోగనిద్రా వశం గతం
చిన్తామాపుస్సురా స్సర్వే బ్రహ్మరుద్ర పురోగమాః
తానువాచ తతశ్శక్రః కిం కర్తవ్యం సురోత్తమాః
నిద్రాభంగః కథం కార్యః చిన్తయన్తు సురోత్తమాః ...
ఉత్పాదితా తదా వమ్రీ బ్రహ్మణా పరమేష్ఠినా
తయా భక్షయితుం తత్ర ధనుషోగ్రంధరాశ్రితం
భక్షితేగ్రే తదాఽ నివర్ణం గమిష్యతి శరాసనం
తదా నిద్రా విముక్తో సౌ దేవ దేవో భవిష్యతి
స వమ్రీం సందిదేశాథ దేవ దేవ స్సనాతనః
తమువాచ తదా వమ్రీ దేవ దేవస్య మా పతేః
నిద్రా భంగః కథం కార్యో దేవస్య జగతాం గురోః
కిం ఫలం భక్షణాద్దేవ యేన పాపం కరోమ్యహం

బ్రహ్మ : తవ భాగం కరిష్యామో మఖ మధ్యే యథా క్రమం
హోమ కర్మణి పార్శ్వేన హవిర్దానా తృపిష్యతి
తంతే భాగం విధాయేహ కురు కార్యం త్వరాన్వితా
ఇత్యుక్తా బ్రహ్మణా వమ్రీ ధనుషోగ్రం త్వరాన్వితా
చఖాద సంస్థితం భూమౌ విముక్తా జ్యాతదా భవత్
ప్రత్యంచాయాం విముక్తాయాం ముక్తా కోటి స్తథోత్తరా

శబ్ద స్సుమ భవ ద్ఘోరః తేన త్రస్తా స్సురా స్తదా
చింతామాపు స్సురా స్సర్వే కిం భవిష్యతి దుర్దివే
ఏవం చింతయతాం తేషాం మూర్ధా విష్ణో స్సకుండలః
గతస్స ముకుటః క్వాపిదేవదేవస్య తాపసాః
శిరోహీనం శరీరంతు దదృశాతే విలక్షణం
చింతాసాగర మగ్నాశ్చ రురుదు శ్శోక కర్శితాః
క్రందమానాం స్తదా దృష్ట్వాదేవాంశ్చైవ పురోగమాన్
బృహస్పతి స్తదోవాచ శమయన్వేదవిత్తమః
రుదితేన మహాభాగాః క్రందితేన తథాపికిమ్
ఉపాయశ్చాత్ర కర్తవ్యః సర్వథా బుద్ధి గోచరః

బ్రహ్మ : అవశ్యమేవ భోక్తవ్యం కాలేనాపాదితం చయత్
శుభం వాప్యశుభం వాపి దైవం కోతిక్రమేత్పునః
చింతయంతు మహామాయాం విద్యాం దేవీం సనాతనీం
సావిధాస్యతి నః కార్యం నిర్గుణా ప్రకృతిః పరా
ఇత్యుక్త్వాసై సురాన్వేధా నిగమానాదిదేశహ
దేహ యుక్తాన్ స్థితానగ్రే సురకార్యార్థ సిద్ధయే
స్తువన్తు పరమాం దేవీం బ్రహ్మవిద్యాం సనాతనీం
తచ్ఛ్రుత్వా వచనం తస్య వేదా స్సర్వాఙ్గ సుందరాః
తుష్టువుః జ్ఞాన గమ్యాంతాం మహామాయాం జగత్స్థితామ్
తామువాచ తదా వాణీచాకాశస్థా శరీరిణీ
శృణ్వన్తు కారణం చాస్య యద్గతం వదనం హరేః

ఉదధేస్తనయాం విష్ణుః సంస్థితా మస్తికే ప్రియామ్
జహాస వదనం వీక్ష్య తస్యాస్తత్ర మనోరమమ్
తతః కోపయుతా జాతా మహాలక్ష్మీ స్తమో గుణా
కేనచిత్ కాలయోగేన దేవ కార్యార్థ సిద్ధయే
ప్రవిష్టా తామసీ శక్తి స్తస్యా దేహేతి దారుణా
శనైః స్సముపా చేదం ఇదం పతతు తే శిరః
స శీర్షం వాసుదేవస్తం కరోమ్యద్య యథా పురా
శిరోస్య శాపయోగేన నిమగ్నం లవణా మ్బుధౌ
పురా దైత్యో మహా బాహుర్హయగ్రీవేతి విశ్రుతః
తపశ్చక్రే సరస్వత్యా స్తీరే పరమ దారుణం
తదాహం తామసం రూపం కృత్వా తత్ర సమాగతా
సింహోపరి స్థితా తత్ర తమవోచం దయాన్వితా
వరం బ్రూహి మహాభాగ దదామి తవ సువ్రత
దృష్ట్వా రూపం మదీయం సప్రేమోత్ఫుల్ల విలోచనః
హర్షాత్తు పూర్ణ నయన స్తుష్టావ సత మాం తదా

శ్రీ దేవ్యువాచ : కింతే భీష్టం వరం బ్రూహి వాఞ్ఛితం యద్దదామి తత్
పరితుష్టాస్మి భక్త్యాతే తపసా చాద్భుతేనచ

హయగ్రీవః : యథామే మరణం మాతర్నభవేత్తథా కురు
భవేయ మమరో యోగి తథా జేయ స్సురా సురైః

శ్రీదేవి : జాతస్య హి ధ్రువో మృత్యుర్ధ్రువం జన్మమృతస్యచ
ఏవం త్వం నిశ్చయం కృత్వా మరణే రాక్షసోత్తమ
వరం వరయ చేష్టం తే విచార్య మనసాఖిలం

హయ : హయగ్రీవాచ్చమే మృత్యుర్నాన్యస్మా జ్జగదంబికే
ఇతిమే వాంఛితం కామం పూరయస్వ మహోగతం

శ్రీదేవి : హయగ్రీవాద్భృతే మృత్యుర్నతే నూనం భవిష్యతి
ఇతి దత్వా వరం తస్మై అంతర్ధానం గతాతదా
సపీడయతి దుష్టాత్మా మునీన్వేదాంశ్చ సర్వతః
తస్మాచ్ఛీర్షం హయాస్యస్య సముద్ధృత్య మహోహరం
దేహేత్ర విశిరో విష్ణో స్త్వష్టా సంయోజయిష్యతి
హయగ్రీవో భ భగవాన్హనిష్యతి తమాసురం
దేవాస్తదాతి సంతుష్టా స్తమూచుర్దేవ శిల్పినమ్
కురు కార్యం సురాణాం వై విష్ణో శ్శీర్షాభి యోజనం
దానవ ప్రవరం దైత్యం హయగ్రీవో హనిష్యతి
ఇతి శ్రుత్వా వచస్తేషాం త్వష్టా వాజి త్వరాన్వితః
వాజి శీర్షం చకర్తా శు ఖడ్గేన సుర సన్నిధౌ
విష్ణోశ్శరీరే తే నాశు యోజితం వాజి మస్తకం
హయగ్రీవో హరిర్జాతో మహామాయా ప్రసాదతః
కియతా తేన కాలేన దానవో మద దర్పితః
నిహత స్తరసా సంఖ్యే దేవానాం రిపురోజసా
య ఇదం శుభమాఖ్యానం శృణ్వన్తి భువి మానవాః
సర్వ దుఃఖ వినిర్ముక్తాస్తే భవంతి న సంశయః

- దేవీ భాగవతము - 1 స్కం. 5 అధ్యాయము - 112 శ్లో.

దీని సారమిది. ఒకసారి జనార్ధనుడు 10 వేల సంవత్సరములు దారుణ యుద్ధము చేసి అలసట పొందెను. ఒకచోట ధనస్సును తంత్రమందాను

కాని పద్మాసనములో కూర్చుని యుండగా నిద్ర వచ్చెను. అపుడు బ్రహ్మాది దేవతలు యజ్ఞము చేయదలచి జనార్దనుని దర్శించుటకు వైకుంఠమునకు వచ్చిరి. ఆ సమయమున యోగ నిద్రలో నున్న విష్ణువును మేల్కొల్పుటకు వమ్రి యను పురుగును బ్రహ్మ సృష్టించెను. అది 'నిద్రా భంగము చేయుట పాపము కదా! దానిని చేయుట వలన నాకు ఫలమేమి?' అన్నది. బ్రహ్మ "హోమము చేయునపుడు ప్రక్కల పడిన హవిస్సు నీ కాహారమగు"నని వరమిచ్చెను. వమ్రి ధనురగ్రమును భక్షించెను. కావున నారి తెగి ధనువు కొన తగులుటచే విష్ణువు శిరస్సు తెగి ఎక్కడో పడినది. దేవతలు రోదించు చుండగా ఆ యాపద తొలగుటకు మహామాయను స్తుతించుడని వేదములకు బ్రహ్మ ఉపదేశించెను. వారు స్తుతించిరి. అపుడదృశ్యముగానున్న మహామాయ ఆ దేవతలతో 'ఒకప్పుడు తమోగుణావిష్ట అగు లక్ష్మీదేవి శాపముచే దైవ యోగమున నిట్లు జరిగినది. శ్రీహరి శిరస్సు లవణ సముద్రములో మునిగినది.

పూర్వము హయగ్రీవుడను దానవుడు సరస్వతీ తీరములో పరమ దారుణ తపస్సు చేసెను. నేను తామస రూపముతో దర్శన మిచ్చితిని. 'నేను అమరుడను, సురాసురుల కజేయుడను కావలెనని అతడు కోరెను'. పుట్టిన వానికి మృత్యువు ధ్రువము కావున అది విడచి మరియొకటి కోరుకొమ్మంటిని. అతడు 'గుఱ్ఱపు శిరస్సు గలవానిచే తనకు మృత్యువు కలుగవలెనని కోరెను. నేనా వరము నిచ్చితిని. ఆ దుష్టుడు మునులను వేదములను పీడించుచున్నాడు. కావున విష్ణువునకిపుడు హయ శిరస్సును త్వష్ట ప్రజాపతి అతుకును. హయగ్రీవుడయిన విష్ణువు దైత్యుని సంహరించు"నని చెప్పెను.

దేవతల కోరిక చేత త్వష్ట త్వరగా హయ శిరస్సును విష్ణువున కతికెను. ఆయన హయగ్రీవ దైత్యుని వధించెను. ఇది దేవీభాగవతమందలి కథ.

ఈ రెండు గాథలందు యజ్ఞ ప్రసంగము, విష్ణువు విశ్రాంతి, విష్ణువు ధనురగ్రమును గడ్డమున ఆనించుకొని నిద్రించుట, దేవతల కోరికపై వమ్రి కొరుకుటచే ధనుస్సుకొన పైకి లేచి విష్ణు శిరస్సు తెగి పైకి ఎగిరి పడుట, శిరస్సును తిరిగి అదుకుట సమానాంశములు.

వీటిలో శ్రుతిలో ఉన్న కథ ప్రవర్గ్య సహితముగా యజ్ఞము నాచరించ వలెనని బోధించెను. దేవీ భాగవత కథ మహామాయా ప్రభావమును వెల్లడించును.

శ్రుతి కథలో విష్ణువునకు గర్వము కలుగుట, అయన అందరికి లభించవలసిన కీర్తి తానొక్కడే గ్రహించుట, అయన శిరస్సును తెగునట్లు చేసి దేవతలు యజ్ఞము చేయుట వింతగా కనబడును. విష్ణువు యజ్ఞ స్వరూపము. యజ్ఞమందు మూడు పూటలు చేయదగిన ప్రాత స్సవన, మాధ్యందిన సవన, తృతీయ సవనములాయన స్వరూపములు. ప్రవర్గ్యమాయన శిరస్సు. దేవతలు ప్రవర్గ్య రహితముగా యజ్ఞము చేయుటచే ఫలము కలుగలేదు. కావున ప్రవర్గ్యముతో యజ్ఞము చేయవలెనని దీని తాత్పర్యము. విష్ణువునకు గర్వము కలుగుట, శిరస్సు తెగుట మాయాప్రభావముచే కల్గినవి. ఆ మాయ అయన శక్తియే. దానిచే ప్రవర్గ్య సహితముగా యజ్ఞమును చేయవలెనను జ్ఞానము లభించినది. అందరికీ లభించవలసిన కీర్తి విష్ణువునకు లభించుట యనగా విష్ణువు యజ్ఞ స్వరూపుడు, యజ్ఞపతి అని బోధించుట.

వేదములో యజ్ఞ స్వరూపునిగా ఉన్న విష్ణువును పురాణములు హయగ్రీవునిగా, వేదరక్షకునిగా స్తుతించినవి.

జ్ఞానానందమయం దేవం నిర్మల స్ఫటికాకృతిం
ఆధారం సర్వ విద్యానాం హయగ్రీవ ముపాస్మహే

అను ధ్యాన శ్లోకము హయగ్రీవుని సర్వ విద్యాధారునిగా కీర్తించుట గమనింపదగినది.

వేదంలోను పురాణాల్లోను గల ఉపాసనల్లో గూడా బాగా దగ్గర పోలికలు కనిపిస్తాయి. వైదికోపాసనల కంటె పురాణోపాసనలందు విస్తృతి కనబడుతుంది. శ్రీకృష్ణ యజురారణ్యకంలో స్వాధ్యాయ బ్రాహ్మణంలో బ్రహ్మోపస్థానం ఉంది. అన్ని యజ్ఞాల అరంభంలో అయుర్దాయాన్ని ప్రసాదించే బ్రహ్మోపస్థానాన్ని చేయాలని చెప్పారు. లేదా సాయంకాల సంధ్యావందనం తర్వాత ధ్రువ మండలం, శింశుమార చక్రం ధ్యానిస్తూ ఈ బ్రహ్మోపస్థానం చేయవచ్చు.

శ్రు - భూః ప్రపద్యే భువః ప్రపద్యే సువః ప్రపద్యే
భూర్భువస్సువః ప్రపద్యే బ్రహ్మ ప్రపద్యే బ్రహ్మకోశం ప్రపద్యేమృతం ప్రపద్యే
మృతకోశం ప్రపద్యే చతుర్జాలం బ్రహ్మకోశం యం మృత్యుర్నావ పశ్యతి
తం ప్రపద్యే దేవాన్ప్రపద్యే దేవ పురం ప్రపద్యే పరీవృతో వరీవృతో
బ్రహ్మణా వర్మణాహం తేజసా కశ్యపస్య

(వివృతి - ప్రపద్యే = ప్రాప్నోమి, సూత్రాత్మనః కోశ స్థానీయః అవ్యక్తమ్,
బ్రహ్మ = చతుర్ముఖ శరీరం తస్య కోశస్థానీయః బ్రహ్మలోకః
చతుర్జాలం = అన్నమయ ప్రాణమయ మనోమయ విజ్ఞానమయ కోశాః
జాల పదావరణాః యస్య పంచమ కోశస్య, పరీవృతః = పునర్వేష్టితః,
కశ్యపస్య= ప్రేక్షకస్య అవామీద్భృతః, రక్షకోయం బ్రహ్మతదుపస్థానేన
మృత్యుంతరామీత్యర్థః)

శ్రు. యస్మై నమస్తచ్ఛిరో ధర్మో మూర్ధానం బ్రహ్మోత్తరా హను ర్యజ్ఞోధరా
విష్ణుర్ హృదయగ్ం సంవత్సరః ప్రజనన మశ్వినౌ పూర్వ పాదా వత్రి

ర్వధ్యం మిత్రా వరుణావపర పాదా వగ్నిః పుచ్ఛస్య ప్రథమం కాండం
తత ఇంద్ర స్తతః ప్రజాపతి రభయం చతుర్థం.

శ్రు. సవా ఏష దివ్య శ్శాక్వరః శిశుమార స్తగ్ంహ యఏవం వేద

(వివృతి - శాక్వరః = అత్యంత శక్తిమాన్, వేద = మనసాధ్యాయతి
శిశూన్ మారయతి ముఖేన నిగిరతీతి శిశుమారః)

శ్రు. అప పునర్మృత్యుంజయతి జయతి స్వర్గం లోకం నాధ్వని ప్రమీయతే
నాగ్నౌ ప్రమీయతే నాప్సు ప్రమీయతే నానపత్యః ప్రమీయతే లఘ్వాన్నో
భవతి ధ్రువస్త్వ మసి ధ్రువస్యక్షిత మసి త్వం భూతానా మధిపతి రసి
త్వం భూతానాగ్ం శ్రేష్ఠోసి త్వాం భూతా న్యుప పర్యావర్తన్తే నమస్తే
నమ స్సర్వం తే నమో నమ శ్శిశు కుమారాయ నమః

(వివృతి - వేద = మనసాధ్యాయతి, లఘ్వాన్నః = లబ్ధాన్నః, సులభాన్నః
ఉదఙ్ముఖో భూత్వా ధ్రువం శిశుమార రూపేణ అవతిష్ఠేత్
ధ్రువః = వినాశ రహితః, ధ్రువస్య = జనాతాదేః జగతః, క్షితం = నివాస
స్థానమసి, ఉపపర్యావర్తన్తే = ఉపేత్యపరితః సేవన్తే, సర్వం-త్వదీయాయ
సర్వస్మై నమః, స్వామినేతుభ్యం నమః, శిశుకుమారాయ-శింశుమార
కుమార రూపాయ ధ్రువాయనమః.)

భూమిని, భువర్లోకాన్ని, స్వర్గలోకాన్ని శరణు పొందుతున్నాను. చతుర్ముఖ బ్రహ్మను, బ్రహ్మలోకాన్ని, నక్షత్రాలను, అమృతాన్ని సేవిస్తున్నాను. ఆనందమయ లోకాన్ని సేవిస్తున్నాను. ఇంద్రాది దేవతలను, వేద పురాన్ని సేవిస్తున్నాను. నేను పరబ్రహ్మ అనే కవచంతో అంతటా చుట్టుకొంది ఉన్నాను. సర్వసాక్షి అయిన ఈశ్వరుని తేజస్సుతో చుట్టుకొంది ఉన్నాను.

అందరిచే నమస్కరింపబడే పరబ్రహ్మ శింశుమార చక్రానికి శిరస్సు. ధర్మం శిరస్సుకు పై భాగం, చతుర్ముఖ బ్రహ్మ పై దవడ, యజ్ఞం క్రింది దవడ, విష్ణువు హృదయం, సంవత్సరం జననేంద్రియం, అశ్వినులు ముందు పాదాలు, అత్రిముని మధ్య శరీరం, మిత్రా వరుణులు వెనుక పాదాలు. అగ్ని తోకకు మొదటి భాగం. ఇంద్రుడు రెండో భాగం. ప్రజాపతి 3వ భాగం, భయ రహితమయిన బ్రహ్మ 4వ భాగం.

ఇది దివ్యము, అత్యంత శక్తివంతము అయిన శింశుమారం.

దీనిని ధ్యానిస్తే అపమృత్యువు రాదు. స్వర్గలోకం పొందుతారు. దారిలో మరణించడం, అగ్నివల్ల నీటివల్ల మరణించడం, సంతతి లేకపోవడం ఉండదు. ఈ ఉపాసకుడికి సులభంగా ఆహారం లభిస్తుంది.

అన్ని యాగాలకు ఆరంభంలో ఈ బ్రహ్మోపస్థానం చేయడం ఆయుష్కరం. సాయంకాల సంధ్యావందనం తర్వాత ధ్రువ మండలం వైపు తిరిగి ఈ ప్రార్థన చేయాలి. తరువాత ధ్రువ మండలాన్ని చూస్తూ 'ఓ. శింశుమారమా! నీవు నాశం లేనివాడివి. జగత్తుకు నివాస స్థానానివి. ప్రాణుల అధిపతివి. భూతాలలో శ్రేష్ఠమైన దానివి. భూతాలు నీ చుట్టు చేరి సేవిస్తున్నాయి. కావున నీకు నమస్కారం. నీకధీనమయిన ఈ జగత్తుకు నమస్కారం. నీకు వందనం. శింశుమార చక్రానికి కుమారుడవయిన ధ్రువుడా! నీకు నమస్కారం. నీకు అభివందనం. - తైత్తిరీయారణ్యకం - ప్ర. 2, పు. 196

శ్రీమద్భాగవతంలో ఈ జ్యోతిశ్చక్రోపాసన మరింత విస్తృతంగా ఉంది.

- *శ్రీమద్భాగవతం 5 స్కంధం - 23 అధ్యాయము 4 శ్లో.*

**కేచనైతజ్జ్యోతి రనీకం శింశుమార సంస్థానే భగవతో వాసుదేవస్య యోగధారణాయా మనువర్ణయంతి.**

యస్య పుచ్ఛాగ్రేఽ వాక్శిరసః కుండలీభూత దేహస్య ధ్రువ ఉప కల్పితః తస్యలాంగూలే ప్రజాపతి రగ్నిరింద్రో ధర్మ ఇతి. పుచ్ఛమూలే ధాతా విధాతాచ. కట్యాం సప్తర్షయః.

తస్య దక్షిణావర్త కుండలీ భూత దేహస్య యాన్యుదగయనాని దక్షిణ పార్శ్వాణ్యుప కల్పయంతి. దక్షిణాయనానితు సవ్యే, యథా శింశుమారస్య కుండలాభోగ సన్నివేశస్య పార్శ్వయో రుభయో రవ్యవయవా స్సమ సంఖ్యా భవంతి. పృష్ఠేత్వజవీథి రాకాశ గంగాచ ఉదరతః.

పునర్వసు పుష్యే దక్షిణ వామయోః శ్రోణ్యో-రార్ద్రా శ్లేషేచ దక్షిణ వామయోః పాదయో-రభిజిదుత్తరాషాఢే-దక్షిణ వామయో ర్నాసయో-ర్ధనిష్ఠా మూలంచ దక్షిణ వామయోః కర్ణయో-ర్మఘాదీన్యష్టౌ నక్షత్రాణి దక్షిణాయనాని వామ పార్శ్వ వక్రేషు యుంజీత-తథైవ మృగశీర్షాదీన్యుద గయనాని దక్షిణ పార్శ్వేషు ప్రాతిలోమ్యేన ప్రయుంజీత. శతభిషగ్జ్యేష్ఠే స్కంధయోర్దక్షిణ వామయో ర్న్యసేత్.

ఉత్తరహనావగస్త్యః - అధరహనౌ యమః - ముఖే చాంగారకః - శనైశ్చరః ఉపస్థే - బృహస్పతిః కకుది - వక్షస్యాదిత్యో - హృదయే నారాయణః - మనసి చంద్రః - నాభ్యాముశనా - స్తనయోరశ్వినౌ - బుధః ప్రాణాపానయోః - రాహుర్గలే - కేతవః సర్వాంగేషు - రోమసు సర్వే తారాగణాః

తదుహవై విష్ణోస్సర్వ దేవతామయం రూపం అహరహ స్సంధ్యాయాం ప్రయతో వాగ్యతో నిరీక్షమాణ ఉపతిష్ఠేత నమోజ్యోతిర్లోకాయ కాలాయనాయ అనిమిషాం పతయే మహాపురుషాయాభిధీమహీతి.

గ్రహర్క్ష తారామయ మాదిదైవతం
పాపాపహం మంత్ర కృతాం త్రికాలం
నమస్యతః స్మరతోవా త్రికాలే
నశ్యేత తత్కాలజ మాశు పాపమ్ 5 స్కం. - 23

వ్యాఖ్య - ఉదగయనాని = అభిజిదాదీని పునర్వస్వన్తాని చతుర్దశ దక్షిణ పార్శ్వే. దక్షిణాయనాని పుష్యాద్యుత్తరాషాఢాంతాని చతుర్దశ వామ పార్శ్వే. పునర్వసు రుదగయనాంత్యం నక్షత్రం. పుష్య దక్షిణాయనస్యాద్యం. ఆర్ద్రాశ్లేషేతయో ర్నిరంతరే అభిజిదుత్తరాషాఢే ఉత్తర దక్షిణాయనయో రాద్యంత నక్షత్రే. శ్రవణ పూర్వాషాఢే తయోరుత్తర పూర్వే ధనిష్ఠా మూలంచ. తయోరప్యుత్తర పూర్వే మఖాదీని. యాన్యనూరాధాంతాని దక్షిణాయనాన్యష్టౌ. తాని వామ పార్శ్వేను మృగశీర్షాదీని ప్రాతిలోమ్యేన పూర్వాభాద్ర పదాంతాని యాన్యుదగయన నక్షత్రాణ్యష్టౌ దక్షిణ పార్శ్వే. శతభిషగ్ జ్యేష్ఠే ఉత్తర దక్షిణాయనయో రవశిష్ట స్కంధయోః. వారాయణః అశ్వినౌచ కకుది గళ పృష్ఠే శృంగే)

శింశుమార చక్ర శిరస్సు క్రిందికి ఉంది. శరీరం చుట్టుకుని ఉంది. దాని తోక చివర ధ్రువుడు, కొన భాగానికి క్రింద ప్రజాపతి, అగ్ని, ఇంద్రుడు, ధర్మదేవత, తోక మొదట ధాత, విధాత, మొలయందు సప్తర్షులు, కుడి ప్రక్క అభిజిత్తు మొదలయిన 14 నక్షత్రాలు, ఎడమ ప్రక్క పుష్యమి మొదలయిన 14 నక్షత్రాలు, వీపు యందు మూల పూర్వాషాఢ, ఉత్తరాషాఢలు, పొట్టయందు ఆకాశగంగ ఉన్నాయి. కుడి ఎడమ కటి ప్రదేశములందు పునర్వసు పుష్యమి ఉన్నాయి.

కుడి ఎడమ పాదములందు ఆర్ద్ర ఆశ్లేష ఉన్నాయి. కుడి ఎడమ ముక్కుల దగ్గర అభిజిత్తు ఉత్తరాషాఢ ఉన్నాయి. కుడి ఎడమ కన్నుల దగ్గర

శ్రవణం పూర్వాషాఢ ఉన్నాయి. కుడి ఎడమ చెవుల దగ్గర ధనిష్ఠ మూల ఉన్నాయి. ఎడమ ప్రక్క ఎముకలందు మఘ మొదలయిన 8 నక్షత్రాలున్నాయి. కుడి ప్రక్క ఎముకలందు పూర్వాభాద్ర మొదలుకొని మృగశిర వరకు ఉన్న నక్షత్రాలున్నాయి. శతభిషం, జ్యేష్ఠ కుడి ఎడమ స్కంధములందున్నాయి. పై దవడ యందు అగస్త్యుడు, క్రింది దవడ యందు యముడు, ముఖమందు కుజుడు, గుహ్యావయవ మందు శని, మూపునందు బృహస్పతి, వక్షమందు సూర్యుడు, హృదయమందు నారాయణుడు, మనసు నందు చంద్రుడు, నాభి యందు శుక్రుడు, స్తనములందు అశ్వినీ దేవతలు, ప్రాణాపానములందు బుధుడు, కంఠమందు రాహువు, అన్ని అంగములందు కేతువులు, రోమములందు తారలు ఉన్నాయి.

ఇది భగవంతుని సర్వదేవతామయ రూపం. ప్రతిదినం సంధ్యాకాలంలో మౌనంగా దర్శిస్తూ నిలబడి స్తుతించాలి. కాలానికి ఆశ్రయమయిన వాడు, దేవతల కధిపతి, జ్యోతిర్లోక రూపుడు అయిన మహాపురుషుని ధ్యానం చేస్తున్నామని భావించాలి. ఇలా శింశుమార స్వరూపుడయిన భగవంతునికి నమస్కరిస్తూ మూడుకాలాల్లో స్మరించే నరుని పాపం నశిస్తుంది.

- శ్రీమద్భాగవతం - 5 స్కంధం, 23 అధ్యా.

## సాదృశ్యాలు

ఈ రెండింటిలో శింశుమార మనే పేరుతో జ్యోతిస్సమూహం ధ్యానించాలని చెప్పడం జరిగింది. పుచ్ఛాగ్రాది ప్రదేశాలలో ధ్రువాదులుండడం, సాయం సంధ్యాకాలంలో ఉపస్థానం సమానాంశాలు. భాగవత జ్యోతిశ్చక్ర వర్ణన వల్ల ఉపనిషత్తులోని ఉపాసన కూడా జ్యోతిశ్చక్ర ధ్రువులను శింశుమార చక్రంగా ఉపాసించాలని స్పష్టమవుతోంది. భాగవతం లోని వర్ణనం చూడనపుడు

ఉపనిషత్తులోనిది అదృశ్యమయిన దేవతలకు చెందిన ఉపాసన అనే భ్రాంతి కలుగుతుంది.

బృహదారణ్యకోపనిషత్తు ఆదిత్యునిలో అంతర్యామి వేరే ఉన్నాడని తెలుపుతుంది. 'య ఆదిత్యే తిష్ఠ న్నాదిత్యా దన్తరో యమాదిత్యో న వేద యస్యాదిత్యః శరీరం య ఆదిత్య మన్తరో యమయత్యేష త ఆత్మాన్త ర్యామ్యమృతః'.

(ఎవరాదిత్యుని యందున్నారో, ఆదిత్యుని కంటె లోపలి వాడో, ఎవని నాదిత్యుడెరుగడో, ఎవని కాదిత్యుడు శరీరమో, ఎవడాదిత్యుని లోపలనుండి ప్రేరేపించునో అతడే నీ ఆత్మ, అంతర్యామి, అమృతుడు.)

- బృహ - 3 అ. 7 బ్రా. 9 మం.

మార్కండేయ పురాణంలో దేవీ మాహాత్మ్యంలో శుంభనిశుంభుల వల్ల అధికారాలు కోల్పోయిన దేవతలు హిమాలయాలకు వెళ్ళి దేవిని స్తుతిస్తూంటే పార్వతి జాహ్నవీ స్నానానికి వచ్చింది.

శ్లో. సాబ్రవీత్తాన్ సురాన్ సుభ్రూర్భవద్భిః స్తూయతేత్రకా।
శరీర కోశతశ్చాస్యాః సముద్భూతా బ్రవీచ్ఛివా
స్తోత్రం మమైతత్క్రియతే శుంభదైత్య నిరాకృతైః
శరీర కోశాద్యత్తస్యాః పార్వత్యా నిస్సృతాంబికా
కౌశికీ సమస్తేషు తతో లోకేషు గీయతే
తస్యాం వినిర్గతాయాంతు కృష్ణా భూత్సాపి పార్వతీ

- మార్కండేయ - 82 అ. 41, 42, 43, 44 శ్లో.

(సుందరమయిన కనుబొమలు కల పార్వతి మీరెవరిని స్తుతిస్తున్నారని అడిగింది. అప్పుడామె శరీరాన్నుండి ఉద్భవించిన శివ 'యుద్ధంలో శుంభ

దైత్యునిచే ఓడిపోయిన దేవతలు నన్ను స్తుతిస్తున్నారు' అని సమాధానం చెప్పింది. పార్వతి శరీర కోశాన్నుండి అంబిక ఈవలకు వచ్చింది కనుక ఆమె కౌశికి అని విఖ్యాతి పొందింది. తరువాత పార్వతి నల్లబడి పోయింది.)

పై బృహదారణ్యక శ్రుతిని, మార్కండేయ పురాణ గాథను సమన్వయించడం వల్ల అంబిక అంతర్యామి అయిన ఆత్మ స్వరూపిణి అని అవగతమవుతుంది.

'సదానంద పూర్ణః స్వాత్మైవ పరదేవతా లలితా'

(ఎల్లప్పుడూ ఆనందంతో నిండిన ఆత్మయే లలితా పరదేవత) అని భావనోపనిషత్తు కూడా ఈ విషయాన్ని వెల్లడిస్తోంది.

- భావనోపనిషత్తు - 28 వా.

శ్రీదేవ్యారాధనమంటే ప్రకృత్యారాధన అని కొందరనుకుంటారు. పై ఉపనిషత్పురాణాలు శ్రీదేవి ఆత్మరూపిణే అని ప్రకటిస్తున్నాయి.

మరుత్తులకు సప్తకపాల పురోడాశ నిర్వాపంలో వినియోగించే యాజ్యలో 'మరుత స్సుదానవః' అని వారికి సుదానవులు అనే విశేషణం ఉంది. దీనికి 'సుష్ఠుఫలదాన పరాః' అని ఆత్మడి సందర్భాన్ని బట్టి భాష్యకారులు అర్థం చెప్పారు. - శ్రీకృష్ణయజుర్వేదం - తైత్తిరీయ సంహిత - 1 ప్ర. II అ. 7 వ.

దీనిని శ్రీమద్రామాయణంలోని మరుత్తుల జనన వృత్తాంతంతో సమన్వయిస్తే మరుత్తులు దేవతలతో చేరడం వల్ల, దానవుల దుష్ట లక్షణాలు వారికి లేకపోవడం వల్ల 'మంచి దానవులు' అనే అర్థం లభిస్తుంది.

- శ్రీమద్రామాయణం-బాల - 47 అధ్యాయం

ఇక్కడ శ్రుతిలోను పురాణంలోను ఉండే అంశాలకు కొన్ని భేదాలున్నాయి. వేద విషయాల కంటె పురాణ విషయాలు విస్తరంగా ఉన్నాయి. కాని సమంగా ఉన్న అంశాలు గూడా చాలా ఉన్నాయి.

బ్రహ్మసూత్ర భాష్యంలో వైశ్వానరాధికరణంలో ఛాందోగ్యోపనిషత్తులో ఉన్న వైశ్వానరోపాసనకు వాజసనేయక శ్రుతిలో ఉన్న వైశ్వానరోపాసనకు కొంచెం భేదం ఉన్నా, రెంటిలోను ప్రాదేశ మాత్రంలో ఉపాసన చెప్పబడడం వల్ల వాజసనేయక శ్రుతిలో చెప్పిన మూర్ధ ప్రభృతి చుబుకాంతమయిన అవయవాల యందు చేయదగిన ఉపాసననే ఛాందోగ్య శ్రుతి గూడా చెప్పిందని భాష్యకారులు చెప్పారు. ఈ విషయం 'సంపత్తేరితి జైమిని స్తథాహి దర్శయతి (1-2-31) అనే సూత్రం చెప్పింది.

ఛాందోగ్యంలో 'వైశ్వానరస్య మూర్ధైవ సుతేజాః చక్షుర్విశ్వరూపః' అని వైశ్వానరునకు మూర్ధ స్థానీయమయిన ద్యులోకము సుతేజస్త్వగుణము కల్గి యున్నట్లు, చక్షు స్థానీయుడైన సూర్యుడు విశ్వరూప గుణము కల్గియున్నట్లు చెప్పబడింది. వాజసనేయక శ్రుతిలో 'మూర్ధాన ముపదిశన్నువాచ ఏషవా అతిష్ఠా వైశ్వానర ఇతి' చక్షుషీ ఉపదిశన్నువాచ. 'ఏషవైసుతేజా వైశ్వానర ఇతి' అని ద్యులోకము అతిష్ఠమను గుణమును కలిగియున్నట్లు సూర్యుడు తేజోగుణము కలిగి ఉన్నట్లు వర్ణింపబడినది. ఇట్లు భేదం ఉన్నా వాజస నేయక శ్రుతిలో చెప్పబడిన మూర్ధాది చుబుకాంత ప్రాదేశ మాత్ర సంపత్తి వల్ల ఛాందోగ్యంలో కూడా ప్రాదేశ మాత్ర సంపత్తిగా అంగీకరించారు. కనుక వేద పురాణ గాథలలో కొంచెం భేదాలున్నా ఒక దానిలో కల్గిన సంశయాన్ని రెండో దాని ద్వారా తీర్చుకోవచ్చు.

విష్ణు సంబంధమయిన పురాణాలు చూస్తే విష్ణువే దేవుడని, శివ సంబంధమయిన పురాణాలు చూస్తే శివుడే దేవుడని భావన కల్గడం వల్ల పరస్పర సమన్వయం కల్గదానికి ఇబ్బంది ఏర్పడుతుంది. ఇతర దేవతల పట్ల న్యూనతా భావం కలుగుతుంది. కాని ఉపనిషద్రూపమయిన శ్రుతులతో ఈ పురాణాలను సమన్వయిస్తే "ఉపాసకానాం కార్యార్థం బ్రహ్మణోరూపకల్పనా' అన్నట్లు ఉపాసకుల ఏకాగ్ర భావన కోసం ఆయా పురాణాలలో ఆ మూర్తి ప్రశంస ఉన్నా ఉన్న పరతత్త్వం ఒకటే అనే నిర్ణయం కలుగుతుంది.

కేవలం వేద సంహితల్లో, ప్రధానంగా కర్మ కాండలో ఇంద్ర ప్రశంస అధికంగా కనబడడం చేత ఇంద్రుణ్ణి భగవంతుడుగా కొందరు భావిస్తున్నారు. ఉదా :- వాసిష్ఠ గణపతి ముని మొదలయిన వారు. కాని శివ పురాణం విష్ణు పురాణం ఉన్నట్లు ఇంద్రుణ్ణి భగవంతునిగా ప్రతిపాదించే పురాణాలు కనబడవు. ఇంద్రుని జీవత్వాన్ని పురాణేతిహాసాలు ప్రదర్శిస్తాయి. కనుక ఇంద్రుడు శతాశ్వమేధాది కర్మ విశేషంచే ఔన్నత్యం పొందిన జీవుడే కాని భగవంతుడు కాదని చెప్పవచ్చు. బ్రహ్మసూత్ర భాష్యంలోని ఇంద్ర ప్రతర్దనాధికరణం కూడా ఈ విషయంలో ప్రమాణం. కనుక వేద విషయాలను పురాణేతిహాసాల ద్వారా ఉపబృంహణం చేయడం ప్రయోజనకరమే.

# ధారణాకళా

ధారణా కాచన కళా. పురా భారత దేశే రేజుర్గీవర్గ చ్ఛర్గన్వాలయాఇతి శ్రూయతే. అనేక శాస్త్ర విద్వాంసో బహవ ఆసన్నితి తద్వాక్య తాత్పర్యమ్. అనేక శాస్త్ర ధారణం న సామాన్య విషయః. 'కష్టం శాస్త్రమ్; దురవగాహమిత్యర్థః ఇతి భట్టోజి దీక్షిత వచనమ్. అనేక శాస్త్ర ధారణం కథం వా సంగచ్ఛతే? కేన మార్గేణ ప్రాచీన భారతీయాః తాదృశ ధారణాశక్తిం సమ్పాదితవన్త ఇతి విషయః పరిశీలనీయః. తత్పరిశీలనాయ వేదవేదాఙ్గ పఠన పద్ధతయః పరిశోధితవ్యా భవేయుః

అపిచ, విదిత మే వైత ద్విదుషాం కేచన వేద పండితాః కుర్వన్తి స్వరాక్షరావధాన మితి. వేద విభాగ విజ్ఞాన మత్యావశ్యకం భవతి స్వరాక్షరావధాన రహస్య జ్ఞానాయ. జ్ఞాతే తస్మిన్ వేదధారణ కళా సుస్పష్టా జాయతే

శ్రీకృష్ణయజుర్వేదే విద్యన్తే విభాగాః సంహితా, బ్రాహ్మణమ్, ఆరణ్యకమ్, ఉపనిషద్, ఇతి, తత్ర సంహితాయాం సన్తి సప్త అష్టకాని; బ్రాహ్మణాదిషు తావత్ చత్వారి; ప్రత్యష్టకం విద్యన్తే ప్రశ్ననామక విభాగాః. అష్టచత్వారింశతి ప్రశ్నాః సన్తి కృష్ణ యజుర్వేదే. ప్రశ్న ఏవ ఆంధ్ర భాషాయాం పన్న మిత్యుచ్యతే. ప్రతి ప్రశ్నం కేచన అధ్యాయాః, ప్రత్యధ్యాయం పఞ్చాశన్నామక భాగాశ్చ సన్తి. పఞ్చాశత్పదాని ప్రతి పఞ్చాశతి సామాన్య తయా విద్యన్తే. ప్రాకృతే పణ్ణాసా ఇతి తెలుగు భాషాయాం పనస ఇతిచ పఞ్చాశతమేవ వ్యవహరన్తి.

బ్రాహ్మణారణ్యకోపనిషదః తావత్ వాక్య రూపేణ వర్తన్తే. తత్ర ఉత్సర్గతయా దశ వాక్యైర్ధీయతే పఞ్చాశత్. ఉక్తా కృష్ణ యజుర్వేద విభాగాః, ఉచ్యతే అక్షర స్వరావధాన పద్ధతిః యస్మిన్ కస్మిన్నప్యత్ర నిర్దిష్ట ప్రశ్నే, నిర్దిష్టాధ్యాయే, నిర్దిష్టే పఞ్చాశతి, నిర్దిష్ట మక్షరం కిమితి? తదస్య స్వరః ఉదాత్తానుదాత్త స్వరితేషు కతమేచ ప్రశ్నస్వరూపః; కృతే ప్రశ్నే సమాధీయతే శీఘ్రమేవ వేదావధానిభిః.

కథమేతత్సంభవతీతి? ఉచ్యతే. వేదే తావత్ వర్తన్తే అధ్యాయ సూచికాః, పదసూచికాశ్చ, పఞ్చాశత్సూచికాశ్చ.

ప్రతి ప్రశ్నం అధ్యాయాది గత పదైః కృతాః అధ్యాయా సూచికాః. ప్రతి ప్రశ్నే స్థితాన్ పఞ్చాశతః విభజ్య దశకరూపేణ, తద్గతాదిమ పదైః దశక సూచికాః నిబద్ధాః. యత్ర మన్త్ర సాదృశ్యాత్ మన్త్రాన్తర ప్రవేశ రూపభ్రమో భవేత్ తత్ర తన్నివృత్త్యర్థం ముఖ్య పద సూచికాశ్చ నివేశితాః. ఏతా సూచికా ఆంధ్ర భాషాయాం 'చిట్టలు' ఇతివ్యవహ్రియన్తే.

ప్రథమాధ్యాయం తత్ర స్థిత పఞ్చాశదన్త పదైః యా సూచికాః గ్రథితా, స్తే త్రిలింగ భాషాయాం 'అత్తములు' ఇతి వ్యవహ్రియన్తే. ప్రతి పఞ్చాశతం ఉత్సర్గతయా పఞ్చాశత్పదాని వర్తన్తే. అధ్యాయాన్త పఞ్చాశతిషు తాని న్యూనాధిక్యేన విద్యన్తే. పఞ్చాశదన్త పదైః కృతా సూచికా యథా వర్తతే :-

శ్రీకృష్ణ యజుస్సంహితాయాం నమక నామకే ప్రశ్నే ప్రథమాధ్యాయే "హస్తే బిభర్ష్యస్తవ ఉభాభ్యాం ద్వావిగ్ంశతిశ్చ" ఇతి సూచికా అస్తి. హస్తే, బిభర్షి, అస్తవః ఇతి పదాని ప్రథమాధ్యాయ గత పఞ్చాశదన్త్య పదాని. అస్య పఞ్చాశతి సన్తి ద్విసప్తతి పదాని. పఞ్చాశత్తమ పదముభాభ్యామితి. శిష్టాని పదాని ద్వావిగ్ంశతిః. ఏభిః పదైః కృతా పూర్వోదాహృతా అత్తమితి పదసూచికా.

అష్టమధ్యాయ సూచికయా అధ్యాయాః, దశక సూచికయా దశకాని, పఞ్చాశత్సూచికయా పఞ్చాశతశ్చ శీఘ్రం జ్ఞాతుం శక్తు జ్ఞానమార్గే వర్తతే.

అర్థరహితా అప్యే తత్సూచికాః వినా పుస్తకం, సమ్యగ్వేద పఠనం కర్తుం సహాకారం కుర్వన్తి. కింతు కణ్ఠస్థిత వేద భాగ ధారణాయైవ ఏతే ఉపయుజ్యన్తే. ఏతాదృశ సూచికా సహాయేన వేదే అక్షరావధానం, స్వరావధానఞ్చ కర్తుం శక్యతే.

పదాది సూచికా పద్ధతిరేషా పాణినీయ వ్యాకరణేపి దృశ్యతే. తత్ర ప్రతి వింశతి సూత్రాణి విభజ్య, సూత్ర సూచికాః కృతాః.

ఉక్తా ధారణోపయుక్తా ఏకా పద్ధతిః. అన్యా వక్ష్యతే.

వేదాధ్యయన పద్ధతి రిత్థం వర్తతే; గురుః శిష్యేభ్యో ఏకం పద సముదాయం పఠతి. తతః శిష్యా ద్విवారం ఉచ్చరన్తి. ఏవం సర్వం ప్రశ్నమపి గురు ముఖతః శ్రుత్వా శిష్యా విద్యాం గ్రహీష్యన్తి. ఏషా సంథా పద్ధతిః. ఇత్థం దశదినాని గచ్ఛన్తి. తతః శిష్యాః పఞ్చాశతం దశవారం పఠన్తి. ఇత్థం సర్వమపి ప్రశ్నం దశవారం దశదినేషు అధీయతే (ఏతాం పద్ధతిం ఆంధ్ర భాషాయాం 'వల్లె' ఇతి వదన్తి) తతః రాత్ర్యాం ఏకవారం వా ద్వివారం వా తత్ప్రశ్నం శిష్యా దశదినేషు పఠన్తి. ఏతాంరీతిం ఏకరువు ఇతి ఆంధ్ర భాషాయాం వదన్తి.

మనుష్య మానస విషయం మనసి ప్రవేశయితుం అతీవ శ్రమం ప్రాప్నోతి. అర్థ జ్ఞాన రహిత విషయ మధీతు మనుష్యస్య శ్రమో భవేత్.

పూర్వోక్త వేద పఠన మార్గే గురుణా ఉక్తాన్ మానసేపి విషయాన్, సంబద్ధ పఠన యోగ్య పఙ్క్తిశశ్చ భవిష్యన్తి. వేద విద్యార్థినః శ్రమం అతి. గచ్ఛతి.

ఏకమన్త్రస్య ఏకస్మిన్ కాలే కంఠస్థీకరణే శ్రమో భవిష్యతి. అపిచ అద్య తత్పాఠః అగతోపేక్ష్య విస్మృతో భవిష్యతి. దశ దినాని పునః పునః పఠనే శ్రమ రాహిత్యం, కాలక్ష్యేవ పాఠాగమశ్చ భవిష్యతి.

ఏక వార పఠన పద్ధత్యా ప్రతిదినం పఠితం కానిచన సంవత్సరాణి నవిస్మృతం భవతి.

అద్యాపి విద్యా ప్రణాలికాయాం విద్యార్థిభ్యః ప్రథమతః విషయ పరిచయం కృత్వా, తతః కాలాన్తరే తద్విషయ దార్ఢ్యం కారయిత్వా, తతః తదా తదా తద్విషయా వృత్తిం కారయన్తి యది విద్యార్థినః ధారణా పటవో భవేయుః.

అద్య విద్యార్థినస్తు పఠితాన్ పుస్తకాన్ సంవత్సరాన్తే విక్రీయ, లబ్ధాం విద్యాం విస్మరన్తి, విద్యాభ్యాసానన్తరం కించిత్ కాలం యది నిరుద్యోగినో భవిష్యన్తి తర్హి పఠితం సర్వ విషయ మపి విస్మరిష్యన్తి. తస్మాత్ విద్యార్థినః పూర్వోక్త పఠన మార్గాన్ మనసి నిధాయ ప్రయతిష్యన్తి యది అధిక విషయాన్ ధారయితుం సమర్థా భవిష్యన్తి.

వేదే తావత్ సంహితా, బ్రాహ్మణమ్, అరణ్యకమ్, ఉపనిషద్ ఇతి విభాగా వర్తన్త ఇత్యుక్తం. తత్ర సంహితాం పద విభాగం కృత్వా పదమితి నామ్నా తమపి స్వర సహిత మధీయతే. వేదసంహితాధ్యయనం సులభమేవ; సంహితత్వాత్. విభక్త పదాధ్యయనం క్లిష్టం భవతి. తత్ర కానిచన పదాని విస్మర్తుం అవకాశో వర్తతే. తస్మాత్ పఠనకాలే క్రమేణ పదగుణన మపి క్రియతే. కృతే గుణనే కానిచన పదాని యది భ్రమవశాత్ త్యజ్యన్తే తర్హి గుణనేన లభ్యన్తే. బ్రాహ్మణాధ్యయనేపి వాక్యగుణనం కుర్వన్తి. తత్ర "పనస" నామకే విభాగే దశ వాక్యాని విద్యన్తే ఖలు.

ఏతద్రీత్యా అధ్య విద్యార్థినా ఇంద్రియ ద్వయేన విషయ గ్రహణం యది క్రియతే సుష్ఠు ధారణం భవిష్యతి. శ్రుణ్వన్ లేఖనం, పఠన్ లేఖనం ధారణాయసహ కరుతః

వేదాన్త శాస్త్రే శ్రవణ మనన నిదిధ్యాసనానాం అతీవ ప్రాధాన్యం వర్తతే. యది లౌకికా ధ్యయనేపి శ్రవణాదీని వినియుజ్యన్తే తర్హి విషయ ధారణం సుష్ఠు భవేత్.

పఠనతః శ్రవణం శ్రమ రాహిత్యేన విషయగ్రహణాయోపయుజ్యతే. శ్రుతస్య విషయస్య యుక్తిభిరను చిన్తనం మననం భవతి. మననాత్ నిశ్చితస్య విషయసారస్య పునః పునః స్మరణం నిదిధ్యాసన స్థానీయం భవతి. ఏవం గృహీతః విషయః సుదీర్ఘ కాలం మనసి ధృతో భవేత్.

విషయ ధారణే ఛందః అపి సహకరోతి. ప్రాచీనాః శాస్త్ర విషయానపి అనుష్టుబాది సులభ ఛందసి నిబద్ధ్య కంఠస్థం అకుర్వన్. ఋచః ఛందోయుతా ఏవ. గీతియుక్తా ఋక్ సామేత్యుచ్యతే. యజూః గద్యాత్మక మపి తస్మిన్ స్థితాః స్వరాః విషయధారణాయ సహకుర్వన్తి. శిక్షా జ్యోతిషాది వేదాఙ్గాని ఛందసి నిబద్ధాన్యేవ.

పూర్వోక్తా వేదే స్థితాః పదాది సూచితాః అర్థ రహిత మాత్రాః ఇతి వక్తుం శక్యతే. అర్థ సహిత మాత్రాః విషయధారణా యాతీవ ఉపయుజ్యన్తే. భగవతః శ్రీకృష్ణద్వైపాయనమునేః బ్రహ్మసూత్రాణి, పాణిని కణాద గౌతమ పతఞ్జల్యాపస్తంబాది ముని కృతాని వ్యాకరణ వైశేషిక నైయాయిక యోగధర్మ శాస్త్రాదీని సూత్రశైల్యేన నిబద్ధాని.

పురా గురుః శిష్యేభ్యః శాస్త్రవిషయాన్ శ్రావయిత్వా తద్విషయ ధారణ శీలత్వార్థం తద్విషయసారం సూత్రరూపేణ సంగృహ్య తత్సూత్రం శిష్యే

కంఠస్థ మకారయత్. తతస్తత్ర స్మరణ మాత్రేణ గురుణా బోధితాన్ విషయాన్ స్మృత్వా శిష్యః స్వశిష్యేభ్యో అధ్యాపనం అకరోత్. గతే దీర్ఘకాలే పరం పరయా ప్రాప్త సూత్ర వివరణం శిష్యాః విసస్మరుః. తద్దృష్ట్వా మేధావినః, భాష్యాణి, వ్యాఖ్యానానిచాలిఖన్. అనంతరకాలే సూత్రకారాః స్వయమేవ వ్యాఖ్యామప్య లిఖన్. తత్ర భవతా భట్టవామనేన కావ్యాలఙ్కార సూత్రాణి వృత్తిసహితాని కృతాని ఖలు. ఆంధ్రభాషాయాం బాలవ్యాకరణ మేతాదృశ మేవ.

ఇతిహాస పురాణేష్వపి "సమాస వ్యాస భేదతః" ఇతి అనుసృతాః సంగ్రహ విస్తర బోధన రీతయః. అత్ర సమాస పద్ధతిః సూత్ర స్థానీయా; వ్యాస పద్ధతిః వ్యాఖ్యా స్థానీయాచ. ఇతిహాస పురాణానువాద కర్తారః పునరుక్తి రితి మత్వా సమాస పద్ధతిం త్యక్త్వా వ్యాస పద్ధత్యా ఏవ భారతాదీన్ అనూదిత వన్తః.

సూత్ర లక్షణ మేవం వర్తతే;

'అల్పాక్షర మసందిగ్ధం సారవ ద్విశ్వతోముఖమ్, అస్తోభమనవద్యఞ్చ సూత్రం సూత్రవిదో విదుః' స్తోభోనామ అర్థరహితో వర్ణః.

అద్యాపి పాఠ్య విషయాన్ ప్రథమతః వ్యాసరూపేణ బోధయిత్వా తతః సూత్ర రూప బోధన మపి యదికరిష్యన్తి తర్హి విద్యార్థి విషయ ధారణే విపులో భవిష్యతి.

కిఞ్చ పూర్వస్మిన్ కాలే అస్మిన్ దేశే బహవః ఋషయో యోగినః. "చిత్తవృత్తి నిరోధో యోగః" ఇతి భగవతః పతఞ్జలేర్వచనమ్, తదేవ మూలాధారాది చక్రేషు చిత్త వృత్తి నిరోధేన ధారణాభ్యాసం కృతవన్తః. తత్ర విశుద్ధ నామ్ని కంఠస్థానే ధారణా కృతాయదిమేధా నామికా శ్రుత పఠిత విషయా విస్మరణాభావరూపా శక్తి రుత్పదితా భవతీతి పిండవ్యాఖ్యాకారో వ్యాఖ్యా కారా అవోచన్.

పదసూచికా, ఛందః, కంఠస్థీకరణ విషయమ్ము, సూక్తాది ప్రమాదయుక్త తదితర విషయమ్ముల, ధారణే అతీవోపయుక్తే ఇతి, పూర్వోక్త వేద పఠన పద్ధతిః యోగ మార్గానిచ, విషయ ధారణాయ సహాయకర్తృత్వేన సారాంశః.

## ధ్యాన సారాంశం

అ. బ్రహ్మ ధారణంబు పరతత్త్వదం బౌను
విషయ ధారణంబు విజ్ఞుఁ జేయు
అధిక విషయములఁ నంతరంగంబున
పదిలపఱచుకొనఁగఁ బథము లివ్వి.

వేద వేదాంగాలను పఠించే వివిధ పద్ధతులను, ధారణా రీతులను పరిశీలిస్తే అనేక విషయాలను చిరకాలం గుర్తుంచుకొనే మార్గాలు తెలుస్తాయి.

వేదంలో ప్రతి అధ్యాయానికి చివర అక్ష ముంటుంది. అధ్యాయాల్లో పనసలుంటాయి. పనసల చివరి పదాలతో అక్షం ఏర్పడుతుంది. ఈ అక్షం చదివితే ఈ పనసకు తరువాతి పనస గుర్తుకు వస్తుంది.

చిట్టలు కూడా వేదంలో ఉన్నాయి. ఇవి మూడు రకాలు. ఒక ప్రశ్నంలో ఉండే అధ్యాయాల మొదటి పదాలతో ఏర్పడిన చిట్ట ఒకటి. దీనివల్ల ఒక ప్రశ్నంలో ఎన్నో అధ్యాయం ఏదో తెలుస్తుంది : ఆ అధ్యాయం మొదలు సులభంగా తొందరగా గుర్తుకు వస్తుంది. గ్రంథం కంఠస్థ మయిన వారికి మొదలందితే తరువాతి భాగం సులభంగా గుర్తుకు వస్తుంది. ఒక ప్రశ్నంలో పదేసి పనసలను ఒక్కొక్క గణంగా చేసి ఆ గణాల మొదటి పదాలతో ఏర్పడే చిట్ట రెండో రకం. ఈ చిట్టల వల్ల ఇన్నవ సంఖ్య కలిగిన పనస ఏది అనే ప్రశ్నకు సులభంగా సమాధానం లభిస్తుంది. ఆ పనస ఉన్న గణం మొదలు చిట్ట ద్వారా అందుతుంది కనుక దాన్ని బట్టి మిగిలిన పనసల సంఖ్యను గుర్తించాలి.

కొన్ని పనసల్లో ఒకే రకమయిన వాక్యాలుంటాయి. అలాంటి సందర్భంలో ఒక పనస ప్రారంభిస్తే మరొక పనసలోకి వెళ్ళిపోతుంది. ఇలాంటి వాటిని 'కవలు' అంటారు. పోలిక ఉన్న వాక్యాల మొదటి పదాలను, మిగిలిన వాక్యాలతో కలిసిపోకుండా వాటి ప్రత్యేకతను గుర్తుకు వచ్చేలా వాటి ప్రత్య పదాలను చేర్చి ఏర్పరచిన చిట్టలున్నాయి. ఈ చిట్టల వల్ల కవులు తప్పకుండా పనస సరిగా చెప్పవచ్చు. 'కవలు'కు వాడుక రూపం కవులు. ఈ చిట్టలకు అర్థాలుండవు. ఇవి పదాల పట్టికలు. వేదం దృఢంగా అభ్యాసం చేసినవారు ఈ పట్టికల సహాయంతో అక్షరావధానం, స్వరావధానం గూడా చేయవచ్చు. ఫలాని పన్నంలో ఫలాని పనసలో ఫలాని వర్ణమేమిటి? దానికి స్వర మేమిటి అని అడిగితే చెప్పవచ్చు. కాని దానికి కొంత సాధన చేయాలి.

ఈ పదాల పట్టిక పద్ధతి పాణినీయాష్టాధ్యాయీ సూత్ర పాఠంలోను, సాయణ వేదభాష్యంలో ఉదాహరించిన వినియోగ సంగ్రహంలోను కనబడుతుంది. అష్టాధ్యాయిలో ప్రతి 20 సూత్రాలను ఒక గణంగా విభజించి సూత్ర సూచికలను ఏర్పరచారు. వినియోగ సంగ్రహంలో పదంలో కొంత భాగాన్ని గూడా పట్టికల్లో చేర్చారు. వీటివల్ల యజ్ఞంలో ఏ మంత్రాన్ని ఏ క్రియ దగ్గర వినియోగించాలో తెలుస్తుంది. ఇలాటి పట్టికల ద్వారా ఎన్నెన్నో విషయాలు గుర్తుంచుకోవచ్చు.

వేదాధ్యయనం చేసే వారు మొదటి 10 రోజులు సంత చెప్పుకుంటారు. అంటే ఒక పదాన్నే కొన్ని పదాల్నే గురువొకసారి స్వరసహితంగా చెప్పితే శిష్యులు దానిని రెండుసార్లు స్వరయుక్తంగా ఉచ్చరిస్తారు. ఇలా సుమారు పదిరోజులు సంతలవుతాయి. దీనిని సంస్కృతంలో 'సంథా' అంటారు. ఋగ్వేదం సంతలలో శిష్యుడు మూడుసార్లు ఉచ్చరించాలి.

తరువాత ప్రతి పనస పదేసి సార్లు చదువుతారు. దీనిని వల్లె అంటారు. అప్పటికి స్వరయుక్తంగా, అక్షర దోషాలు లేకుండా మంత్రాలు నోటికి వచ్చేస్తాయి. తరువాత 10 రోజులు ఒక్కొక్క పనస రెండేసిసార్లు చెబుతారు. దీనిని 'ఏక రువ్వ' చెప్పడ మంటారు. ఇలా సుమారు ముప్ఫయి రోజులలో శ్రమ లేకుండా విద్యార్థి కంఠస్థం చేయగలుగుతున్నాడు.

'ఏకరువ్వ' అనే పదంలో 'ఏక' అనే పదం ఒకసారి ఆవృత్తి చెప్పడాన్ని సూచిస్తోంది. కాని వాడుకలో 'ఏకరువ్వ' అనే పదం ఒక్కొక్క పనసను రెండు సార్లు ఆవృత్తి చేయడాన్ని సూచిస్తోంది.

సులభంగా కొత్త విషయాన్ని కంఠస్థం చేయడానికి, అర్థం తెలియకుండా మూలం కంఠస్థం చేయడానికి సంత, వల్లె, ఏకరువ్వ అనే పద్ధతులు బాగా ఉపయోగ పడుతున్నాయి. ఒక మంత్రం ఒకేసారి కంఠస్థం చేయడం శ్రమ. ఇపుడు వచ్చినా తరువాత మరల మరచిపోతారు. కాని సక్రమంగా సంతవల్లె ఏకరువ్వ చేసిన పన్నాలు కొన్ని సంవత్సరాల వరకు మరల ఉచ్చరించక పోయినా గుర్తుండి పోతాయి.

వేద సంహితను పద విభాగం చేసి స్వర సహితంగా అధ్యయనం చేస్తారు. ప్రతి పనసకు 50 పదాలుంటాయి. వీటిని వేళ్ళతో లెక్కపెడుతూ అధ్యయనం చేస్తారు. దీనివల్ల మనస్సు బాగా లగ్నమవుతుంది. ఒకవేళ పనసలో తప్పు వస్తే తెలిసిపోతుంది. దీనివల్ల రెండింద్రియాలను ఒక విషయంపై లగ్నం చేసి అధ్యయనం చేయడం ఎక్కువ ప్రయోజనకరమని గ్రహించవచ్చు.

వేదాంత శాస్త్రంలో శ్రవణ, మనన నిదిధ్యాసనాలకు చాలా ప్రాధాన్యం ఉంది. లౌకిక విషయాలనధ్యయనం చేసే సమయంలో కూడా వీటిని పాటిస్తే

చదివిన విషయం బాగా గుర్తుంటుంది. చదవడం కంటె వినడం సులభం. దీనినే శ్రవణ మంటారు. విన్న విషయాన్ని యుక్తులతో అనుచింతనం చేయడం మననం. మననం వల్ల ధృఢపడిన విషయాన్ని మరల మరల స్మరించడం నిది ధ్యాసనం. ఇలా గ్రహించిన విషయం చిరకాలం గుర్తుంటుంది.

విషయాన్ని గుర్తుంచుకోవడానికి ఛందస్సుకోడ్పడుతుంది. ప్రాచీన సంస్కృత సారస్వతంలో ఎక్కువ భాగం ఛందస్సులోనే ఉంది. లోగడ పేర్కొన్న అక్షాలకు, చిహ్నలకు అర్థాలుండవు. అర్థవంతమయిన సూత్రాలు గూడా ఎక్కువ విషయాన్ని గుర్తుంచుకోవడానికి సహకరిస్తాయి. వ్యాస భగవానుడి బ్రహ్మసూత్రాలు, పాణిని, కణాదుడు, గౌతముడు, పతంజలి, ఆపస్తంబ మున్నాదులు వ్రాసిన గ్రంథాలు సూత్ర రూపంలోనే ఉన్నాయి.

పూర్వం గురువులు శిష్యులకు శాస్త్ర విషయాలను వినిపించి ఆ విషయాలను సులభంగా గుర్తుంచుకోవడానికి సూత్ర రూపంలో వ్రాసి, ఆ సూత్రాలను కంఠస్థం చేయించేవారు. శిష్యులకు ఆ సూత్రం గుర్తుంటే చాలు గురువు చెప్పిన విషయమంతా గుర్తుకు వచ్చేది. వారు తమ శిష్యులకు సూత్రాలను చెప్పి వివరించేవారు. చాలా కాలం గడచిన తరువాత గురువులు చెప్పిన వివరణం శిష్యులు మరచిపోతుంటే మేధావులు భాష్యాలు, వ్యాఖ్యానాలు వ్రాసి ఆ విజ్ఞానాన్ని నిలబెట్టారు. తరువాతి కాలంలో సూత్రాలు వ్రాసినవారే వ్యాఖ్యానాలు గూడా వ్రాసి తమ భావం వెల్లడించారు.

అతిపాత పురాణాల్లో సమాస, వ్యాస శైలితో బోధించే పద్ధతి ఉంది. తాము విస్తరించవలసిన విషయం మాత్రం వివరించి, మిగిలిన విషయాలను సంక్షిప్తంగా చెప్పడమే విధానంలో ఉంది. దీనిలో సమాసంగా చెప్పడం సూత్రం వంటిది. వ్యాస పద్ధతి భాష్యం వంటిది.

శరీరంలో మూలాధారాది చక్రాల్లో యోగులు చిత్త వృత్తిని నిరోధిస్తుంటారు. కంఠం దగ్గర ధారణ చేస్తే 'మేధ' అనే శక్తి కలుగుతుంది. అది విన్న విషయాన్ని మరచిపోకుండా చేస్తుంది.

ఇలా ప్రాచీన గ్రంథాల పర్యాలోచన వల్ల మరెన్నో ధారణా మార్గాలు గోచరిస్తాయి.

# తైత్తిరీయ పాణినీయ స్వరిత లక్షణ సమన్వయః

విదిత మైవైత త్సమేషాం వేద విదుషాం వేదే ఉదాత్తానుదాత్త స్వరితాది భేదేన స్వరా విద్యన్త ఇతి. తత్ర ఉచ్చస్థానే ఉదాత్తః. నీచస్థానే అనుదాత్తః, ఉచ్చతరేణ స్వరితశ్చ ఉచ్చార్యన్తే. లిఖిత గ్రంథేషు రేఖా రహితో వర్ణ ఉదాత్తో భవతి; వర్ణా ధస్థితా తిర్యగ్రేఖా అనుదాత్త బోధికా; వర్ణోర్ధ్వ స్థితా ఊర్ధ్వరేఖా స్వరిత బోధికేతిచ వేదగ్రంథ పఠన పరాణాం సుపరిచిత మేవ.

కింతు పాణినీయ వ్యాకరణ శాస్త్రే స్వరలక్షణ కథనే "ఉచ్చై రుదాత్తః' (తాల్వాదిషు సభాగేషు స్థానేషు ఊర్ధ్వ భాగే నిష్పన్నోచ్ ఉదాత్త సంజ్ఞ స్స్యాత్) 'నీచై రనుదాత్తః" (తాల్వాదిషు సభాగేషు స్థానే ష్వధో భాగే నిష్పన్నోచ్ అనుదాత్త సంజ్ఞస్స్యాత్.) 'సమాహార స్స్వరితః' ఉదాత్తానుదాత్తత్వే వర్ణ ధర్మౌ సమాహ్రియేతే యస్మిన్ సోచ్ స్వరిత సంజ్ఞ స్స్యాత్) ఇతి స్వర లక్షణ కథనావసరే స్థితం స్వరిత లక్షణం వైదికోచ్చారణ విరుద్ధతయా వర్తత ఇవావభాతి. (1) కథమనయో స్సమన్వయ ఇతి ప్రశ్నో విద్యతే.

వ్యాకరణస్య సకల వేద సాధారణత్వాత్ కుత్రాపి స్థితం ఉదాత్తానుదాత్త వర్ణ ధర్మ సమాహార రూపం స్వరిత మాలక్ష్య సకల విధ స్వరితానా ముత్సర్గ విధినా తత్ర తాదృశ లక్షణ ముచ్యతామ్. కింతు ప్రతి శాఖం ప్రత్యేక లక్షణం కథితుం ప్రవృత్తేషు ప్రాతిశాఖ్యేష్వపి పాణినీయ రీత్యా ఉదాత్తాది లక్షణ కథనం

విస్మయం జనయిష్యతి. తథాహి, తైత్తిరీయ ప్రాతిశాఖ్యే ఉచ్చైరుదాత్త ఇత్యాది సూత్రత్రయం యథా తథం వర్తతే (2) కాత్యాయన ప్రాతిశాఖ్యే 'ఉచ్చైరుదాత్తః, నీచై రనుదాత్తః, ఉభయవాన్ స్వరితః' ఇతి లక్షణాని సన్తి. (3)

పాణినీయ శిక్షాన్తే ముద్రితే స్వర సంచార విధానమ్

అనుదాత్తో నీచై ర్గతేన హస్తేన సూచ్యతే' ఉదాత్తోచ్ ఉపరిగతేన హస్తేన సూచ్యతే' 'స్వరితో మధ్యే తిష్ఠతి ఇత్యస్తి (4) అత్ర ఉదాత్తానుదాత్త లక్షణయో ర్నకాచన విప్రతి పత్తిః. స్వరితస్తూదాత్త తరోవా? ఉదాత్తానుదాత్త సమాహార రూపోవా? ఇతి శంకా ఉత్పద్యతే. తదపనోదనార్థం స్వరితభేదాన్ పరిశీలయామః.

1) క్షైప్రః 2) నిత్యః 3) ప్రాతిహతః 4) అభినిహతః 5) ప్రశ్లిష్టః 6) పాదవృత్తః 7) తైరోవ్యఞ్జనశ్చేతి స్వరితేషు సన్తి సప్తభేదాః.

I సూ : 'ఇవర్ణోకారయో రుదాత్తయోః యవకారభావే యస్స్వరితో విహితః'

వృత్తి : ఉదాత్తయోః ఇవర్ణోకారయోః యథోపదేశం యవకార భావే సతి తస్మాత్పరతః స్థితస్య అనుదాత్తస్య స్వరితో యో విహితః స క్షైప్ర సంజ్ఞాయతే యథా :- విశ్వస్మిన్ రాష్ట్రే అత్ర శ్వవర్ణః క్షైప్ర స్వరితో భవతి. (20-1) (5)

II సూ : 'న యకార వకారం త్వక్షరం యత్ర స్వర్యతే స్థితే పదేఽ నుదాత్త పూర్వే పూర్వేవా నిత్య ఇత్యేవ జానీయాత్'

వృత్తి : స యకారం వా వకారం వా అక్షరం పదకాలే యత్ర స్వర్యతే అనుదాత్త పూర్వే అపూర్వేవా స స్వరః నిత్య ఇతి జానీయాత్. యథా:- క్వ్తేత్ర. అత్రత్య వర్ణః నిత్య స్వరితో భవతి. (20-2) (6)

III సూ : అపివే న్నానాపదస్య ముదాత్తం అథచే త్పాగం హితేన స్వర్యతే సప్రాతిహతః.

వృత్తి : నానా పదస్య మక్షరం ఉదాత్త పూర్వశ్చేత్ పరతః నీచం సాంహితేన విధినా స్వర్యతే చేత్ స ప్రాతిహతో వేదితవ్యః. యథా :- మాతే అస్యామ్. అత్ర 'తే' కారః స్వరితః ప్రాతిహతో భవతి. (20-3) (7)

IV సూ : 'తస్మా దకార లోపే అభినిహతః'

వృత్తి : నానా పదస్థో దాత్తాత్ పరభూతస్య అనుదాత్తాకారస్య లోపే సతి యః స్వరితః సః అభినిహతో వేదితవ్యః యథా :- సోఽ బ్రవీత్. (8)

V సూ : ఉభావే ప్రశ్లిష్టః

వృత్తి : నానా పదస్థో దాత్తాత్ ఉభావే యః స్వరితో విహితః స ప్రశ్లిష్ట సంజ్ఞో భవతి. యథా :- సూన్నీయ మివ (20-5) (9)

VI సూ : పద వివృత్యాం పాద వృత్తః

వృత్తి : స్వరయో రసంధి ర్వివృత్తిః. పదమధ్య వర్తిన్యాః వివృత్తే రుపరి యస్స్వరితః సపాద వృత్త సంజ్ఞో భవతి. యథా :- ప్రఉగముక్థమ్. అత్ర ఉకారః పాదవృత్త సంజ్ఞో భవతి. (10)

VII సూ : ఉదాత్త పూర్వ స్తైరో వ్యఞ్జనః

వృత్తి : సమాన పదే ఉదాత్త పూర్వకో వ్యఞ్జన వ్యవహితోయ స్స్వరితః స్తైరో వ్యఞ్జనో భవతి యథా :- ఇమాం వాతేషుభి విష్వగ్రుభ్రిన్తే. అత్ర ష్వే ఇతి తైరోవ్యఞ్జనో భవతి. (11)

ఏతేషు క్షైప్ర నిత్యయోః దృఢతరః ప్రయత్నః కార్యః. అభినిహితే దృఢయత్నః కార్యః. ప్రశ్లిష్ట ప్రాతిహతయోః మృదుతరః ప్రయత్నః కర్తవ్యః. తైరోవ్యఞ్జన పాదవృత్తయో రల్పతరః ప్రయత్నః కరణీయః. (20 అ. 9, 10, 11, 12 సూ. వ్యాఖ్య)

సప్తస్వేతేషు స్వరితః నతూదాత్తా నుదాత్త సమాహార రూపేణ శ్రూయతే.

అపిచ 'ద్వి యమ ఏకే ద్వి యమ పరే తా అణుమాత్రాః' ఇత్యనేన స్వరిత పరే, స్వరితే ఏకే ఆచార్యాః (శిక్షాకారాః) అణుమాత్ర మనుదాత్త మిచ్ఛన్తీతి విజ్ఞాయతే. (19-3) అణుర్నామ హ్రస్వకాలస్య చతుర్థాంశః.

ఉదా :- పితృదేవత్యాం గ్రహ్యేతత్. అత్ర 'త్యాం' ఇత్యస్య స్వరితే ఉదాత్తానుదాత్త సమాహార రూపత్వం దృశ్యతే (12)

కిన్తు పాణినీయే 'తస్యాదిత ఉదాత్త మర్ధహ్రస్వమ్' ఇతి స్వరితే అర్ధ హ్రస్వ ముదాత్త మితి కథితమ్ (13) అత్రతు అణుమాత్ర మనుదాత్త మితి వర్తతే. తస్మాత్ పాణినీ యోక్తః స్వరితః అస్మాత్ భిన్న ఏవ.

అన్యచ్చ 'తస్యాదిత ఉదాత్త మర్ధహ్రస్వ మిత్యస్య వ్యాఖ్యానే కేవల హ్రస్వగ్రహణ మవివక్షిత్వా హ్రస్వదీర్ఘ ప్లుతేషు అదావర్ధ ముదాత్త మిత్యవోచన్. అన్యేతు అర్ధ హ్రస్వ శబ్దే నార్ధ మాత్రా లక్ష్యత ఇతి మన్యన్తే. ఇతరే అర్ధ హ్రస్వ శబ్దో అర్ధ మాత్రాయాం రూఢ ఇత్యవోచన్. హ్రస్వాదిషు త్రివిధేష్వపి స్వరితేషు అదావర్ధమాత్రై వోదాత్తేతి భాష్య, కైయట, వృత్తి, హరదత్త గ్రన్థేషు స్థితమ్. తైత్తిరీయ ప్రాతిశాఖ్యేపి స్వరితస్యాదా వర్ధమాత్రై వోదాత్త ఇత్యభిహితమ్ (14). తస్మాత్ పాణినీయోక్త లక్షణః స్వరితః తైత్తిరీయ యజుర్వేదే నాస్తీతి భాతి.

పాణినీయోక్త లక్షణలక్షితః స్వరితః బహ్వృచ శాఖాయాం వర్తత ఇతి స్వర సంచార విధా వక్తి. ఉదా :- క్వ1 వోఽశ్వాః. శతచక్రం యోఽహ్యః. సిద్ధాంత కౌముద్యామపి ఇమే ఉదాహృతే. అత్రానుదాత్త భాగస్య ఉదాత్త స్వరితే పరే సత్యేవ శ్రవణం భవతి. ఉదాత్త స్వరిత పరత్వా భావే తూదాత్తస్యైవ శ్రవణం భవతి. నానుదాత్తస్య. (15) అయం కమ్ప స్వరిత ఇత్యుచ్యతే.

తైత్తిరీయ ప్రాతిశాఖ్యేతు తస్యాది రుచ్చై స్తరాముదాత్తా దనన్తరే యావదర్ధగ్ం హ్రస్వస్య (1-41) ఉదాత్త గుణా త్స్వరా దనన్తరే అవ్యవహిత పరే స్వరితే తస్యాది రుచ్చై స్తరా ముదాత్త తర ముచ్చార్యతే. ఇతి స్వరితాదౌ హ్రస్వార్ధస్యోదాత్తతరత్వం విహితమ్ 'ఉదాత్త సమశ్శేషః' ఇతి శిష్ట భాగస్య ఉదాత్త తుల్యత్వ మభిహితమ్ (1-42). ఏతేనాస్య భాగస్య అనుదాత్త ధర్మో నిరాక్రియతే 'సవ్యంజనోఽపి' (1-43) వ్యంజన పూర్వక స్వర్వ స్వరితః ఆదౌ హ్రస్వార్ధ మాత్రే ఉదాత్త తరః, శిష్టాంశే ఉదాత్త సమశ్చ భవతీతి విహితమ్. అయమేవ స్వరితః సామాన్యతః దృశ్యతే తైత్తిరీయ శాఖాయామ్. 16

అపిచ 'అనన్తరో వా నీచై స్తరామ్' అనుదాత్త సమో వా (1-44; 45) ఇతి తత్రైవోక్తమ్. తత్తు అన్యశాఖా విషయమితి వ్యాఖ్యాతా గార్గ్యగోపాలయజ్వా అభిహితమ్. అధికస్యోదాత్త సమశ్శేషోఽనుదాత్త సమ ఇత్యాచార్యా ఇతి చోక్తమ్. ఇదమేవ వ్యాపక మితి గార్గ్యగోపాల యజ్వా అవదత్. తమనాద్య తదాదౌ హ్రస్వార్ధ స్యోదాత్తతరత్వమ్ శిష్టస్యోదాత్త సమత్వ మపవాద విధావే వోక్త్వా సర్వగ్రంథస్వారస్యేన వైరుధ్యం న్యవారయత్ (17).

బహ్వృచ శాఖాయాం కమ్పస్వరిత మాత్రే ప్రవర్తమానం లక్షణం సకలస్వరిత సాధారణతయా కథం ప్రసిద్ధాయ పాణిని మునిరితి శంకా వర్తత ఏవ.

స్వరసిద్ధాంత చంద్రికా సంపాదకః శ్రీమాన్ క.అ. శివరామకృష్ణశాస్త్రీ

"పూర్వభాగః ఉదాత్తతరః, ఉదాత్త సమః, ఉత్తరః అనుదాత్తసమః అనుదాత్తతరః, ఉదాత్త సమః, భాగవిశేషం వినాకృత్స్నః అచ్ ఉచ్చః ఇతి నానావిధాః స్వరితస్య దర్శితాః అతః సర్వసాధారణం స్వరూపం స్వరితస్య వివక్షన్ పాణినిః తద్గత ప్రకర్షా పకర్ష పరిహారేణ సూత్రం ప్రణినాయ. ప్రాతిశాఖ్యేషు విశిష్యతరపా స్వరితే శ్రుతి ప్రకర్షః ప్రదర్శిత ఇత్యవదత్ (18).

యది పాణిని మునే రయ మేవా శయః తర్హి ప్రచుర ప్రయోగవతః ఉదాత్త తరో దాత్త సమత్వ స్యైవ స్వరితత్వ మవదిష్యత్. నత థోచే.

శిక్షా ప్రాతిశాఖ్యకారాః స్వాభిప్రాయానుగుణ్యేన స్వరిత లక్షణ మనుక్త్వా ప్రథమం వ్యాకరణ మార్గేణ సమం సమాహార స్వరిత ఇతి లక్షణ ముక్త్వా పశ్చాత్తదాదౌ హ్రస్వార్ధస్యోదాత్త తరత్వం కేన హేతునా అకథయ న్నితి ప్రశ్న స్తథైవ వర్తతే. శిక్షాయాం

శ్లో. అనుదాత్తో హృదిజ్ఞేయో మూర్ధ్న్యుదాత్త ఉదాహృతః, స్వరితః కర్ణ మూలీయ సర్వాస్యే ప్రచయ స్మృతః ఇత్యనుదాత్తాది లక్షణా న్యుక్తాని(19).
అత్ర ఋషి స్సూక్ష్మ ద్రష్టయా అనుదాత్త ద్యుచ్చారణ విధాన భూతం ప్రేరణం యేషు అగచ్ఛతి తాని స్థానా న్యాహ. అనుదాత్తోచ్చారణస్య అది ప్రేరణం హృదయేభవతి. ఉదాత్తస్య మూర్ధ్ని తాదృశ ప్రేరణం భవతి. స్వరితోచ్చారణే హృదయ మూర్ధోభయస్థానాభ్యాం లబ్ధప్రేరణః కర్ణమూలీయాఖ్యా ముత్పద్యమానః హ్రస్వార్థే ఉదాత్తతరత్వే నోచ్చారిత స్స్వరితో భవతి. స్వ స్థితే పార్శ్వత ఉత్పద్యత ఇతి స్వరితః ఇతి నిర్వచనాత్. యథా హస్తేనైవ ఉచ్ఛ్రితం వస్తు మస్తు పతేన హస్తే హోన్నీయతే. గురు

తమం వస్తూభయ హస్తాభ్యా మున్నీయతే. తథైవోచ్చతరోచ్చారణార్థం హృన్మూర్ధోభయ జన్య ప్రయత్న స్యావశ్యకత్వ మితిభాతి.

ఏతాదృశం శిక్షామతం, తమ్మా స్వరిత లక్షణ మపి సంజిగృక్షద్భిః వ్యాకరణాచార్యైః ప్రాతిశాఖ్యకారైశ్చ సమాహార స్వరితః ఇతి లక్షణ ముక్తమితి ప్రతిభాతి. ఏతద్రీత్యా సూత్రస్యాస్య ఉదాత్తా నుదాత్తత్వే వర్ణధర్మౌ సమాహ్రియేతే యస్మిన్ సోచ్ స్వరిత సంజ్ఞ స్స్యాదితి వివరణం తమ్మాన్వరితే, ఉదాత్త తరోదాత్త సమత్వే వర్ణధర్మౌ సమాహ్రియతే యస్మిన్ సోచ్ స్వరిత ఇతి వివరణం తైత్తిరీయ ప్రాతిశాఖ్యోక్త స్వరితే, హృదయ మూర్ధోభయ జన్యాభ్యా ప్రయత్నేన కర్ణమూల భాగోచ్చార్యమాణః స్వరః స్వరిత ఇతి గార్గ్య గోపాల యజ్వకృత వివరణం సర్వస్వరితేచ సమన్వేతి.

వైదికోచ్చారణే శ్రూయమాణ స్వరితేన సమన్వయార్థం ప్రాతిశాఖ్య కారైః ప్రాస్వార్ధస్యోదాత్త తరత్వమ్; శిష్టస్యోదాత్త సమత్వఞ్చ విహితమితిశమ్.

**అధోజ్ఞాపికా**

1. శ్రీ భట్టోజి దీక్షితః సిద్ధాన్త కౌముదీ సంజ్ఞ 5, 6, 7, సూ.
2. తైత్తిరీయ ప్రాతిశాఖ్యమ్ -1 - 38, 39, 40, సూత్రాణి
3. కాత్యాయన ప్రాతిశాఖ్యమ్ 1-101-10
4. పాణినీయ శిక్షా భార్గవ పుస్తకాలయ, గయాఘాట్, బనారస్ : 69 పు.
5. తైత్తిరీయ ప్రాతిశాఖ్యమ్ 20-1 సూ.
6. తైత్తిరీయ ప్రాతిశాఖ్యమ్ 20-2 సూ.
7. తైత్తిరీయ ప్రాతిశాఖ్యమ్ 20-3 సూ.
8. తైత్తిరీయ ప్రాతిశాఖ్యమ్ 20-4 సూ.

9. తైత్తిరీయ ప్రాతిశాఖ్యమ్ 20-5 సూ.
10. తైత్తిరీయ ప్రాతిశాఖ్యమ్ 20-6 సూ.
11. తైత్తిరీయ ప్రాతిశాఖ్యమ్ 20-7 సూ.
12. తైత్తిరీయ ప్రాతిశాఖ్యమ్ 19-3 సూ.
13. సిద్ధాంత కౌముదీ - సంజ్ఞ 8 సూ.
14. స్వరసిద్ధాన్త చంద్రికా తస్యాదిత సూత్ర వ్యాఖ్యా
15. పాణినీయ శిక్షా 'స్వరసంచార విధిః' 71 పు.
16. తైత్తిరీయ ప్రాతిశాఖ్యమ్ - 1-41, 42, 43 సూ.
17. తైత్తిరీయ ప్రాతిశాఖ్యమ్ - 1-44, 45, 46 సూ.
18. స్వర సిద్ధాంతచంద్రికా 'ఉపోద్ఘాతః (xiii) పు.
19. తైత్తిరీయ ప్రాతిశాఖ్యమ్ - 1-40 సూ. వ్యాఖ్య

## వ్యాసపాఠం

శ్రీకృష్ణయజుర్వేదంలో ఉదాత్తం, అనుదాత్తం, స్వరితం అని స్వరాలున్నాయి. ఈ వేదగ్రంథాల్లో స్వరితాన్ని సూచించడానికి పైన నిలువు గీత, అనుదాత్తాన్ని సూచించడానికి అడుగున అడ్డగీత వ్రాస్తారు. ఉదాత్తానికి మాత్రం పై రెండు రకాల గీతలూ ఉండవు.

పాణినీయ వ్యాకరణ శాస్త్రంలో "ఉచ్చైరుదాత్తః" (భాగాలతో కూడిన తాలువు మొదలయిన స్థానాల్లో ఊర్ధ్వభాగమందు పుట్టిన అచ్చు ఉదాత్తం.) "నీచై రనుదాత్తః" (భాగాలతో కూడిన తాలువు మొదలయిన స్థానాల్లో క్రింది భాగంలో పుట్టిన అచ్చు అనుదాత్తం.) "సమాహార స్స్వరితః" (ఉదాత్తత్వం, అనుదాత్తత్వం అనే పరస్పర ధర్మాలు ఏ అచ్చు యందు కలిసి ఉంటాయో ఆ అచ్చు స్వరితం) అనే సంజ్ఞలను పొందుతాయని నిర్వచించారు.

కాని తైత్తిరీయ శాఖలో స్వరాలు పై గీతలు సూచించిన దాని కనుగుణంగా ఉంటాయి. అంటే స్వరితం బాగా పై భాగంలో ఉచ్చరిస్తున్నట్లు అనుదాత్తం బాగా క్రింది భాగంలో ఉచ్చరిస్తున్నట్లు, ఉదాత్తం అనుదాత్తం కంటె పైన స్వరితం కంటె క్రింద ఉచ్చరింపబడుతున్నట్లు ఉంటాయి.

వ్యాకరణం లక్షణం, వేదం లక్ష్యం ఈ రెండింటికీ తేడా ఎందుకు వచ్చిందని సంశయం కలుగుతుంది. పాణినీయం అన్ని వేదశాఖలకు ప్రవర్తించేది. కనుక దానిలో లక్షణాలు తు.చ. తప్పకుండా ప్రతి వేదశాఖకు ప్రవర్తించకపోవచ్చు. కాని తైత్తిరీయ వేదశాఖనుద్దేశించి బయలుదేరిన ప్రాతిశాఖ్యలో కూడా పాణినీయంలో చెప్పిన స్వరలక్షణ సూత్రాలే ఉండడం వింత. లక్షణానికి లక్ష్యం సరిపడాలి గదా! వీటి సమన్వయ మెలాగ అని ప్రశ్న.

శ్రీకృష్ణయజుర్వేదంలో క్షైప్రము, నిత్యం, ప్రాతిహతం, అభినిహతం, ప్రశ్లిష్టం, పాదవృత్తం, తైరోవ్యంజనం అని ఏడు రకాల స్వరితాలున్నాయి. వీటిలో ఏ ఒక్కదానిలో ఉదాత్తానుదాత్తాల కలయిక కనబడదు.

ఉదా :- 1) విశ్వస్మిన్ రాష్ట్రే దీనిలో ష్టవర్ణంలో ఉన్న ఏకారం క్షైప్రం.

2) 'శుక్రా' ఇక్కడ 'క్రా' వర్ణంలో ఉన్న ఆకారం నిత్యం.

3) 'మాతే అస్యామ్' దీనిలో తేలో ఉన్న ఏకారం ప్రాతిహతస్వరితం

4) 'సోஉబ్రవీత్' దీనిలో అకార ప్రశ్లేషలో లోపించిన అకారం అభినిహత స్వరితం.

5) 'సూన్నృతాయమివ' దీనిలో సూకారంలో ఉన్న ఊకారం ప్రశ్లిష్టం.

6) 'ప్రఉగ ఋక్షమ్' దీనిలో ఆకారం పాదవృత్తం.

7) 'ఇమాం వాచే మభివిశ్వేగృణన్తః' ఇక్కడ 'శ్వే' లో ఉన్న ఏకారం తైరోవ్యంజన స్వరితం.

కాని 'కైత్తుర్దేవత్యాంగ్ హ్యేతతి' అనేచోట త్యాం అనే దానిలో ఆకార మందున్న స్వరితంలో ఉదాత్తానుదాత్తాల సమాహారం ఉంది.

కాని పాణినీయంలో స్వరితంలో 'అర్ధహ్రస్వం ఉదాత్తం; మిగిలింది అనుదాత్తం' అని 'తస్యాదిత ఉదాత్త మర్ధ హ్రస్వమ్' అనే సూత్రం చెబుతుంది. అర్ధ హ్రస్వమనే మాటకు 'స్వరితంలో సగభాగం' అని కొందరు, 'స్వరితంలో ఒక అర్ధ మాత్ర' అని కొందరు అర్థం చెప్పారు. అంటే దీర్ఘాక్షరం స్వరిత మయినపుడు దానిలో అర్ధమాత్ర ఉదాత్తం, 1½ మాత్రలు అనుదాత్తం కావాలి.

కాని 'కైత్తుర్దేవత్యాంగ్ హ్యేతతి' అనేచోట 'త్యాం'లో ఉండే స్వరితంలో చివరి 'అణుమాత్రం' మాత్రమే అనుదాత్తమని 'ద్వియమ ఏకే ద్వియ మపరేతా అణుమాత్రా' అనే ప్రాతిశాఖ్య సూత్రం చెబుతోంది. 'అణుమాత్రం' అంటే హ్రస్వంలో నాలుగవ వంతు. కనుక పాణినీయం చెప్పిన స్వరితం కంటె ఈ స్వరితం వేరు. పాణినీయంలో చెప్పిన స్వరితం ఋగ్వేదంలో ఉంది.

తైత్తిరీయ ప్రాతిశాఖ్యంలో 'ఉదాత్త స్వరానికి అవ్యవహిత పరంగా ఉన్న స్వరితంలో మొదటి భాగం ఉదాత్త తరమవుతుంది. మిగిలిన భాగం ఉదాత్త మవుతుం'దని 'తస్యాది రుచ్చైస్తరా ముదాత్తా దనన్తరే యావదర్ధం హ్రస్వస్య' 'ఉదాత్త సమశ్శేషః' అనే సూత్రాలు విధిస్తున్నాయి. 'వ్యంజనాన్తః' అనే సూత్రం వ్యంజన పూర్వక మయిన సర్వస్వరితమూ మొదట హ్రస్వార్ధ మాత్రం ఉదాత్త

తరం, మిగిలిన భాగం ఉదాత్త సమం అవుతాయని చెబుతోంది. తైత్తిరీయ వేదశాఖలో సామాన్యంగా కనబడే స్వరిత మిది.

శిక్షలో 'అనుదాత్తం హృదయమందు, ఉదాత్తం మూర్ధ మందు, స్వరితం కర్ణమూలములందు ప్రేరణాన్ని పొందుతాయని సూచించారు. 'స్వర్యతే పార్శ్వత ఉత్క్షిప్యత ఇతి స్వరితః' అనే నిర్వచనాన్ని బట్టి స్వరితోచ్చారణానికి హృదయమూర్ధోభయజన్య ప్రయత్నం అవసరమని తోస్తుంది. ఈ శిక్షామతాన్ని ఋగ్వేదంలో ఉన్న స్వరిత లక్షణాన్ని గ్రహించాలనే కోరికతో వ్యాకరణాచార్యులు, ప్రాతిశాఖ్యకారులు ఒకే రకమయిన లక్షణాన్ని చెప్పి ఉంటారు. కాని ఆ లక్షణాలను వేరు వేరు సందర్భాలలో వేరు వేరు విధాలుగా వివరించుకోవాలి.

ఋగ్వేదంలో స్వరితం ఉదాత్తానుదాత్త వర్ణధర్మాలు కలిసిందిగాను, తైత్తిరీయంలో ఉన్న స్వరితం ఉదాత్తతర, ఉదాత్త వర్ణ ధర్మాలు కలిసింది గాను, వివరించుకోవాలి. హృదయ మూర్ధోభయములందు కలిగిన ప్రయత్నంచే కర్ణమూల భాగమున ఉచ్చరింపబడేది స్వరితమనే లక్షణం అన్ని స్వరితాలకూ వర్తిస్తుంది. ఇలా 'సమాహారస్స్వరితః' అనే సూత్రం పలు అర్థాలనిస్తూ అన్ని రకాల స్వరితాలకు లక్షణాన్ని చెబుతోంది.

# సర్వసార తత్త్వోపనిషద విజ్ఞాన శాస్త్రమ్

సర్వసార తత్త్వోపనిషది కేచన విశేషా ఇహావర సాధకా స్సన్తి. తత్ర కాంశ్చన వక్తు మిచ్ఛామి. అద్యవయం 'టెలిఫోన్' 'రేడియో' ఇత్యాది యన్త్ర ద్వారా ఖణ్డాన్తరశబ్ద శ్రవణం కుర్మః. తస్యాముపనిషది వినా యన్త్రం దూర శ్రవణ మార్గ శ్శ్రూయతే.

శ్లో. 'నాదే మనోలయం బ్రహ్మన్ దూరశ్రవణ కారణమ్'

(అ.3 - ఆ.2 - 18 శ్లో.)

శరీరే అనాహత నాదో వర్తతే తస్మిన్ మనసి ధ్రియమాణే దూరశ్రవణ శక్తి స్సిద్ధ్యతి.
అద్య గోళాన్తర దృశ్యాని దూరదర్శన యన్త్ర సాహాయ్యేన వయం పశ్యామః. వినైవ యన్త్రం సుదూర దృశ్యాని ద్రష్టు ముపాయ ఆమ్నాయతే యథా

శ్లో. బిన్దౌ మనోలయంకృత్వా దూరదర్శన మాప్నుయాత్

(అ.3 - ఆ.2 - 13 శ్లో.)

శ్రీ చక్రే బిందౌ పరమాత్మా వసతి. హృదయే శ్రీచక్రభావనె బిందు రపి హృదయ స్థిత ఏవ భవతి. శరీరే శ్రీచక్ర భావనేతు భ్రూమధ్యం బిందు స్థానమ్భవతి. బ్రహ్మరన్ధ్రం మహాబిన్దు స్థానం భవతి. బిందౌ కృతే మనోలయే దూరదర్శన శక్తి ర్భవతి.

వాత పిత్త కఫ దోషైః శరీర మస్వస్థం భవతి. రోగాపనుత్తయే ఔషధాని స్వీక్రియన్తే. అభ్యాసమునవిపది రోగ పరిహారాయ వాయుధారణా శ్రూయతే యథా.

శ్లో. యత్ర యత్ర ధృతో వాయు రంగే రోగాది దూషితే
ధారణా దేవ మరుత స్తత్ర దారోగ్య మశ్నుతే ఇతి

(అ 2 - ఖ. 2 - 30 శ్లో)

అస్వస్థ శరీరభాగే కుంభక ప్రాణాయామ ద్వారా వాయు ర్ధృతో యది రోగనివృత్తి రారోగ్య ప్రాప్తిశ్చ భవతి. యోగ సిద్ధ రుపాయః అత్రామ్నాతః.

శ్లో. కట్వామ్ల లవణ త్యాగీ క్షీరపాన రత స్సుఖీ
బ్రహ్మచారీ మితాహారీ యోగీ యోగ పరాయణః

(అ 2 - ఖ. 2 - 43 శ్లో)

అబ్దా దూర్ధ్వం భవేత్సిద్ధో నాత్ర కార్యా విచారణా
సంసార సాగరం తర్తు మేష ఉపాయః శ్రూయతే.

మం. సంసార వార్ధిం తర్తుం సూక్ష్మ మార్గ మవలంబ్య
సత్త్వాది గుణానతిక్రమ్య తారకమవలోకయేత్

(అ. 3 - ఖ. 2 - 44 శ్లో)

అత్ర భ్రూమధ్యే సచ్చిదానంద తేజః కూట రూపం తారక మిత్యుచ్యతే అపిచ.

శ్లో. మనసా మన ఆలోక్య వృత్తి శూన్యం యదా భవేత్
తతః పరం పరం బ్రహ్మ దృశ్యతేవ సుదుర్లభమ్

(అ 2 - ఖ. 3 - 19 శ్లో)

తతః మనోవృత్త్యా మనోదర్పణేన బ్రహ్మసాక్షాత్కారో భవతి.

చిత్తస్థైర్య ప్రకరణే స్థితోయం శ్లోకః విజ్ఞాన శాస్త్ర పరిశోధక పండితాన్ పరిశోధనాయ ప్రేరయతి. యథా

శ్లో. రసశ్చ మనసశ్చైవ చఞ్చలత్వం స్వభావతః
రసో బద్ధో మనోబద్ధం కిం నసిద్ధ్యతి భూతలే
మూర్ఛితో హరతి వ్యాధిం మృతో జీవయతి స్వయమ్
బద్ధః ఖేచరతాం ధత్తే బ్రహ్మత్వం రసచేతసీ

(ఉ 3 - అ. 2 - 3 శ్లో.)

అత్ర రస మూర్ఛనేన వ్యాధిహరణం, రసమారణేన మృతజీవనం, రసబన్ధనేన ఆకాశగమనం భవతీతి వర్తతే. రసస్య మూర్ఛనాది కరణే ఇతి కర్తవ్యతా పరిశోధనీయా అస్తి.

కాయకల్ప చికిత్సేతి గుప్తప్రక్రియా ఆయుర్వేదే వర్తతే యయా వృద్ధోపి తరుణాయతే. యోగేనాపి తాదృశీ సిద్ధి రస్తీతి శ్రూయతే.

శ్లో. అపాన మూర్ధ్వముత్థాప్య ప్రాణం కణ్ఠా దధోనయన్
యోగీ జరా వినిర్ముక్తః షోడశో వయసా భవేత్

(ఉ 2 - అ. 1 - 35 శ్లో.)

బన్ధసహిత శీర్షాసనే అపాన వాయో రూర్ధ్వగమనం, ప్రాణవాయోః కణ్ఠాధ స్థితిశ్చ భవతీతి యోగ విదో వదన్తి.

ప్రాణాయామస్య యోగస్య నాడీమణ్డలశుద్ధి రావశ్యకీ భవతి యయా వినా కుమ్భకప్రాణాయామం కర్తుం యోగ్యతా నాస్తి. నాడీ మణ్డల శుద్ధే ర్మార్గః అత్ర ఆమ్నాయతే.

శ్లో. పీత్వా పింగలయా సమీరణ మథో
బద్ధ్వా త్యజే ద్వామయా
సూర్యాచన్ద్రమసో రవేన విధినా
ఽభ్యాసం సదా తన్వతాం
శుద్ధా నాడిగణా భవన్తి యమినాం
మాసత్రయా దూర్ధ్వతః
అస్యేతి కర్తవ్యతా ఉపనిషద్భాష్యే
శ్రీ శంకర భగవత్పాదాచార్యైః స్పష్టమభివర్ణితా
ఏవం సర్వసార తత్త్వోపనిషది విజ్ఞానశాస్త్ర మపి వర్తతే.

## వ్యాస సారం

సర్వసార తత్త్వోపనిషత్తులో చాలా విశేషాలు ఇహ పరాలను సాధించేవి ఉన్నాయి.

శరీరంలో అనాహత నాదం నిరంతరం వినబడుతూంటుంది. దానిలో మనస్సును లయం చేస్తే దూరశ్రవణ శక్తి లభిస్తుంది. బిందువు నందు మనస్సును లయం చేస్తే దూరదర్శన శక్తి లభిస్తుంది. హృదయంలో కనుబొమల నడుమ, బ్రహ్మరంధ్రంలో బిందువు కలదని తెలుస్తోంది. మహాభారత వ్యాఖ్యలో నీలకంఠాచార్యులవారు హృదయంలో సూర్యమండలముందని అక్కడ మనస్సు లగ్నం చేస్తే సూర్యకాంతి ఎంత దూరం ప్రసరిస్తోందో అంత దూరం కనబడుతుందని వ్రాశారు. కనుక ఇక్కడ బిందు పదానికి 'హృదయం' అని అర్థం చెప్పడం సముచితం.

యోగ సాధన వల్ల రోగాలు తొలగుతాయి. శరీరంలో అనారోగ్యం ఉన్నచోట కుంభకంలో వాయువును ధరించినట్లయితే రోగం తొలగి ఆరోగ్యం కలుగుతుంది.

కారం, పులుపు, ఉప్పు వదలి [illegible] మితాహారం తీసుకుంటూ, బ్రహ్మచర్యంతో ఒక సంవత్సరకాలం సాధన చేస్తే యోగసిద్ధి కలుగుతుంది. ఈ విషయంలో సంశయం లేదు.

సంసార సముద్రాన్ని దాటాలంటే శరీరంలో సూక్ష్మమార్గంలో ప్రవేశించి సత్త్వం మొదలయిన గుణాలను దాటి తారకాన్ని దర్శించాలి. కనుబొమల నడుమ ఉన్న సచ్చిదానంద తేజః కూటాన్ని తారక మంటారు.

మనస్సుతో మనస్సును చూస్తాంటే కొంతకాలానికి మనస్సులో వృత్తి శూన్యమవుతుంది. తరువాత పరబ్రహ్మ దర్శన మవుతుంది.

పాదరసానికి, మనస్సుకు స్వభావం చేత చఞ్చలత్వం ఉంది. ఈ రెండింటిని బంధిస్తే భూతలంలో ఏం సిద్ధించవు! ఈ రెండింటినీ మూర్ఛ పొందిస్తే రోగాలను తొలగిస్తాయి. ఈ రెండింటినీ మరణింపజేస్తే అవి బ్రతికిస్తాయి. వాటిని బంధిస్తే ఆకాశ గమనాన్ని, బ్రహ్మత్వాన్ని ఇస్తాయి.

శరీరంలో అపానవాయువును పైకి లేపి, ప్రాణవాయువును కంఠానికి క్రిందికి తీసుకువెడుతూ యోగసాధన చేసేవాడు ముసలితనం లేనివాడై పదునారేండ్ల వయసు వాడవుతాడు.

ప్రాణాయామానికి, యోగానికి నాడీమండలశుద్ధి అవసరం. ఈ శుద్ధి లేనిదే కుంభక ప్రాణాయామం చేసే యోగ్యత ఉండదు.

పింగళ నాడితో గాలిని పీల్చి కుంభకం చేసి ఇడా నాడితో గాలిని వదలాలి. ఇలా మూడు నెలలు సదా అభ్యాసం చేస్తే నాడులన్నీ శుద్ధమవుతాయి.

ఇలా [illegible] తత్త్వోపనిషత్తులో ఇతర సాధనమయిన రహస్యాలు చాలా చెప్పారు.

# ఈ గ్రంథ రచయిత యితర రచనల గురించి ప్రముఖ విద్వాంసుల అభిప్రాయాలు

డా. వేదుల సుబ్రహ్మణ్య శాస్త్రి
ఎం.ఏ. (సంస్కృతం) ఎం.ఏ. పిహెచ్.డి.
రీడరు, తెలుగు శాఖ
ఆంధ్ర విశ్వకళాపరిషత్తు, విశాఖపట్నం-3.

'శారదాపీఠం'
46-15-35, మండావారిపేట,
విశాఖపట్నం
ది. 29-10-'90

మాన్య మిత్రులు డా. చిఱ్ఱావూరి శివరామకృష్ణశర్మ మహోదయులకు - నమస్సుమాంజలులు. ఉ॥కు॥ క్షేమపూర్వకము.

ఆదరముతోఁ స్వయముగా నింట నందఁజేసిన ఆంధ్రమునిత్రయ దర్శన సిద్ధాంత గ్రంథ ప్రతిని దర్శించితిని. కృతజ్ఞోఽస్మి.

పరిశ్రమమనల్పము. అనుపమము. విద్వజ్జనైకవేద్యము. పరమ ప్రామాణికము. అత్యంత ప్రశస్యము.

ఇంతదనుక ఆంధ్రవ్యాకరణరంగమున శబ్దపూర్వ వజ్ఝల సీతారామస్వామిశాస్త్రులవారినే కృతభూరిపరిశ్రములుగాఁ బరిగణించుచుంటిని. నేఁడు వారిలోపము తీరినదని యానందించుచున్నాఁడను.

మీ క్లేశదక్షమునైన పరిశ్రమ సర్వవిద్వజ్జన శిరోధార్యముగాక మానదు. బాలసరస్వతీయ రచనమునకుఁ బూర్వమే ఆంధ్రశబ్దచింతామణికి టీక గలదనియు, అథర్వణ కారికావళి అహోబలపండితీయమునకే గాక ప్రత్యేక గ్రంథముగ నుండెడిదనుట - మున్నగు విశేషములు అవశ్యము అభినందింపఁ దగినవి. పూర్వవ్యాఖ్యాతలు, సుప్రసిద్ధ విమర్శకులు గావించిన విగ్రహములను

సప్రమాణముగ విమర్శించుటలోఁ గూడ భవదుత్తమ ప్రజ్ఞా పాండిత్య విశేషములు సమ్యగావిష్కృతములనుట సత్యబద్ధమగును.

గురుకుల క్లిష్టులై విద్యాసముపార్జన మొనరించిన పండితుల వ్యాసంగము నెల్లరు నభినందింప సమర్థులు గాకపోవచ్చునుగాని నిర్మత్సరులైన పండితులు తప్పక అమోదింప నానందింప నత్యంత సమర్థులు గాఁగలరు.

హృదయపూర్వకముగాఁ దమ కృషినభినందించుచు ఇతో౽ధికముగ నుత్తమ విమర్శగ్రంథముల వెలయింతురని ఆశించుచున్నాఁడను.

పునరభినందనములతో

మిత్రుడు

వేదుల సుబ్రహ్మణ్య శాస్త్రి

---

**Prof. S.V. Joga Rao** D/ 9-4-'91

88/2, MIG-I, M.V.P. Colony

P.O. Visakhapatnam-530 017

సాధువాదములు.

మీరు సాదరముగా పంపిన మీ 'ఆంధ్ర మునిత్రయ తత్త్వదర్శనము' ను అప్యాయంగా అందుకొన్నాను. సంతోషము. కృతజ్ఞుడను. మనసార మీకు నేనందించగలిగిన వాక్పురస్కారమొకటి :- ఇది నిజంగా ఒక దర్శనస్థాయి నందుకొన్న గ్రంథం. ఈనాటి డాక్టరు పట్ట పరిశోధన నిబంధాల్లో దీని స్థాయికి రాదగిన గ్రంథం నాకు కనిపించలేదు.

శుభం!

భవదీయుడు

జోగ్య

నాట్యశాస్త్రము, అద్వైతాశ్రమ నాటిక మొదలగు బహుగ్రంథకారులు,
వ్యాకరణ వేదాంతాలంకారశాస్త్ర పండితులు
శ్రీ భాగవతుల కుటుంబరావుగారు
ప్రిన్సిపాల్ (రిటైర్డ్), ఆంధ్రజాతీయ కళాశాల, మచిలీపట్నం

## శివరామకృష్ణశర్మగారి 'మనిషిలో మనిషి' నాటిక గురించి ఒసగిన అభిప్రాయము.

23-2-'96

డా॥ శర్మగారికి నమస్కారములు.

మీరు వ్రాసిన నాటిక ఆమూలాగ్రం చదివినా. అల్పగ్రంథంలో అనల్పమైన ఓ సందేశాన్ని ఇచ్చారు. ఆత్మశుద్ధిః ప్రమాణం అనే వాక్యాలను తలపునకు తెచ్చారు. లోకవృత్తానుకరణం నాట్యమేతత్ భవిష్యతి అనే భరతుని వాక్యం స్ఫురణకి వచ్చింది. కావ్యం వ్యవహార విదేశివేతర క్షతయే అనే లక్షణం పూర్తిగా మీ నాటికకు సమన్వితమగుచున్నది. ఈ నాటికలో మీరిచ్చిన సందేశం సర్వథా, సర్వులకు, సర్వదా శిరోధార్యము, అనుష్ఠేయము, లోకకళ్యాణము అనే విషయంలో నాకు సంశయం లేదు.

ఇటువంటి నాటికని మీరింకా వ్రాసి లోకానికి ఉపకారం చేసి, సన్మార్గ దర్శకులు అవుతారని ఆశిస్తున్నాను.

విధేయుడు
భాగవతుల కుటుంబరావు

# రచయిత పరిచయం

పేరు : **చిఱ్ఱావూరి శివరామకృష్ణశర్మ**

తల్లిదండ్రులు : అనంత పద్మనాభశాస్త్రి, సుబ్బలక్ష్మమ్మగారలు

గురువులు : 'వేదాధ్యయన తపస్వి' గుళ్ళపల్లి సీతారామావధానులుగారు
'వ్యాకరణ వేదాంత విశారద' అనంత పద్మనాభశాస్త్రిగారు
'వ్యాకరణాచార్య' జయంతి సూర్యనారాయణ శాస్త్రి గారు
'విజయనగరాస్థాన విద్వాంసులు', 'అభినవ విద్యారణ్య'
ముండికోట సుబ్రహ్మణ్యశాస్త్రిగారు
కొత్తపల్లి వెంకట కృష్ణ సిద్ధాంతి ఘనపాఠీగారు
'[illegible]' కపిలవాయి యజ్ఞేశ్వరశాస్త్రిగారు
'బహుభాషా విద్వాంసులు' భాగవతుల కుటుంబరావు మొ॥వారు

విద్యలు : శ్రీ కృష్ణ యజుర్వేదం (సాయనభాష్యసమేతం), అద్వైతవేదాంత,
వ్యాకరణాలంకార జ్యోతిశ్శాస్త్రాలు

డిగ్రీలు : భాషాప్రవీణ, **M.A.**(తెలుగు), **M.A.**(సం., అలంకారశాస్త్రం)**P.hd.,**

పదవి : రీడర్, ఆంధ్ర జాతీయ కళాశాల, మచిలీపట్నం

బిరుదం : 'విద్యాలంకార' పుష్పగిరిపీఠ జగద్గురువులు
శ్రీశ్రీశ్రీ విద్యా నృసింహభారతీ స్వామివారు అనుగ్రహించినది.

సన్మానం : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారి ఉత్తమాధ్యాపక పురస్కారం
(1989-1990) మొదలయినవి.
'శ్రీ శృంగేరీ జగద్గురు మహాసంస్థాన పురాణ విద్వాంసులు'

ముద్రిత రచనలు : 14 గ్రంథాలు (వీటిలో పరిశోధన గ్రంథాలు, అనువాదాలు,
వ్యాఖ్యానాలు, సంకలనాలు ఉన్నాయి)

అముద్రితాలు : వివిధ సదస్సులకు సమర్పించినవి. వివిధ పత్రికలు ముద్రించినవి,
ఆకాశవాణి ప్రసారం చేసినవి అయిన సుమారు నూరు రచనలు
(వ్యాసాలు, కవితలు, నాటికలు, ఏకపాత్రాభినయాలు మొ॥వి)